ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 360 పేజీలు: 8+16 వెల: 6.50

సెంచరీ రాకెట్ ప్రయోగానికి అంతా సిద్ధం
15 గ్యారెంటీలతో ఆప్ తుది మేనిఫెస్టో
5



## మునిసిపాలిటీల్లోని రైతుకూలీలకూ ఆత్మీయ భరోసా

### సర్కార్‌కు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** మున్సిపాలిటీల్లో ఉన్న రైతు కూలీలకు కూడా ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సహాయం అందివ్వాలని హైకోర్టు తెలంగాణ సర్కార్‌ను ఆదేశించింది. నాలుగు వారాల్లో మున్సిపాలిటీల్లోని రైతు కూలీలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలోకి తీసుకోవాలని సోమవారం సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది. తమకు ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సహాయం ఇవ్వడం లేదని దాఖలైన పిటీషన్‌పై ధర్మాసనం విచారించింది. పురపాలికాల్లో ఉన్న రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం డబ్బులు ఇవ్వడం లేదని >>2

# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

### గత పదేళ్లుగా ప్రధాని మోడీ అదేపనిలో ఉన్నారు..
### 'బ్రిటిష్ జనతాపార్టీ'ని ఎదుర్కొనేందుకే రాహుల్ యత్నం
### ఇది ఎన్నికల ర్యాలీ కాదు.. యుద్ధం
### ఇండోర్ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో సిఎం రేవంత్


సోమవారం జైసంవిధాన్ సదస్సులో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి27:** రాజ్యాంగాన్ని మార్చాలని ప్రధాని నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నారని ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నాల్లోనే ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అయితే రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారని సిఎం అన్నారు. సోమవారం మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నామని,ఇది ఎన్నికల ర్యాలీ కాదు.. ఇది ఒక యుద్ధం అని చెప్పారు. ఈ యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునే వారికి మధ్య జరుగుతోందని పేర్కొన్నారు.ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని, రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్‌ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు,రాజ్యాంగాన్ని మార్చాలని మోదీ ప్రయత్నిస్తున్నాని, కానీ ఆయన ప్రయత్నం ఫలించడంలేదని చెప్పారు. ఎందుకంటే ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ >>2

## నదిలో మునిగితే పేదరికం కరుగుతుందా?

### అమిత్‌షా మహాకుంభ్ పుణ్యస్నానంపై ఖర్గే, రాహుల్ ఎద్దేవా


సమావేశంలో రాహుల్

**భోపాల్, జనవరి 27:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా సందర్భంగా బిజెపి నేతలు పవిత్ర స్నానాలు ఆచరించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తీవ్రంగా విమర్శించారు. వారు >>2



## హాలో! హాలో!

### ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ
### పదవీ స్వీకారం తర్వాత ట్రంప్‌తో తొలి చర్చలు

**న్యూఢిల్లీ, జనవరి 27:** అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోన్‌కాల్‌లో మాట్లాడారు. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇరురేనేతల మధ్య ఇదే తొలిసారి ఫోన్ సంభాషణ. ట్రంప్, మోడీ ఇరుదేశాల ద్వైపాక్షిక సంభంధాలపై చర్చించినట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన సందర్భంగా గతంలో ఆయనకు ప్రధాని మోడీ ఫోన్ కాల్‌లో అభినందనలు తెలియజేశారు. ఆ తర్వాత ఆయన అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి ఇద్దరు నేదలు మాట్లాడుకున్నారు. ఇదిలా ఉండగా అధ్యక్ష పదవి >>2

## రైతు భరోసా 2.11లక్షల ఎకరాలకు నిల్

### సాగు యోగ్యతపై లెక్క తేల్చిన సర్కార్

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో 2.11 లక్షల ఎకరాల విస్తీర్ణానికి రైతు భరోసాకు అనర్హత ఉన్నట్లు సర్కార్ లెక్క తేల్చింది. దీంతో ఈ యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 1.50 కోట్ల ఎకరాలకు పెట్టుబడి సాయాన్ని అందించనుంది. రైతు భరోసా పథకం కింద రాష్ట్రంలోని సాగు యోగ్యతలేని భూములపై వ్యవసాయ శాఖ ఒక స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి వ్యవసాయ, రెవెన్యూ అధికారులు ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకూ క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో 10,622 గ్రామాలకు సంబంధించి 2.11 లక్షల ఎకరాలు వ్యవసాయ యోగ్యత లేని విస్తీర్ణంగా ఒక నిర్ణయానికి వచ్చారు. రాష్ట్రంలో అత్యధికంగా వ్యవసాయ యోగ్యం కాని పట్టా భూములు రంగారెడ్డి జిల్లాలోనే ఎక్కువగా ఉన్నట్లు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు తమ సర్వేలో నిర్ధారించారు. ఈ జిల్లాలో 28,287 ఎకరాల సాగు యోగ్యం కాని భూములు ఉన్నట్లు లెక్క తేల్చారు. తదుపరి భువనగిరి జిల్లాలో 18,190 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి వ్యవసాయ యోగ్యత లేని పట్టా భూములుగా తేల్చారు. అలాగే మల్కాజిగిరి జిల్లాలో 14,444 ఎకరాలు, సంగారెడ్డి జిల్లా 12,174 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 12,040 ఎకరాల విస్తీర్ణం >>2

## తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవనడం అసత్యం

### జస్టిస్ ఘోష్ విచారణలో వెల్లడించిన విద్యుత్ నిపుణుడు కె. రఘు

**హైదరాబాద్, జనవరి27,ప్రభాతవార్త:** కేంద్ర జలవనరుల కమీషన్ మనకు కావాల్సిన వాటా 160 టిఎంసిలు లేవని ఎప్పుడు చెప్పలేదని తుమ్మిడిహట్టి వద్ద నీళ్ళు లేవని గత ప్రభుత్వం దాని తాబేదార్లు చేసే ప్రచారం శుద్ధ అబద్ధం అని విద్యుత్ నిపుణులు కంచర్ల రఘు అన్నారు. సోమవారం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం వైఫల్యంపై దాఖలు చేసిన అఫిడవిట్‌పై పిసిఘోష్‌కు వాఙ్మూలం ఇచ్చి అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడినారు. ఈ సందర్భంగా రఘుమాట్లాడుతూ గోదావరి నీటి వివాదాల


సోమవారం జస్టిస్ ఘోష్ విచారణకు హాజరై బయటకు వచ్చిన విద్యుత్ నిపుణుడు కె. రఘు

పరిష్కార ట్రిబ్యునల్ తీర్పుప్రకారం 75శాతం విశ్వసనీయ జలాలలో ఎగువ రాష్ట్రాలు వాడుకోగా 165 టిఎంసిలు తుమ్మిడిహట్టి వద్ద నీటిలభ్యత ఉంటుందని సిడబ్ల్యుసి తెలిపిందని ఆయన వివరించారు. ఎగువ రాష్ట్రాలు 63టిఎంసిలు వాడుకంటే 102 టిఎంసిలు మాత్రమే అక్కడ లభ్యత ఉంటుందని అసంబద్ధ వాదన చేస్తున్నారని ఆవేదన చెందారు. 75శాతం విశ్వసనీయ జలాలలో వంద ఏళ్ళలో 75సంవత్సరాలు 102 టిఎంసిలు మాత్రమే వచ్చాయని ప్రచారం కూడా తప్పని >>2



## అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు

### రైతులు లాభసాటి ఆయిల్ పామ్ సాగు చేయాలి: మంత్రి తుమ్మల

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 27 ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి, తుమ్మల ఖమ్మం నగరంలోని అల్లిపురం 15వ డివిజన్‌లో పర్యటించి 8 కోట్ల 45లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్ అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. జుజు పాలెం రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి అన్నారు.ఖమ్మంలోని 15వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చఅర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, >>2

## ఆదాయం పన్నులో భారీ మార్పులు!



### కొత్త బడ్జెట్‌లో పాత పన్ను విధానాలకు స్వస్తి!
### వేతన జీవులకు ఊరట కలిగే అంశాలు ఉండొచ్చంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఫిబ్రవరి 1 సమీపిస్తున్న వేళ బడ్జెట్‌పై మధ్యతరగతిలో అంచనాలతో పాటు ఊహాగానాలు అంతకంతకు పెరుగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చేందుకు పన్ను మినహాయింపులు కల్పిస్తారని, తద్వారా వేతన జీవులకు ఊరట కల్పిస్తారన్నఅంచనాలు ఉన్నాయి. అది శ్లాబుల రూపంలోనా? స్టాండర్డ్ డిడక్షన్ రూపంలోనా అన్నవి ప్రస్తుతానికి ఊహాగానాలు మాత్రమే. ఇదే సమయంలో ఆదాయపు పన్నుకు సంబంధించి కొత్త ప్రచారం ఒకటి తెరపైకి వచ్చింది. ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానం రద్దుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకుంది. ఈ మేరకు కథనాలు వెలువడుతున్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి ప్రస్తుతం కొత్త, పాత పన్ను విధానాలు అమలవుతున్నాయి. 2020 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. కొత్త విధానం తీసుకొచ్చినప్పటి నుంచి పాత పన్ను విధానంలో ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేపటలేదు. శ్లాబుల మార్పు, ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితి పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంపు వంటి మార్పులన్నీ కొత్త పన్ను విధానంలోనే చేపట్టారు. కొత్త పన్ను విధానంవైపు ఎక్కువ మందిని ఆకర్షించడం దీని ముఖ్య ఉద్దేశం. దీన్నిబట్టి ప్రభుత్వ వైఖరి ఏంటన్నది చూసేవారికి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈసారి బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో మార్పులు చేయడంతోపాటు పాత పన్ను విధానానికి స్వస్తి పలికే విషయంపైనా ఏదో ఒక ప్రకటన ఉండవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే పాత పన్ను విధానం తొలగింపు అంశంపై చార్టర్డ్ అకౌంటెంట్లు, నిపుణుల్లోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులు తమకేదీ సరైన విధానమో లెక్కించి ఎంచుకోవడం క్లిష్టతరమైన వ్యవహారమని, కాబట్టి సులువుగా లెక్కించి ఫైల్ చేసేందుకు వీలున్న కొత్త పన్ను విధానమే కొనసాగించడం మేలని టాక్స్ నిపుణుడొకరు అభిప్రాయపడ్డారు. కొత్త పన్ను విధానానికి మరల్చాలంటే ఇంకొన్ని మార్పులు అవసరం అని అభిప్రాయపడ్డారు. అయితే ఒకేసారి పాత పన్ను విధానం రద్దు చేస్తే రియల్ ఎస్టేట్ రంగంతో పాటు పన్ను ఆదా పథకాలపై ప్రభావం పడుతుందని మరో నిపుణుడు మరో నిపుణులు ఒకరు అభిప్రాయపడ్డారు. అంతేకాదు పాత పన్ను విధానం ఎంచుకున్న వారు ఇప్పటికే దీర్ఘకాలానికి పన్ను ప్రణాళిక వేసుకుని ఉంటారని, కాబట్టి కనీసం మూడేళ్ల వ్యవధి ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికిప్పుడు రద్దు >>2

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎస్ వీరయ్య?

### 700 మంది ప్రజాప్రతినిధులతో 3 రోజులు సాగిన సభలు

**హైదరాబాద్, జనవరి27, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ నూతన కార్యదర్శిగా పార్టీ సీనియర్ నేత ఎస్ వీరయ్య ఎన్నికయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సంగారెడ్డిలో గత మూడు రోజులుగా జరు గుతున్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు నేటి(మంగళవారం)తో ముగియనున్నాయి. నేడు జరిగే రాష్ట్ర కమిటీ ఎన్నికలో రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ సీనియర్ నేత ఎస్ వీరయ్య ఎన్నికయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న తమ్మినేని వీరభద్రం ఇప్పటికే మూడుసార్లు కార్యదర్శిగా కొనసాగారు. పార్టీ నిబంధనావళి ప్రకారం ఒక వ్యక్తి పార్టీ కార్యదర్శిగా మూడుసార్లే కొనసాగే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆయన మూడుసార్లు కార్యదర్శిగా కొనసాగిన నేపథ్యంలో రాష్ట్ర కార్యదర్శివర్గంలో సీనియర్‌గా కొనసాగుతున్న ఎస్ వీరయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నట్టుగా పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయననే కార్యదర్శిగా ఎన్నుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మహాసభల >>2


టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో నిందితుడు శివరామ


నిందితుని వద్ద స్వాధీనం చేసుకున్న గంజాయి

## బెంగళూరులో సాఫ్ట్‌వేర్.. హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్

### ఐటి కారిడార్‌లో అమ్ముతుండగా పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 27 ప్రభాతవార్త:** వారమంతా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం... వారాంతం వచ్చిందంటే హైదరాబాద్‌లో ప్రత్యక్షం... ప్రతి శని,ఆదివారాల్లో ఈ ఐటి ఉద్యోగి స్నేహితులను కలిసేందుకో, జల్సాలు చేసేందుకో నగరానికి రావడం లేదు. 14 లక్షల ప్యాకేజీతో, ప్రముఖ ఐటి సంస్థలో >>2

## 'పద్మా'లపై అక్కసెందుకు?

### సిఎం రేవంత్ విధానం సముచితం కాదు..
### కాంగ్రెస్ ఆదరణ కోల్పోతోంది: బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి
### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ ఎన్నికలపై సమీక్ష



**హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు ప్రకటించారని, పద్మ పురస్కారాల విషయంలో కొంతమంది పేర్లను నిర్ణయించి, అవార్డులు రాలేదని అక్కసుతో మాట్లాడడం అనేది సరికాదుని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీరాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికలకో ఆర్డినేటర్ల సమావేశం జరిగిందని తెలిపారు. ఈ సమావేశాల్లో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెపి శాసనమండలి పక్ష నాయకులు ఏవిఎన్‌రెడ్డి, పార్టీ సంస్థాగత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శాసనసభ్యులు పాయల్ శంకర్, డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల్లో ఆదరణను కోల్పోతున్నందున కాంగ్రెస్ పార్టీ ఈ ఆరోపణలు చేస్తోందన్నారు. ప్రధానంగా శాసనమండలి ఎన్నికల గురించి చర్చించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, >>2



## గద్దర్‌కు పద్మశ్రీ ఎలా?

### ఆయనదంతా నక్సల్ భావజాలం, వందలాది బిజెపి కార్యకర్తలను చంపించారు..
### -కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పద్మ అవార్డులు స్థాయి ఉన్నవారికి ఇస్తామని, గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ >>2



## బండిని భర్తరఫ్ చేయండి

### పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్,జనవరి 27,ప్రభాతవార్త:** కేంద్రమంత్రి బండి సంజయ్ రాజ్యాంగస్ఫూర్తికి దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని నిన్న కేంద్ర నిధులు రాష్ట్రంకు ఇవ్వమని నేడు బిజెపి భావాజాలం ఉన్నవారికి పద్మ అవార్డులు ఇస్తామని వ్యాఖ్యానించారని ఆయనను వెంటనే కేంద్ర కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో బండి సంజయ్‌కి టిపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకే అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో ఉందా? అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.నాడుప్రజా యుద్ధనౌక ఆలింగణం చేసుకున్నప్పుడు భావజాలం గుర్తుకు రాలేదా బండి సంజయ్ అని మహేష్‌కుమార్ నిలదీశారు.బీజేపీ భావజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇస్తాము అంటూ కేంద్ర హోమ్ సహాయ మంత్రి చేసిన >>2



సోమవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద మహాకుంభ్ పుణ్యస్నానాలాచరిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, యుపి సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

# గద్దర్‌కు పద్మశ్రీ ఎలా?

>> కుమార్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలన్నారు. నక్సల్స్ భావజాలం ఉన్న గద్దర్‌కు ఎట్లా పద్మశ్రీ అవార్డు ఇస్తాం? అంటూ ప్రశ్నించారు. ఎంతో మంది బిజెపి కార్యకర్తలను కాల్చి చంపించారో తెలియదా? వందల మంది బిజెపి కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన చేస్తే, నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో, ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని, ఇక ఆ పార్టీల మాటలను ప్రజలు నమ్మరు. అన్నారు. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని బండి సంజయ్ కుమార్ మరోమారు స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్ర సంక్షేమ పథకాల పేర్లు మార్చితే మాత్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వంతో ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంతవరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ అన్యాయం చేయబోమని ఉద్ఘాటించారు. పద్మ అవార్డులకు ప్రతిపాదించే వారి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నీ ఆలోచించి పంపాలని సూచించారు. నక్సల్స్ భావజాలమున్న గద్దర్ వందలాది మంది బిజెపి కార్యకర్తల చావులకు కారణమయ్యారని, అట్లాంటి వ్యక్తి పద్మ అవార్డు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ అన్యాయం చేయబోం. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా అన్నారు. గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు? అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసింది. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. రైతు భరోసా, కమ్యూనిటిహాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే. 6 గ్యారంటీలపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేనేలేదు. మండలానికి ఒక గ్రామంలోనే 4 పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లేయలేదా? అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం అన్నారు. కాంగ్రెస్ నేతలజేబుల నుండిరాష్ట్ర ప్రభుత్వపథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్ర మైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? అన్నారు. గతంలో పిఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే కెసిఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు.

# నీళ్లు లేవనడం అసత్యం

>> ఆయన తెలిపారు. 75 సంవత్సరాలలో 65సంవత్సరాలు తుమ్మిడిహట్టి వద్ద 255టిఎంసిల నీటి లభ్యత ఉందని ఆయన ఘంటాపథంగా చెప్పారు. మహారాష్ట్రా 148మీటర్ల ఎత్తులో బ్యారేజి నిర్మించడానికి ఒప్పుకొందని తుమ్మిడిహట్టివద్ద కేవలం నాలుగు మీటర్లు ఎత్తిపోయడం ద్వారా లేదా కాలువ వెడల్పు లోతు కొంచెం పెంచడం ద్వారా తరలించే అవకాశం ఉండేదని ఆయన అన్నారు.తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి గ్రావిటి ద్వారా రాదనేది నగ్నసత్యం అయితే తుమ్మడిహట్టి వద్దనుంచి 19 మీటర ఎత్తులో శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని వివిధ స్టేజిలలో ఎత్తిపోయాల్సి ఉంటుంది. మేడిగడ్డ నుంచి శ్రీపాద ఎల్లంపల్లికి 123 మీటర్లు ఎత్తిపోయాల్సి ఉంటుందని తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద కంటే ఆరు రెట్లు ఎక్కువ విద్యుత్ ఖర్చులు పెరుగుతాయని ఆయన వివరించారు. తుమ్మిడిహట్టికి కాదని మేడిగడ్డ ఎంపిక చేసే ముందు ప్రత్యామ్నయాలను కూడ పరిగణలోకి తీసుకోలేదని ఆయన కాగ్ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నివేదికతో ఆరోపణలు చేశారు. సుందిళ్ళ బ్యారేజి కంటే తక్కువ ఎత్తులో అన్నారం పంపు హౌజ్‌లు కట్టారని అందుకే అవి ముంపుకు గురైనాయని ఆయన తెలిపారు.బ్యారేజి అంటే తాత్కాలికంగానీటిని మళ్ళించడానికి చేసే నిర్మానాలు అని మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ళలో నీరు నిల్వచేయడం వల్లనే సమస్యలు వచ్చాయని ఆయన తెలిపారు.

నీళ్ళులేవు,అభయారణ్యం,బొగ్గు అని రోజుకో కారణం చెప్పుతున్న కొంతమంది తాబేదార్లు ఇప్పుడుస్యూ నిర్మాణం అంటూ కొత్త పల్లవి ఎత్తుకొన్నారని దుయ్యబ్టారు. 30వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి అదనపు 15టిఎంసిలకు పనులు చేపట్టడం అది కూడా టెండర్‌లేకుండా నామినేషన్ పద్ధతిలో పనులు చేపట్టారు. మూడో టిఎంసి అనేది చెబుతున్నారు కానీ ఇప్పటి వరకు కాళేశ్వరం నుంచి ఐదు సంవత్సరాలలో 54టిఎంసిలు మాత్రమే ఎత్తిపోశారని తెలిపారు.

## నదిలో మునిగితే పేదరికం కరుగుతుందా?

>> గంగానదిలో మునిగితే దేశంలో పేదరికం తొలగిపోతుందా? ఆకలితో ఉన్నవారి కడుపులు నిండుతాయా? అని ప్రశ్నించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జరిగిన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ సభలో మల్లికార్జుఖర్గే మాట్లాడారు. నేను ఎవరి విశ్వాసాన్ని ప్రశ్నించాలనుకోవడంలేదు. ఎవరైనా తప్పుగా భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నా. అయితే నాకు చెప్పండి. ఒక పిల్లవాడు ఆకలితో చనిపోతున్నప్పుడు, స్కూల్‌కు వెళ్లనప్పుడు, కార్మికులకు వారి బకాయిలు అందనప్పుడు, అటువంటి సమయంలో ఈ వ్యక్తులు వేల రూపాయలు ఖర్చు చేసి మునగడానికి పోటీ పడుతున్నారు. ఫొటోల్లో బాగా కనిపించే వరకు వారి స్నానాలు కొనసాగుతాయి అని విమర్శించారు. కాగా, ఇలాంటి వ్యక్తులు దేశానికి మేలు చేయలేరని మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. దేవుడిపై మాకు విశ్వాసం ఉంది. ప్రజలు ప్రతిరోజు ఇంట్లో పూజలు చేస్తారు. అందరు మహిళలు పూజ తర్వాత తమ ఇళ్ల నుంచి బయటకు వస్తారు. ఎటువంటి సమస్యలేదు. కానీ మతం పేరుతో పేదలు దోపిడీకి గురవుతున్నారన్నది మా సమస్య అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతూ దేశంలో స్వాతంత్ర్యం పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఆరోపించారు.ఆర్ఆర్ఎస్ చీఫ్‌మోహన్ భగవత్ రాజ్యాంగంపైదాడికి పాల్పడుతున్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నుంచి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. దేశ విద్యావ్యవస్థ గురించి ప్రస్తావిస్తూ ప్రైవేట్ వ్యవస్థలో విద్య, వైద్య రంగాల యాజమాన్యం ఎవరిలో చేతిలో ఉంది? మన భారత విద్యారంగం స్టాంపులు, సర్టిఫికెట్ల వ్యవస్థగా మారింది. సర్టిఫికెట్లు వస్తే ఉద్యోగాలు వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. ఇదంతా పచ్చి అబద్ధం. అలా చేస్తే మీ పిల్లలు దేశంలో ఎలాంటి ఉపాధి పొందలేరు. ఈ బిలియనీర్లు దేశ ఉపాధి వ్యవస్థను నాశనం చేస్తున్నారు అని ఆరోపించారు. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే వ్యాఖ్యలపై బిజెపి ఎంపి, అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వేషంతో కోట్లాది మంది హిందువుల విశ్వాసంపై దాడి చేస్తున్నదని ఆరోపించారు. మల్లిఖార్జుఖరేనగ, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ మరే ఇతర మత విశ్వాసం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారా? అని తాను సవాల్ చేస్తున్నానని అన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

>> దేశాన్ని రక్షించినట్లు,భారతీయ జనతాపార్టీ పేరుతో చలామని అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డాని అన్నారు.ఈ యుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలసి నడవాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని చెప్పారు. ఇది రెండు పరివార్‌ల మధ్య జరుగుతున్న యుద్ధం ఒకటి గాంధీ పరివార్.. మరొకటి గాడ్సే పరివార్ గాడ్సే పరివార్ వైపు నుంచి మోదీ..గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాడుతున్నారని తెలిపారు.అందుకే మనమంతా గాంధీ పరివార్ గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలి రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు, రాజ్యాంగాన్ని మార్చాలని మోడీ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. కానీ, ఆయన ప్రయత్నం ఫలించడం లేదన్నారు. ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మాగాంధీ దేశాన్ని రక్షించినట్లు భారతీయ జనతాపార్టీ పేరుతో చలామణి అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డారన్నారు. ఈ యుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని ఇది ఇది ఒక యుద్ధం ఆయన అన్నారు. ఈ యుద్ధం గాంధీ పరివార్‌కు గాడ్సే పరివార్ మధ్య జరుగుతుందన్నారు. గాడ్సే పరివార్ వైపు నుంచి మోడీ, గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాడుతున్నారని అందుకే మనమంతా గాంధీ పరివార్‌గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలబడాలన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## భారీ మార్పులు!

>> చేయకపోయినా, పాత పన్ను విధానానికి ముగింపు పలుకుతామన్న సంకేతాన్నయితే ఇవ్వవచ్చని మరికొందరు నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రస్తుతానికి ఇవన్నీ ఊహాగానాలు మాత్రమే. నిజంగానే కేంద్రం ఆ దిశగానిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## కార్యదర్శిగా ఎస్ వీరయ్య?

>> సందర్భంగా నేడు చివరి రోజు రాష్ట్ర కమిటీని మహాసభలకు హాజరైన ప్రతినిధులు ఎన్నుకుంటారు. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గాన్ని ఎన్నుకుంటారు. కార్యదర్శివర్గం.. రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటుంది. మహాసభల సందర్భంగా ఈ నెల 25న మొదటి రోజు సంగారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించింది. అనంతరం 26 నుంచి ప్రతినిధుల సభ కొనసాగుతోంది. నేడు రాష్ట్ర కమిటీతోపాటు నూతన కార్యదర్శివర్గం, నూతన రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక జరనుంది. రాష్ట్ర మహాసభలకు తెలంగాణ వ్యాప్తంగా 700 మంది ప్రతినిధులతో సభలు జరుగుతున్నాయి. మూడు రోజులపాటు జరిగిన మహాసభల్లో పలు తీర్మానాలను చేశారు. మహాసభ తక్షణ కర్తవ్యాలను సైతం రూపొందించుకోనుంది.

## ఆత్మీయ భరోసా

>> నారాయణపేట వాసి గవినోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు చెల్లించేలా పథకం రూపొందించిన ప్రభుత్వం, పురపాలికల్లో ఉంటున్న రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని కోర్టుకు తెలిపారు. 129 పురపాలికల్లో 8 లక్షల మందికి పైగా రైతు కూలీలున్నారని చెప్పారు. పిటిషన్ తరపున న్యాయవాది మాట్లాడుతూ రైతు కూలీలు ఎక్కడ ఉన్నా అందరూ సమానమేనని, గ్రామాల్లో వారికే వర్తింపజేయడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం అన్నారు. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం స్పందిస్తూ మున్సిపాలిటీల్లో కూడా అర్హులైన వారికి అమలు చేయాలని స్పష్టం చేసింది. కాగా జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసింది. వారితో పాటు భూమిలేని రైతు కూలీల ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నగదును బదిలీ చేసింది. వారు సోమవారం నుంచి వాటిని తీసి వాడుకోవచ్చు. అయితే ఇందరమ్మ ఆత్మీయ భరోసా కేవలం గ్రామాల్లో ఉన్న రైతులకే వర్తిస్తుందని, మున్సిపాలిటీల్లో ఉంటున్న రైతు కూలీలకు వర్తించకపోవడంతో దానిపై ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది.

## భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగోబా జాతర శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27:** దేశంలోనే రెండో అతి పెద్ద గిరిజన జాతరైన నాగోబా జాతర సందర్భంగా భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మెస్రం వంశస్థుల ఆధ్వర్యంలో జరిగే నాగోబా జాతరను అయిదు రోజుల పాటు వేడుకగా సాగుతుందని, భక్తులు నాగోబాను దర్శించుకొని ఆశీస్సులు అందుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అధికారికంగా నిర్వహిస్తున్న జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## హాలో! హాలో!

>> చేపట్టిన కొన్ని గంటల్లోనే డొనాల్డ్ ట్రంప్ కీలక పత్రాలపై సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. వీటిలో అమెరికాలో జన్మతః పౌరసత్వం లభించే హక్కును రద్దు చేస్తూ సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు అని ట్రంప్ స్పష్టం చేశారు.

దీంతో అక్కడ నివసిస్తున్న భారతీయులకు జన్మించే సంతానంపై దీని ప్రభావం ఉంటుందని నిపుణులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అయితే న్యాయపరమైన వలసలకే తాము పూర్తి మద్దతు ఇస్తామని ఇటీవల భారత విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడించింది. సరైన పత్రాలు లేకుండా వలస వెళ్లే భారతీయులను చట్టబద్ధంగా తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొంది.

## బెంగళూరులో సాఫ్ట్‌వేర్.. హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్

>> ఉద్యోగం చేస్తున్న యువకుడు సైడ్ బిజినెస్‌గా గంజాయి విక్రేతగా మారి నగరంలో గంజాయి వ్యాపారి అవతారం ఎత్తాడు. బెంగళూరులో గంజాయిని కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చి ఐటి కారిడార్‌లో యదేచ్ఛగా విక్రయిస్తున్నాడు. సోమవారం నుంచి శుక్రవారం వరకు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేయడం, శని, ఆదివారాల్లో హైదరాబాద్ నగరానికి ట్రావెల్స్ బస్సుల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయించడం అలవాటుగా మార్చుకున్నాడు. ఈ సాఫ్ట్‌వేర్ స్మగ్లర్‌పై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం రాత్రి ఐటి కారిడార్‌లో గంజాయి విక్రయిస్తుండగా పట్టుకున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని టింబర్ లేక్ కాలనీ వద్ద చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈస్ట్ గోదావరి జిల్లా రాయవరం గ్రామానికి చెందిన శివరామ(28) బెంగళూరులోని డెలాయిట్ సాఫ్ట్‌వేర్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా 14లక్షల రూపాయల వార్షిక వేతనం అందుకుంటున్న శివరామ మరింతగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ఉన్నాడు. ఈ క్రమంలో ఈస్ట్‌గోదావరి జిల్లా నుంచి బెంగళూరు వెళ్లి ఐటి ఉద్యోగం చేస్తున్న అజయ్ పరిచయం అయ్యాడు. అజయ్ వద్ద గంజాయి దొరుకుతుందని తెలుసుకున్న శివరామ, గంజాయి వి క్రయానికి తెరలేపాడు. హైదరాబాద్ నగరంలో గంజాయికి ఫుల్ డిమాండ్ ఉందని తెలుసుకొని అజయ్ వద్ద గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయించడం ప్రారంభించాడు. సోమవారం నుంచి శుక్రవారం వరకు బెంగళూరులో ఐటి ఉద్యోగం చేస్తున్న శివరామ తన స్నేహితుడు అజయ్ వద్ద కొనుగోలు చేసిన గంజాయిని గత రెండు నెలలుగా నగరంలోని గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం ప్రాంతాల్లో విక్రయించసాగాడు. అజయ్ వద్ద ఓజి కుష్‌ను గ్రాముకు 1500 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్న శివరామ ట్రావెల్స్ బస్సుల్లో నగరానికి తీసుకువచ్చి ఇక్కడ 3వేల రూపాయలకు గ్రాము చొప్పున విక్రయిస్తున్నాడు. ఓజీ కుష్‌తో పాటు గంజాయిని సైతం వి క్రయించసాగాడు. గత రెండు నెలలుగా ప్రతివారం గంజాయిని ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో నగరానికి తీసుకువస్తున్నాడు. శివరామ గంజాయి వి క్రయంపై సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శివరామ కదలికలపై నిఘా పెట్టారు. ఆదివారం రాత్రి రాయదుర్గం పరిధిలోని టింబర్ లేక్ కాలనీ వద్ద గంజాయి విక్రయిస్తున్న శివరామను వలపన్ని పట్టుకున్నారు. శివరామ వద్ద నుంచి 1.91లక్షల రూపాయల విలువైన 1కేజీ గంజాయి, 175 గ్రాముల ఓజీ కుష్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శివరామకు గంజాయి సరఫరా చేసిన అజయ్ పరారీలో ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

# ‘పద్మా’లపై అక్కసెందుకు?

>> ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి, వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు బిజెపి అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిందని తెలిపారు. బిజెపి అభ్యర్థుల విజయం కోసం పార్టీ శ్రేణులంతా కలిసి పనిచేసేలా కార్యాచరణ మొదలైంది. సంగారెడ్డిలో సిపిఎం మహాసభలు జరుగుతున్నవి. ఇది సాధారణ విషయం. కాని, సిపిఎం పార్టీ వారి ఎదుగుదల కోసం మహాసభల్లో ఆలోచిస్తే మంచిది. ప్రజల్లో ఆదరణ పొందాలనే ఆలోచనతో వ్యవహరించాలన్నారు. కాని నెగెటివ్ పాలిటిక్స్‌తో బిజెపిని తెలంగాణలో నిలువరించాలనే అంశంపైనే చర్చించడం రాజకీయలాల్లో సరైన దిశకాదు. ఇలాంటి దృక్పథంతోనే ప్రజలకు దూరమవుతున్నారు.గద్దర్ మంచి కళాకారుడు. ఆయన పట్ల మాకు మంచి గౌరవం ఉంది. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం తాను చివరివరకు కట్టుబడి ఉన్నారు. వారిని మేం తప్పుబట్టడం లేదు. గద్దర్ సిద్ధాంతాల వల్ల వేలాది మంది తప్పుడు మార్గాన్ని అనుసరించడంతో వారి జీవితాలు ఛిన్నాభిన్నం అయిపోవడానికి కారణమయ్యారు. అటువంటి వ్యక్తికి పద్మ పురస్కారం ఇవ్వాలనడం అర్బన్ నక్సలైట్ మనస్తత్వమే. కాంగ్రెస్ నాయకులు అర్బన్ నక్సలైట్ల మనస్తత్వంతో ప్రభుత్వాన్ని నడపాలనుకుంటున్నారు అన్నారు.

# బండిని భర్తరఫ్ చేయండి

>> వ్యాఖ్యలు చాలా అభ్యంతరకరం అని ఆవేదన చెందారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలను సమాజం ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.మోడీకి రాజ్యాంగ సూత్రాల మీద అవగాహన ఉంటే బండి సంజయ్ ను కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీజేపీ నేతలు ఒప్పుకున్న ఒప్పుకోకపోయినా ప్రజా యుద్ధ నౌక గద్దర్ పేరు చిరస్మరణీయం అని ఆయన అన్నారు.కరసేవకుల మీద కాల్పులు చేయించిన నేతలకు అవార్డులు ఇచ్చినపుడు భావజాలం సోయి ఎటుపోయిందని ప్రశ్నించారు. లెఫ్టిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తులు బీజేపీ లో లేరా?నక్సలిజం నా ఎజెండా అని చెప్పిన ఈటెల రాజేందర్ ను పార్టీ లో చేర్చుకొని ఎలా ఎంపీ పదవి కట్టబెట్టారు అని ఆయన ప్రశ్నించారు.నక్సలైట్లు దేశ భక్తులు అన్న ఎన్. టి.ఆర్ తో బీజేపీ పొత్తు పెట్టుకోలేదా? అని చరిత్రను గుర్తు చేసుకొన్నారు. 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎంతమంది బీజేపీ భావజాలం ఉన్న వారు పార్టీ టికెట్ పై పోటీ చేశారని ప్రశ్నించారు.

## అబద్ధాల రేవంత్‌రెడ్డికి బుద్ధి ప్రసాదించాలంటూ

### 30న గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇస్తాం: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి27:** కాంగ్రెస్ పార్టీ అనేక అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అబద్ధాలతో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇద్దామని బీఆర్ఎస్వీ నేతలకు, విద్యార్థులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేటీఆర్ మాట్లాడారు.జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ వర్ధంతి.. బాపును తలచుకుంటూ.. కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుతూ ఒరిజినల్ గాంధీ.. ఈ డూప్లికేట్ గాంధీలకు బుద్ధి తెచ్చేలా ఒక ప్రోగ్రామ్ తీసుకుందామని చెప్పారు. జనవరి 30 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతుంది కాబట్టి.. 420 హామీలపై ప్రశ్నిద్దాం. గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి వినతపత్రం ఇస్తూ.. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ కలలోకి వచ్చి.. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేట్టు ఆదేశాలు ఇవ్వండంటూ వినతిపత్రం ఇద్దాం అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలో రైతుల ఆత్మహత్యలపై ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో పర్యటించి.. ఆ రైతుల కుటుంబాల్లో భరోసా నింపిందన్నారు.




సోమవారం మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

## కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేయనందుకే

# ‘లక్ష డప్పులు-వేల గొంతులు’

### మీట్ ది ప్రెస్‌లో మంద కృష్ణమాదిగ

**సైఫాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్నదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఆరోపించారు. వర్గీకరణ విషయంలో ఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మరి కొంత మంది నాయకులు, రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి కుటుంబాల సభ్యులు వర్గీకరణ విషయంలో పెద్ద ఎత్తున అడ్డుపడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఫిబ్రవరి 7వ తేదీన ‘లక్ష డప్పులు, వేల గొంతుకలు’ కార్యక్రమాన్ని పురస్కరించుకుని టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. అందరికంటే తానే ముందుగా వర్గీకరణ చేస్తానని రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని, నాలుగున్నర నెలలు గడిచినప్పటికి చేయలేక పోయారని విమర్శించారు.

అందుకే ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ‘లక్షడప్పులు-వేల గొంతుకలు’ అనే సాంస్కృతిక కార్యక్రమాన్ని చేపడతున్నామన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కమిషన్‌లు, చివరికి సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా వర్గీకరణ చేసుకోవచ్చునని తీర్పు ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం వర్గీకరణ జరిగేంతవరకు ఉద్యోగాలు భర్తీ చేయబోమని ప్రకటించి, 11 వేల టీచర్‌పోస్టులు, గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులు భర్తీకి సిద్ధమైనారని, ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ చేపట్టాలని, వర్గీకరణ అయ్యేంతవరకు ఉద్యోగాలు భర్తీ చేయరాదని డిమాండ్ చేశారు. ఈ మీట్ ది ప్రెస్‌లో టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుకె.రామ్‌నారాయణ, విరహాత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి, రా.7.36
పూర్వాషాఢ ఉ.8.58
వర్జ్యం సా.4.45-6.18
దు.ఉ.9.05-9.50,
2) రా.10.40-11.25
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** చట్టవరమైన చిక్కులలో చిక్కుకున్న మీవారిని రక్షించవలసిన బాధ్యత మీపై పడుతుంది.

**వృషభం :** పిల్లలలో ఏర్పడుతున్న మొండితనాన్ని నివారించడానికి గాను కొత్త మార్గాలను అన్వేషిస్తారు.

**మిథునం:** కొంతమంది ప్రబుద్ధులు స్వార్థ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని మీతో స్నేహం కలుపుతారు.

**కర్కాటకం:** చాలా సందర్భాలలో మీ మంచితనమే మీ శ్రీరామ రక్ష అవుతుంది.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** పారిశ్రామిక, వైద్య కళారంగం లోని వారికి కూడా బాగానే ఉంటుంది. ఉద్యోగులకు అనుకూలం.

**తుల :** నూతన ఒప్పందాలు, అనివార్య కారణాల వలన వాయిదాపడుతాయి. స్థాన మార్పులు ఉండవచ్చు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలు తీసుకోవడానికి శ్రేయోభిలాషులతో సలహాలు సంప్రదింపులు జరుపుతారు.

**ధనుస్సు:** జమా ఖర్చులను ఎప్పటికప్పుడు సరిచూసుకోండి తద్వారా లాభపడతారు. ప్రయాణాలు.

**మకరం:** ఆర్థిక విషయ వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. నూతన ఉద్యోగం లభిస్తుంది.

**కుంభం:** అవకాశాలను అందిపుచ్చుకునే విషయమై సందిగ్ధత లభించదు. సోదరుల కలయిక.

**మీనం:** ఎవరు మంచివారో! ఎవరు చెడ్డవారో గుర్తించడం కష్టతరంగా పరిణమిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రైతు భరోసా 2.11లక్షల ఎకరాలకు నిల్

>> కలిగిన భూములు సాగుకు యోగ్యంగా లేనట్లు ఈ సర్వేలో వెల్లడైంది. వీటితో పాటు, సూర్యాపేట, సిద్దిపేట, మెదక్, మహబూబాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో కూడా సాగుయోగ్యం కాని భూములు ఉన్నట్లు వ్యవసాయ, రెవెన్యూ అధికారుల సర్వేలో తేల్చారు. ఈ నేపథ్యంలో మొత్తంగా రాష్ట్రంలో 2.11 లక్షల ఎకరాల భూములకు రైతు భరోసా పెట్టుబడి సాయానికి అర్హత లేకుండా పోయాయి.

## ప్రభుత్వ పథకాలు

>> ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,.. ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు. 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించాలని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు. పేదల పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు.

# కెటిఆర్‌కు ఆవేశమెక్కువ

## ఒక్కగ్రామానికే కొత్త పథకాలను పరిమితం చేసినట్లుగా భ్రమ పడుతున్నారు

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందచేస్తాం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయన్న మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. నూతన పథకాలతో గ్రామాల్లో పండగ వాతావరణం కన్పిస్తుంటే కెటిఆర్ ఓర్వ లేకపోతు న్నారని విమర్శించారు. కొత్త పథకాలను కేవలం ఒక్క గ్రామానికే పరిమితం చేసినట్లుగా కెటిఆర్ భ్రమలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు నూతన పథకాలను విజయవంతంగా ప్రారంభిస్తే కెటిఆర్ తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఒక గ్రామంలో పథకాల అమలును లాంఛనంగా మొదలు పెట్టి ఇతర గ్రామాలకు విస్తరిస్తారని విషయం తెలిసినా ఎలా అని ప్రశ్నించారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు అర్హులందరికీ అందడం లేదా అని ప్రశ్నించారు. గ్రామాల రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే కెటిఆర్ పని అని మండి పడ్డారు. కెటిఆర్‌కు ఆవేశమెక్కువ, ఆలోచన తక్కువ అని ఎద్దేవ చేసారు. బిఆర్ఎస్ లాగా ఎన్నికల లబ్ది కోసం తాము పథకాలు అమలు చేయడం లేదన్న విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. దళిత గిరిజన కుటుంబాలకు మూడెకరాల భూమి, అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు, బిసిలకు బిసి బంధు, మైనారిటీలకు మైనారిటి బంధు హామీని ఎంత మేర నెరవేర్చారని ప్రశ్నించారు. గత సిఎం కేవలం చింతమడకకే సిఎం అయినట్లు వ్యవహరించి..ప్రతి ఇంటికి పది లక్షలు పంచి పెట్టారని మండి పడ్డారు. కానీ తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. గత పదేండ్లలో పేదల గృహనిర్మాణాన్ని విస్మరించి, కొత్త రేషన్ కార్డులను ఇవ్వని మీరు ఇప్పుడు మాయమాటలు చెబితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.



# వెబ్‌సైట్ సమాచారం సాక్ష్యంగా చెల్లదు

## అఫిడవిట్‌ను విచారణలో పరిగణనలోకి తీసుకొంటాం

### కంచర్ల రఘుకు తెలిపిన జస్టిస్ పిసి ఘోష్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** మేడిగడ్డ కుంగుబాటుపై విద్యుత్ జెఎసి నాయకులు కె.రఘు కాగ్,సిడబ్ల్యుసి వెబ్‌సైట్‌లతోపాటు ఇతర మార్గాల ద్వారా తీసుకొన్న సమాచారం సాక్ష్యంగా చెల్లుబాటు కాదని జస్టిస్‌ఘోష్ తెలిపారు. సోమవారం విచారణకు కె.రఘు హాజరు కాగానే మీరు దాఖలు చేసిన అఫిడవిట్‌లోని అంశాలకు కట్టుబడి ఉంటారా అని జస్టిస్ పిసి ఘోష్ ప్రశ్నించారు. వెబ్‌సైట్లో సమాచారంతో కాకుండా అధి కారికంగా సమాచారం పొందాల్సి ఉండాల్సిందని జస్టిస్ అభిప్రాయపడ్డారు. ఒక అధికారిగా ఉంటూ అఫిడవిట్ దాఖలు చేయడం పట్ల జస్టిస్ ఆరా తీయగా ప్రజల కోసం అఫి డవిట్‌లు ఇచ్చామని తెలిపారు. ఐదు నిమిషాల్లో విద్యుత్ నిపుణులు రఘును క్రాస్ ఎగ్జామినేషన్ కార్యక్రమాన్ని జస్టిస్ ముగించేశారు. వ్యక్తిగత రాగ ద్వేషాలతో అఫిడవిట్ దాఖలు చేశారా అని ఆయన ప్రశ్నించగా కేవలం ప్రజా ప్రయోజనం కోసం దాఖలు చేశామని చెప్పారు. దీనితో మీ అఫిడవిట్‌ను విచారణలో పరిగణనలోకి తీసుకొంటామని చెప్పి పంపించి వేశారు.

# ఎల్ఐసిలో రిపబ్లిక్ డే వేడుకలు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రిపబ్లిక్ డేను పురస్కరించుకుని హైదరాబాద్ ఎల్ఐసి జోనల్ కార్యాలయలో జెడ్ఎం పునీత్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎల్ఐసిలో సాంకేతిక పురోగతి పాలసీదారులకు ఉత్తమ సేవలను అందించడంలో సహాయ పడుతోందన్నారు. కస్టమర్ సాధ్య మైనంత తక్కువ సమయంలో సేవ లను పొందేం దుకు వీలు కల్పిం చే అనేక సౌక ర్యాలు వచ్చా యని చెప్పారు. మారుతున్న సా మాజిక, ఆర్థిక దృ ష్టాంతంలో, జాతీ య ప్రయోజనాల ఎజెండా ఎక్కువగా వర్కింగ్ గ్రూపుల క్రియాశీల భాగస్వామ్యం ద్వారా నిర్ణయించబడుతుందని తెలిపారు. ఏజెంట్లు మరియు ఉద్యోగులు నిజాయితీ మరియు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఇది దేశాన్ని బలోపేతం చేయడానికి మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.సతీష్, భరద్వాజ్, జోసెఫ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




# హైదరాబాద్‌లో అగ్రి, హార్టికల్చర్ మేళా

## 30వ తేదీ నుండి ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** అగ్రికల్చర్, హార్టీకల్చర్ ఉత్పత్తులతో 17 వ గ్రాండ్ నర్సరీ మేళా పేరుతో ఆల్ ఇండియా హార్టీకల్చర్ మేళాను నిర్వహిస్తున్నట్లు మేళా ఇన్‌ఛార్జీ ఖలీద్ అహ్మద్ తెలిపారు. దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని మంత్రులు నివాసంలో గ్రాండ్ నర్సరీ మేళా బ్రోచర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మీన్ బాషా ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 3 తేదీ వరకు 5 రోజుల పాటు ప్రదర్శన ఉంటుందన్నారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ వంటి కొత్త పద్ధతులను షోలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మేళాను ప్రదర్శిస్తామన్నారు.
దేశవ్యాప్తంగా ఏపీ, కోల్కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పుణె, షిర్డీ, కడియం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్లాంట్స్తో 150 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెడిసినల్, కిచెన్, అవుట్ డోర్, బల్బ్, సీడ్, సీడ్ లింక్స్, ఇండోర్, ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్, ఇంపోర్టెడ్ ప్లాంట్స్ ప్రదర్శిస్తామని వివరించారు.

# ఉరేసుకుని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

## అధ్యాపకుల అవమానాలే కారణమంటూ కుటుంబసభ్యుల ఆందోళన

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జనవరి 27, ప్రభాతవార్త:** ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన హాయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. నాగంకర్నూల్ జిల్లా కొండనాగుల మండలం అంబగిరికి చెందిన ఉడతనూరి సౌమ్య(17) హాయత్‌నగర్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల హాస్టల్‌లో ఉంటూ బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈనెల 26న సాయంత్రం విద్యార్థులంతా భోజనానికి వెళ్లగా.. సౌమ్య తన గదిలోకి వెళ్లి సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్నేహితులు గమనించి వార్డెన్‌కు సమాచారమివ్వగా వార్డెన్ ఆమెను వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా, సౌమ్య అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. వార్డెన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. రెండు నెలల క్రితం సౌమ్య హాస్టల్‌లో ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసిందని వార్డెన్ తెలిపారు. కళాశాలలో అధ్యాపకులు కులం పేరుతో దూషించి అవమానించిన కారణంగానే తమ కుమార్తె ఆత్మహత్య చేసు కుందని ఆరోపిస్తూ మృతురాలి కుటుంబసభ్యులు, కులసంఘాల ప్రతినిధులు హాస్టల్ ముందు ఆందోళన చేశారు.

# యుజిసి మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

## వాటిని వ్యతిరేకిస్తున్నాం: తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కొత్తగా ప్రతిపాదించిన వీసీ నియామకాలతో పాటు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ఉన్నత విద్యామండలి వ్యతిరేకించింది. సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా యూజీసీ వ్యవహరిస్తోందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి తెలిపారు. సోమవారం మాసాబ్‌ట్యాంక్ లోని కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో కలిసి కలిసిన మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వ యూనివర్సిటీ లకు రూపాయి ఇవ్వరు కానీ రెగ్యులేషన్స్ పేరుతో పెత్తనం చెలాయించడమేంటని బాలకిష్టారెడ్డి యూజీసీని ప్రశ్నించారు. ఫ్యాకల్టీ, వైస్‌చాన్స్‌లర్ల నియామకంపై యూజీసీ విడుదల చేసిన డ్రాఫ్ట్ మార్గదర్శకాలతో వర్సిటీల స్వతంత్రత దెబ్బతింటుందన్నారు. కొత్త మార్గదర్శకాలతో వీసీల నియాకమకం కేంద్రం చేతుల్లోకి వెళు తుంద న్నారు. ఈ మార్గదర్శకాలతో జరిగే నష్టంపై ఓ నివేదికను తయారుచేసేందుకు కమిటీ వేశామని, ఈ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామన్నారు. యూజీసీ మార్గదర్శకాలను కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని.. త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున యూజీసీకి లేఖరాస్తారని తెలిపారు. యూజీసీ తీరుపై, మార్గదర్శకాలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ లేఖలు రాయాలని రాష్ట్రాలలోని యూనివర్సిటీలకు చెబుతామన్నారు. యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వీసీల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదని, కేంద్రం ఎవరినైనా నియమించొచ్చని తెలిపారు. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)లో అర్హత సాధించిన సబ్జెక్టులో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం సరైంది కాదన్నారు. తద్వారా విద్యార్థులకు సరైన బోధన అందదన్నారు.డిగ్రీలో సిలబస్ మార్పు కోసం ఇప్పటికే రెండు మూడుసార్లు సమావేశాలను నిర్వహించామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సిలబస్‌ను పూర్తి చేసి యూనివర్సిటీలకు పంపిస్తామన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా.. ఉపాధి అవకాశాలు ఉండేలాగా సిలబస్‌ను రూపొందిస్తున్నట్టు ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు.

# అల్ప్రాజోలం తయారీదారుడి రూ.30 కోట్ల ఆస్తుల జప్తు

## వివరాలు వెల్లడించిన టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కల్తీ కల్లు తయారీలో వాడే అల్ప్రా జోలంను తయారుచేస్తూ దానిని తనకు పరిచయమున్న కల్లు కాంపౌండ్లకు విక్రయిస్తున్న గుడికాడి లింగంగౌడ్ (38)కు సంబంధించి రూ. 30 కోట్ల ఆస్తులను తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) జప్తు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా సోమవారం మీడియాకు వెల్లడించారు. సైబరాబాద్‌లోని కొండాపూర్‌కు చెందిన లింగం గౌడ్‌ను గత ఏడాది మార్చి నెలలో అల్ప్రాజోలం విక్రయిస్తున్న కేసులో మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. అప్పట్లో అతని వద్ద భారీగా అల్ప్రాజోలం పట్టుబడింది. కాగా ఉస్మానియా యూని వర్శిటీ నుంచి ఆర్గనిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి పట్టా అందుకున్న లింగం గౌడ్ సమాజానికి మేలు చేయాల్సింది పోయి ద్రోహం తలపెట్టాడు.
విజయవాడలో ఏకంగా అల్రా ్ఫజోలం ఫ్యాక్టరీని 2021లో ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లో తనకు తెలిసిన కల్లు కాంపౌండ్ల నిర్వాహకులకు కల్తీ కల్లు తయారీ కోసం అమ్మేవాడు. కాగా అల్ప్రాజోలం విక్రయించే క్రమంలో ఇతను తన కంపెనీ భాగస్వామి కిరణ్ కుమార్‌తో పేట్ బషీరాబాద్ పోలీసులకు దొరికిపోయాడు.
అంతకు ముందే లింగం గౌడ్ పలుమార్లు అరెస్టయి వుండడంతో అతని ఆస్తుల జప్తుకు చెన్నైలోని కేంద్ర నార్కోటిక్ విభాగానికి టి.నాబ్ లేఖ రాయగా అక్కడి నుంచి అనుమతి లభించింది.
దీంతో టి.నాబ్ లింగం గౌడ్‌కు సంబంధించి శంకరంపేట్‌లోని 5.950 ఎకరాల పట్టా భూమి, సూరారంలోని 142 చదరపు గజాల విస్తీర్ణం గల 7.20 లక్షల రూపాయల ఇల్లు, కొండాపూ ర్‌లోని 28.76 లక్షల రూపాయల ప్లాట్ శంకరంపేట్‌లో గల వ్యవసాయ పొలం 0.0300 ఎకరాల పొలాన్ని దీంతో పాటు రామాయం పేట, చేగుంటలో గల రెండు ఓపెన్ ప్లాట్లు రామాయం పేటలోని వ్యవసార పొలం, మహారాష్ట్రలోని ఔరంగా బాద్‌లోని 1.20 ఎకరాల వ్యవసాయ పొలం, బ్యాంకులలో గల కొంత నగదును జప్తు చేశారు. వీటి విలువ 30 కోట్ల రూపాయలుగా తేలింది.




సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ సర్పంచుల సంఘం జెఏసి అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్

# బిల్లులు చెల్లించకుంటే సిఎం, మంత్రుల నివాసాలను ముట్టడిస్తాం

## తెలంగాణ సర్పంచుల సంఘం జెఏసి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఫిబ్రవరి 5న ముఖ్యమంత్రి, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని తెలంగాణ సర్పంచుల సంఘం జెఏసి అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సకాలంలో బిల్లులు పలువురు సర్పంచ్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అయినా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ఒక్క స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారానే రూ.650కోట్లు రావాల్సి ఉందని, ఆర్థిక శాఖలో ఓఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి కమిషన్లు ఇచ్చిన కాంట్రాక్టర్లకే బిల్లులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఏసీబీతో పాటు ప్రభుత్వం విచారణ జరిపించాలన్నారు. ఫిబ్రవరి 5న జరిగే ముఖ్యమంత్రి, మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమానికి రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన అన్ని గ్రామాల సర్పంచ్లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు గుంటి మధు సూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రాంపాక నాగయ్య, నర్సింహానా యక్, సహాయ కార్యదర్శి మేడబోయిన గణేశ్ ముదిరాజ్, పూర్ణచందర్‌గౌడ్, జూలకంటి మమత బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రూ.569 కోట్లు జమ

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతుల ఖాతాలలో రూ.569 కోట్లు జమ చేసినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మొత్తాన్ని రాష్ట్రంలోని 4,41,911 మంది రైతులకు సంబంధించి 9,48,333 ఎకరాల భూమికి సోమవారం జమ చేసినట్లు ఒక ప్రకటనలో చెప్పారు. సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని ఇస్తున్నామన్నారు. ఒక్కో జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.14.49 కోట్లు, కొత్తగూడంలో రూ.39.07 కోట్లు, హన్మకొండలో రూ.14.30 కోట్లు, జగిత్యాలలో రూ.39.07 కోట్లు, జనగామలో 15.91 కోట్లు, భూపాలపల్లిలో రూ.8.67 కోట్లు, గద్వాలలో రూ.12.47 కోట్లు, కామారెడ్డిలో రూ.8.35 కోట్లు, కరీంనగర్‌లో రూ.15.96 కోట్లు, ఖమ్మంలో రూ.28.42 కోట్లు, ఆసిఫాబాద్‌లో రూ.8.62 కోట్లు, మహబూబాబాద్‌లో రూ.18.14 కోట్లు, మహబూబ్‌నగర్‌లో రూ.17.27 కోట్లు, మంచిర్యాలలో రూ.8.72 కోట్లు, మెదక్‌లో రూ.14.06 కోట్లు, మేడ్చల్‌లో రూ.14 కోట్లు, ములుగులో రూ.8.26 కోట్లు, నాగర్ కర్నూల్‌లో రూ.23.05 కోట్లు, నల్లగొండలో రూ.46.93 కోట్లు, నారాయణపేటలో రూ.13.87 కోట్లు, నిర్మల్‌లో రూ.10.56 కోట్లు, నిజామాబాద్‌లో రూ.46.93 కోట్లు, పెద్దపల్లిలో రూ.10.14 కోట్లు, సిరిసిల్లలో రూ.12.26 కోట్లు, రంగారెడ్డిలో రూ.20.32 కోట్లు, సంగారెడ్డిలో రూ.24.15 కోట్లు, సిద్దిపేటలో రూ.36.76 కోట్లు, సూర్యాపేటలో రూ.37.84 కోట్లు, వికారాబాద్‌లో రూ.11.18 కోట్లు, వనపర్తిలో రూ.12.25 కోట్లు, వరంగల్‌లో రూ.12.86 కోట్లు, భువనగిరి జిల్లాలో రూ.26.95 కోట్ల విడుదల చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా పంట పెట్టుబడి సహాయాన్ని పెంచి రైతు భరోసా పథకాన్ని కూడా మొదలు పెట్టడం జరిగిందని, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసాని అందచేస్తామని చెప్పారు.

# సైబర్ నేరాల నివారణకు ఫిబ్రవరి 18, 19వ తేదీల్లో ఉన్నతస్థాయి సదస్సు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** దేశంలో నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలను పటిష్టంగా నివారించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వచ్చే నెల 18, 19వ తేదీలలో హైఐసిసిలో ఉన్నతస్థాయిలో సదస్సు నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించిన కర్టన్‌రైజర్ కార్యక్రమం కమాండ్ కంట్రోల్‌లోని సైబర్ సెక్యూరిటీ బ్యూరో కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించారు. ఈ విభాగం డిజి శిఖా గోయల్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ దేశంలో గత ఏడాది సైబర్ నేరగాళ్లు 22,812 కోట్ల రూపాయలను కొల్లగొట్టారని, ఇది చాలా తీవ్రమైన అంశంగా తెలిపారు.
తెలంగాణలోనూ సైబర్ నేర గాళ్ల బాధితులున్నారని ఆమె తెలిపారు. గత ఏడాది లక్షా 20 వేల 869 మంది బాధితులకు 183 కోట్ల రూపాయలు అందజేశామని ఆమె తెలిపారు. హెచ్ఐసిసిలో జరిగే కార్యక్రమం భారీ స్థాయిలో వుంటుందని ఆమె తెలిపారు. దేశ విదేశాల నుంచి సైబర్ నిపుణులు ఇందులో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రపంచశ్రేణి ఇంధన పరివర్తన కేంద్రం

## బ్యూరో ఆఫ్ ఎనర్జీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మధ్య ఎంఒయు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** దేశంలో తొలిసారిగా ఇంధన పరివర్తనపై ప్రపంచ స్థాయి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. వాతావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ, ఇంధన పరిశోధన సంస్థతో కలిసి దీన్ని చేపట్టింది. దీనికి సంబంధించి ఈ రెంటి మధ్య హైదరాబాద్‌లో సోమవారం హైదరాబాద్‌లో అవగాహనా ఒప్పందం కుదిరింది. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ఉద్గారాల తగ్గింపు మార్గాలు, కీలకమైన రంగాల్లో గ్రీన్ హౌస్ ఉద్గారాల ప్రాథమిక అంచనా సహా ఇంధన పరివర్తన మార్గాలపై పరిశోధలు, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ సామర్థ్యాలు పెంచడం, వీలైనంత నష్టాలను తగ్గించడం, రియల్ టైం ఇంధన పర్యవేక్షణ కోసం ఏఐ, ఐవోటీ వంటి విధానాలను అభివృద్ధి చేయడం, ఉపాధి అవకాశాలు, పర్యావరణ ప్రయోజనాలు సహా ఇంధన పరివర్తన వల్ల కలిగే సామాజిక, ఆర్థిక ప్రభావాలను మదింపు చేయడం, పరిశ్రోధనా అధ్యయనాల ద్వారా పరిపూర్ణ ఆర్తిక విధానాలను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఖట్టర్ మాట్లాడుతూ ఈ కేంద్రం ఏర్పాటు నిర్ణయం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో దేశ చిత్తశుద్ధిని తెలియచేస్తుందన్నారు. స్వచ్ఛ ఇంధనానికి మారే విషయంలో అత్యాధునిక పరిశోధనలు, సహకారం, నవీన ఆవిష్కరణలకు ఈ కేంద్రం ఉత్ప్రేరకంలా పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కేంద్ర విద్యుత్ శాఖ అదనపు కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పి తిరుపతన్నకు బెయిల్

## ప్రభుత్వ వాదనలను కొట్టేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి పది నెలలుగా చంచల్‌గూడ జైల్లో వున్న సిటీ సెక్యూరిటీ వింగ్ నాటి అదనపు ఎస్పి తిరుపతన్నకు సుప్రీం కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా అటు ప్రభుత్వం తరపున వాదించిన సిద్ధార్థ్ లూథ్రా ఇటు తిరుపతన్న తరపున వాదించిన సిద్ధార్థ్ దవే హోరాహోరీగా తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఈ కేసును జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ కేసులో తిరుతతన్న కీలక నిందితుడని, ఆయనకు బెయిల్ ఇవ్వరాదని ప్రభుత్వం వాదించిన లూద్రా కోరగా ఈ కేసుకు సంబంధించి ఛా ర్జిషీట్ కూడా దాఖలయ్యిందని, నిందితుడు పది నెలలుగా జైల్లో వున్నాడని, ఇంకెంత కాలం నిర్బంధంలో వుంచుతారని తిరుపతన్న తరపున వాదించిన దవే ప్రశ్నించారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న సుప్రీం ధర్మాసనం ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ఇంకెంత కాలం సాగుతుందని ప్రభుత్వ న్యాయవాది లూథ్రాను ప్రశ్నించి ంది. మరో నాలుగు నెలలో పూర్తవుతుందని లూథ్రా చెప్పారు. దీనిపై స్పందించిన సుప్రీం ధర్మాసనం తిరుపతన్నను ఇంకెంత కాలం జైల్లో వుంచుతారని ప్రశ్నించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలయినందున నిందితుడిని జైల్లో వుంచాల్సిన అవసరం లేదని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో తిరుపతన్న తరపున వాదించిన న్యాయవాది దవే వాదనలతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించి ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.
ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో పోలీసులకు సహకరించాలని, పాస్‌పోర్టును స్థానిక కోర్టుకు సమర్పించాలని, సాక్షులను ప్రభావితం చేయరాదని ధర్మాసనం ఆ దేశించింది. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి కోర్టు తిరుతన్నకు మరిన్ని షరతులను విధించాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసు గత ఏడాది మార్చి నెలలో వెలుగు చూడడం తెలిసిందే. దీనిపై ఎస్ఐబి అప్పటి డిఎస్‌పి దుగ్యా ప్రణీత్ రావుతో పాటు అదనపు ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ విశ్రాంత డిసిపి రాధాకిషన్ రావులను పశ్చిమ మండల పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూ జైలుకు తరలించారు. ఇందులో భుజంగరావు ఆరోగ్య కారణలతో హైకోర్టు మధ్యంతర బెయిల్ పొందగా మిగతా ముగ్గురు చంచల్‌గూడ జైల్లో వున్నారు. ఇదే కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, మరో నిందితుడు మీడియా అధినేత శ్రవణ్ రావులు ఏడాదిగా అమెరికాలో వున్నారు. వారిని భారత్‌కు రప్పించేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు.

### మిగతా ముగ్గురి బెయిల్ పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా ఉన్న తిరుపతన్నకు సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో దీనిని తమకు కూడా వర్తింప చేసేందుకు మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌కుమార్, మాజీ డిసిపి రాధాకిషన్ రావు, అదనపు ఎస్పి భుజంగరావు కూడా సుప్రీం కోర్టును కోరారు. వారు కూడా సుప్రీంకోర్టులో బెయిల్ పిటీషన్లు దాఖలు చేశారు. వీరి బెయిల్ పిటీషన్లపై విచారణ పెండింగ్‌లో ఉంది.

### తిరుపతన్న విడుదల ఆలస్యం

ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో పది నెలలుగా రిమాండు ఖైదీగా ఉన్న అదనపు ఎస్పీ తిరుపతన్నకు సుప్రీంకోర్టులో సోమవానం బెయిల్ మంజూరైనా ఆయన విడుదల ఆలస్యం కానుందని తెలుస్తోంది. సుప్రీంకోర్టు నుంచి బెయిల్ పత్రాలు సోమవారం సాయం త్రం వరకు జైలు అధికారులకు అధికారికంగా అందలేదు. దీనిపై జైలు అధికారులకు ఆన్‌లైన్‌లో సమాచారం వున్నా అధికారిక ఆదేశాలు అందలేదు.

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ TS లిమిటెడ్
ఆపరేషన్ సర్కిల్, సరూర్‌నగర్
సంక్షిప్త టెండర్ ప్రకటన నం : 07/2024-25
క్ర.సం.1, 2. చంపాపేట డివిజన్ వద్ద వివిధ పనుల కొరకు, మరియు 3(ఎస్.సి రిజర్వ్‌డు) ఇబ్రహీంపట్నం డివిజన్ వద్ద, మరియు 4,5 సిర్మాణ డివిజన్ వద్ద మరియు విస్తరణ-I SRNR OP డివిజన్/T.SP. నం.02/24-25 (SC రిజర్వ్‌డు) కొరకు, సరూర్‌నగర్ డివిజన్ వద్ద SRNR OP DIV/T-SP.No.03/24-25 మరియు విస్తరణ-II, సర్కిల్ కార్యాలయం వద్ద SRNR/T.SP నం.49/2024-25 (ST రిజర్వ్‌డు) కొరకు సంక్షిప్త టెండర్ ప్రకటన. తదుపరి వివరాలకు దయచేసి www.tgsouthernpower.org వీక్షించండి. సంప్రదించవలసిన ఫోన్ నం. 7901093649.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ OP/సరూర్‌నగర్ సర్కిల్, హైదరాబాద్.
DIPR.NO. 9678-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 27.01.2025

NOTICE

MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 08-27-22 | NPK 09-08-28 | NPK 10-22-20 | NPK 13-12-19 | NPK 13-40-13 | NPK 14-26-13 | NPK 8-44-7 | NPK 10-34-7 | NPK 15-28-6 | NPK 17-14-9 | NPK 19-19-19 | NPK 20-20-20 | NPK 6-34-17 | NPKS 10-0-39-8 | NPKS 07-0-40-12 | NPKS 15-25-10-8 | NPKS 5-10-35-8 | NPKS 6-0-37-16 | NPKS 9-27-18-7.5 | NPKS 23-8-6-8 | NPKS 23-0-10-9 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 8 | 9 | 10 | 13 | 13 | 14 | 8 | 10 | 15 | 17 | 19 | 20 | 6 | 10 | 7 | 15 | 5 | 6 | 9 | 23 | 23 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 27 | 8 | 22 | 12 | 40 | 26 | 44 | 34 | 28 | 14 | 19 | 20 | 34 | 0 | 0 | 25 | 10 | 0 | 27 | 8 | 0 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 22 | 28 | 20 | 19 | 13 | 13 | 7 | 7 | 6 | 9 | 19 | 20 | 17 | 39 | 40 | 10 | 35 | 37 | 18 | 6 | 10 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 8 | 12 | 8 | 8 | 16 | 7.5 | 8 | 9 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 8 | Sodium (as NaCl) per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

Salient Features:
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

Packing : Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

Manufactured / Imported & Marketed by -
MAHADHAN AGRITECH LIMITED
Registered Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.
www.mahadhan.co.in

వార్త

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలిసొస్తుంది.

న-జాకబ్ బ్రౌడీ

# తీరం దరి చేరే తీరు


ఆంధ్రప్రదేశ్ కోస్తా తీర ప్రాంతం దేశంలోనే రెండో పొడవైన తీర ప్రాంతం . రాష్ట్ర తీర ప్రాంతంలో 972 కిలోమీటర్ల అధికారిక తీర ప్రాంతం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ వరంగా భావించి ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసిన కోస్తా తీరం రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రరాష్ట్ర ఆర్థికాభివృద్ధికి విశేషంగా అవకాశాలు కల్పి స్తోంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 6 పోర్టులను అభివృద్ధి చేస్తూ 8 పారిశ్రామిక క్లస్టర్లను సమకూరుస్తోంది. కాగా తాజాగా జరిగిన ఒక అధ్యయనంలో 1024 కిలోమీటర్లు ఉన్నట్టు తేలింది. కోస్తా తీర ప్రాంతానికి ఉత్తరాన ఒరిస్సా, దక్షిణాన తమిళనాడు, పశ్చిమాన బంగాళా ఖాతం విస్తరించి ఉంది. ఈ తీరమే ఇప్పుడు అభివృద్ధికి ఎన్నో అవకాశాలు కల్పిస్తోంది. ఆ ప్రాంతానికి వనరులు ,వసతులు సౌలభ్యం చాలా ఎక్కువ. ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదులో పారిశ్రామిక వాణిజ్య సంస్థలు రవాణా సౌకర్యాలను కోస్తా తీర ప్రాంతమే తీర్చేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక పెద్ద రాష్ట్ర రవాణా అవసరాలు తీర్చగా, విడిపోయాక కూడా. ఈ సౌకర్యాలు అలానే ఉన్నాయి. తీర ప్రాంతం పెరగడంతో మరిన్ని సౌకర్యాలు ఉన్నట్లే. ఈ తీర ప్రాంతంలో మరింత అభివృద్ధి జరిగితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అనేక రకాల ప్రయోజనాలను కల్పిస్తుంది. తీర ప్రాంతం వాణిజ్య మార్గాలలో ముఖ్యమైన కేంద్రంగా ఉంది. ప్రధానంగా, విశాఖపట్నం , కృష్ణపట్నం వంటి పోర్టుల ద్వారా సరుకుల రవాణాకు సహాయం చేస్తుంది. ఈ పోర్టుల ద్వారా దిగుమతులు, ఎగుమతులు పెరుగుతాయి, ఇది ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. రాష్ట్రంలో పోర్టులకు అనుసంధానంగా 8 పారిశ్రామిక నగరాలను నిర్మించే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్య మంత్రి వివరించగా, హైదరాబాద్లో డ్రైపోర్ట్ నిర్మించి మచిలీపట్నానికి అనుసంధానిస్తామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఆయా అంశాలలో వారు ధృఢ నిశ్చయంతో ఉన్నారు. ఇక కార్యచరణమే తరువాయి. పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయడ మంటే ఆర్థికంగా మంచి ఆదాయవనరులు లభ్యాని కేనన్న మాట. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం, మూలపేట పోర్టుల పరిధిలో క్లస్టర్లను అభివృద్ధి చేయాలని మారిటైం బోర్డు నిర్ణయించింది. ఆ పరిధిలోనే నగరాల అభివృద్ధి జరుగుతుంది. పోర్టు కేంద్రంగా చేసుకుని 100 కిలో మీటర్ల పరిధిని ప్రాక్సిమల్ ఏరియాగా నిర్ణయించింది. పోర్టు నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో నగరాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంగా ప్రణాళికని రూపొందించారు. అందులో క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు, మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. ప్రాక్సిమల్ ఏరియాగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఏ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలనే దాన్ని కన్సలెన్సీలు ప్రతిపాదిస్తాయి. ఆ అంశాలపై నివేదికలు సమర్పిస్తాయి. ఇవే ప్రణాళికలు అనుకున్నవి అనుకున్నట్లుగా అమలైతే రాష్ట్రానికి సర్వ విధాలా మంచి ఒనగూరినట్లే! ఓడరేవుల వెంట పారిశ్రామిక నగరాలను అభివృద్ధి ద్వారా పట్టణీకరణ బాగా జరుగుతుందని అంచనా. పోర్టు కార్యకలాపాలు పెరిగే కొద్దీ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ప్రాజెక్టులను విస్తరించేందుకు వీలుగా ప్రణాళికలు ఉంటాయి. ఆ పరిధిలోని భూముల లభ్యత, ఇతర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థలు నివేదికలు సమర్పిస్తాయి. ఇవన్నీ ( పీ4 ) పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ ,పార్టనర్షిప్ విధానంలో అభివృద్ధి చేస్తారు. మొత్తం ఆరు పోర్టుల పరిధిలో 8 పారిశ్రామిక నగరాల అభివృద్ధికి అవకాశం, తద్వారా రాష్ట్ర ప్రగతి విశేషంగా కనపడుతుంది. తీర ప్రాంతంలోఉన్న సుందరమైన బీచ్లు, కృష్ణ, గోదావరి నదులు, పర్యాటక ప్రదేశాలు పర్యాటకులను ఆకర్షించాయి. విశాఖపట్నం, చొప్పదండి , కాకినాడ వంటి ప్రదేశాలు విదేశీ, దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తాయి. పర్యాటక రంగం అభివృద్ధి తీర ప్రాంతంలో పోర్టులు, మత్స్యకారులు, పర్యాటక రంగాలు విస్తృత స్థాయిలో పెరుగుతున్నప్పుడు, ఉద్యోగ సృష్టి జరుగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి. ఈ రంగాలలో నైపుణ్యంతో కూడిన శక్తివంతమైన ఉద్యోగావకాశాలు ఉత్పత్తి చేయబడతాయి. రాష్ట్రంలో ఆగ్నేయ ప్రాంతానికి వ్యాపించిన ఒడిశా, తమిళనాడు బంగాళాఖాతం నుండి వస్తున్న , భద్రత మరియు ఉత్పత్తి ఉన్నాయి. ఈ వనరులను వినియో గించడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం అంతర్జాతీయ సరుకు మార్పిడి కోసం ముఖ్యమైన కేంద్రంగా ఉంది. విదేశీ వ్యాపార సంబంధాలు పెరుగుతున్నాయి, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గణనీయంగా ప్రభావితంచేస్తుంది. ఈ విధంగా, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం రాష్ట్ర అభివృద్ధికి అనేక రంగాలలో సహకరించి, ఆర్థిక, సాంస్కృతిక మరియు సామాజిక ప్రగతికి దోహదం చేస్తుంది. గతంలో పోర్టుల అభివృద్ధి చేపట్టాలనుకున్నప్పుడల్లా సరైన అభివృద్ధి ప్రణాళికలు లేక స్థానికుల నుంచి వ్యతిరేకత వంటి అంశాలు కోస్తా తీరాన్ని అభివృద్ధి పథం వైపు సాగనీయ లేదు. తాజా ప్రణాళికలు నిర్దిష్టంగా ఉన్నందున తక్షణమే తీరవాసుల కలలు నిజమయ్యే పరిస్థితి ఏర్పడింది.ఈసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పటిష్ట ప్రణాళికలు అమలు చేసే పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయి. సస్యశ్యామలమై కృష్ణ గోదావరి ప్రాంత వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తుల రవాణాకు మరింతగా ఉపయోగపడగలదు. ఈ నేపథ్యంలో తీరప్రాంత అభివృద్ధి ఉభయతారకం కాగలదు.

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పరమార్థికులు కాలేరు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి.జాన్సన్

# నైపుణ్యాల సాధనలో జాతీయ కరికులం పాత్ర

**కరికులం ముఖ్యంగా పాఠ్య పుస్తకాల్లో రాసిన సబ్జెక్టు విషయాల కన్నా వాటి బోధనలో పిల్లలకు అనుభవాత్మక విద్యను అందించడం, ఎక్కువ సాధనకు విద్యార్థులను ప్రోత్సహించడం దానికన్నా ముఖ్యంగా బోధనా శాస్త్ర పటిష్టత, బోధనా విధానం, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలకు ఒక సుదీర్ఘ ప్రణాళికవంటి కీలకాంశాలు జోడించి నూతన విద్యా కరికులంను తయారు చేసారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వాల సంసిద్ధత చాలా అవసరం. పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు పిల్లలకు ఒక బలమైన పునాదిని ఏర్పరచి విద్యార్థులు వయసు, తర గతి వారీ అభ్యసనా సామర్థ్యాలు సాధనకు మార్గాన్ని పటి ష్టపరచడం వలన రాబోవు కాలంలో విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఉన్నత విద్యకు సులభంగా చేరుకొనే వెసులుబాటు ఉంటుందనేది వాస్తవం.**



మల్లాడి శ్రీనగేష్

దేశంలో నాణ్యమైన విద్యకు వెన్నెముక కరికులం, పాఠశాల లేదా ఏ స్థాయి విద్యకైనా ఓ మార్గదర్శి. పాఠ్యంశాల బోధనలో అనుసరించాల్సిన వివిధ బోధనా పద్ధతులు, మదింపు మెలకువలు, శాస్త్రీయ బోధనా శాస్త్ర నేపథ్యం వంటి కీలకాంశాలతో కరికులం ముడిపడి ఉంది. దేశ విద్యావిధాన లక్ష్యాలకు అనుసరించాల్సిన ప్రమాణాలను క్రమబద్ధీకరించే ప్రక్రియలో కరికులం ఓ ప్రధాన భూమిక వహిస్తుంది. ఈ కరికులం కనబరిచే మార్గదర్శకత్వం వల్లనే విద్యార్థుల సమగ్రాభివృద్ధి సంతరించుకుంటుంది. పాఠశాల విద్య మొదలుకొని ఉన్నత స్థాయి విద్యవరకు అందర్నీ సంపూర్ణ విజ్ఞానం విషయ పరిజ్ఞానం తోబాటు విద్యార్థులకు సాధికారత చేకూర్చే ఓ కొలమానం కరికులం. కరికులం దాని పటిష్ట రూపకల్పన, నాణ్యతా ప్రమాణాలే భవిష్యత్ తరాలను శాసిస్తాయనేది సత్యం. జాతీయ విద్యా చట్రంలో పొందుపరిచిన మూల సూత్రాలపైనే పాఠ్యపుస్తకాలు, బోధన, విద్యార్థి మూర్తిమత్వం, విద్యావ్యవస్థ ఆవిష్కరించే సమూల సంస్కరణలస్వరూపం. విద్యార్థులు సాధించాల్సిన అభ్యసనతోబాటు సంతరించుకొనే విలువైన జీవన నైపుణ్యాలు, జ్ఞానం, నేర్పరితనం తద్వారా విద్యార్థి తనకు తాను భవిష్యత్తు ప్రణాళికను నిర్ణయించుకునే స్థాయిని అందుకోవడం వంటి కీలకాంశాలు ప్రభుత్వం రూపొందించి ఆమోదించే జాతీయ కరికులం పొందుపరిచే ఫ్రేమ్ వర్కుపైనే ఆధారపడి ఉంటుంది. ఈ దృక్కోణంలో నూతన విద్యా విధాన ప్రక్రియ ఆధారపడి ఉంటుంది. అందుకే అమలులో కీలకమైన జాతీయ విద్యా చట్రంమరింత ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఎందుకనగా పిల్లల చదువు ప్రాథమిక స్థాయినుండి ఎలాఉండాలి. ఏ ఏ అంశాలు పాఠ్యంశాలలో పొందుపరచాలి. విజ్ఞానంతో బాటు పిల్లలకు ఎటువంటి నైపుణ్యాలను అందించాలనే ప్రధాన సూత్రాన్ని జాతీయ కరికులం ఫ్రేమ్వర్క్ విశదీకరిస్తుంది. దీనితోబాటు పాఠశాల సంస్కృతి తమ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఎటువంటి స్నేహపూరిత వాతావరణాన్ని అందించాలి వంటి విషయాలతోబాటు విద్యార్థులలో ఏర్పరచవలసిన విలువలు, నీతినియమావళి వంటి విషయాలు కూడా కరికులంలో పొందుపరచబడతాయి. ఈ విషయ నేపథ్యంతో యెన్.సి.ఆర్.టి రాష్ట్ర పరిశోధనా విద్యా శిక్షణా సంస్థలకు ఎస్.సి.ఆర్.టి లకు మార్గదర్శకత్వం వహించేలా కరికులంలో కొన్ని కీలకమైన విషయాలను పొందుపరచేలా నూతన విద్య విధానం ప్రత్యేకించి ఓ పరిష్టమైన ఒక ఫ్రేం వర్క్ను అందించి ఆయా విభాగాలకు తగిన జాగ్రత్తలను తీసుకొనేలా ప్రణాళికలను రచించింది. నూతన విద్యా విధానం 2020 దేశంలో ఒక సమగ్ర విద్యావిధానంగా ఆవిర్భవించి అందుకు కావలసిన నైపుణ్యాలను మెరుగుపరచడానికి నూతన విద్యావిధానం 2020 కరికులం వాటి ప్రాధాన్యతను పెద్దపీట వేసింది. ఎందుకనగా ఈ విధానం విద్యార్థి జ్ఞానాన్ని పెంచడానికే కాకుండా సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించడానికి ఉపకరించే 21వ శతాబ్దపు నైపుణ్యాలను అనగా క్లిష్టమైన ఆలోచన, విశ్లేషణ, అనుభవాత్మక విద్య, సృజనాత్మకత వంటి విషయాలను ప్రత్యేకంగా యోచించి విద్యా విధానరూపకల్పన దాని స్వరూప స్వభావాన్ని ఆమోదించడం జరిగింది.అనగా ఈ విద్యావిధాన ప్రక్రియ ద్వారా భారతీయ విద్యావ్యవస్థలో ఒక ప్రత్యేక సంస్కరణలకు నాంది పలికే అవకాశాలు చాలా మెండు. దీనికి అనుగుణమైన ప్రత్యేక కరికులం తయారీ బోధనా శాస్త్రస్వరూపాన్ని సంస్కరించి విద్యార్థి తాను చదివే చదువులో తరగతి వారీ అభ్యసనా సామర్థ్యాల సాధనయేకాక, సంపూర్ణ వికాసం సాధించేలానూతన విద్యావిధానం ఒక ప్రత్యేక వెసులుబాటు కల్గించింది. ఈవిధానంవలన విద్యార్థి తనకు తానువ్యక్తిగత విషయ పరిజ్ఞానాన్ని పొందడం తద్వారా తాను సాధించాల్సిన జీవిత లక్ష్యాలను సులభంగా చేరుకోవడానికి సమపాళ్లలో విజ్ఞానం, నైపుణ్యం, జీవన నైపుణ్యాలతో నిర్ధారించుకొనేలా పాఠ్యాంశ బోధన దాని పరిణామ క్రమం ఒక దానికొకటి సమ్మిళితమై విద్యార్థి ప్రగతికి దోహదపడేలా బోధనా వ్యూహాలను రచించుకొనేలా ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం కూడా నూతన విద్యావిధాన ప్రధాన భూమిక.



మరొక దృక్కోణంలో విద్యార్థి సమగ్ర అభివృద్ధి, హేతుబద్ధ ఆలోచనతోబాటు నీతి, జీవన నైపుణ్యాలను, విలువలను పెంపొందించి ఒక ప్రజాస్వామిక వాతావరణంలో బాలలు పరిపూర్ణ స్థాయిలో ఎదిగినిజమైన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ విద్యావిధాన ప్రధాన ఉద్దేశ్యం. ఎందుకనగా, వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల భాష,సంస్కృతి, జాతి, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు,లింగ, పేద, ధనిక వంటి సామాజిక విషయాలను పరిగణలోనికి తీసుకొని అందరికీ సమానమైన నాణ్యమైన విద్యనందించేలా కరికులం రూపొందించబడేలా కేంద్రప్రభుత్వం కసరత్తు చేసింది. కరికులం పాఠ్యంశాలతోబాటు ప్రతి పాఠశాల నాణ్యమైన విద్యనందించడంలో పాఠశాల యాజమాన్యం ప్రతి పౌరుడు తన భాగస్వామ్యాన్ని ఎలా అందించాలి అనగా సమాజం తలిదండ్రులు తమ తమ బాధ్యతలను పిల్లలకు నాణ్యమైన నిజమైన విద్యనందించడానికి పిల్లలను విలువలు గుణాత్మక విద్యవైపు నడిపించడానికి పోషించాల్సిన పాత్రను ప్రధానంగా నూతన విద్యా కరికులం ప్రస్తావించింది. పాఠశాల ప్రాంతీయతను, స్థానిక అంశాలను పాఠ్యంశాలలో చేర్చడం, సంగీతం, సాహిత్యం, కళలు, సంస్కృతి, వృత్తి విద్య, సాంఘిక సామాజిక శాస్త్రాలపట్ల సమగ్ర విజ్ఞానాన్ని అందించేలా కరికులం ఫ్రేంవర్క్ పొందుపరచబడింది. ఈ విద్యావిషయాలు విద్యార్థికి చేరడానికి ఉపాధ్యాయుల పాత్ర వారి నైపుణ్యం తరగతి నిర్వహణలో వారు కనబరచవలసిన నేర్పరితనం, దానికి తోడు కరికులం ఆధారంగా విషయాన్ని తయారుచేసే విషయ నిపుణుల సబ్జెక్టుపరమైన పూర్తి పరిజ్ఞానం,పాఠ్యపుస్తక రచయితల నేర్పరితనం పాఠ్యంశాల బోధనకు అవలంభించాల్సిన వ్యూహాలు ఈ విషయాలన్నీ ఒకదానికొకటి పరస్పర సంబంధం వున్నది గనుక ఈ అంశాలను జోడించి ఉపాధ్యాయులకు నిరంతర వృత్తి విద్యా నైపుణ్యాల మెరుగుదలకు (సిపిడి) కార్యక్రమాన్ని కూడా విద్యవిధాన అమలులో ప్రత్యేకంగా పొందుపరిచారు. ఈ కరికులం నూతన విద్య విధానంలో పొందుపరచినకీలక సూత్రాలకు అద్దం పట్టేలా పాఠశాలల ప్రయత్నం ఉండాలని నిపుణులు ప్రయత్నిస్తున్నారు. ఒకవైపు మాతృభాష ఇతర భారతీయ, పాశ్చాత్య భాషలలో ప్రావీణ్యం, స్టెమ్ విద్య అనగా సైన్స్, ఇంజనీరింగ్, మాథ్స్,టెక్నాలజీ రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడం వంటి ప్రాధాన్యతా అంశాలకు జాతీయ విద్యా విధానం పెద్దపీట వేయడం వలన ఇప్పుడు రూపొందించబడే కరికులం ఒకప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనితో బాటు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ప్రధానంగా సంఖ్యాశాస్త్రం,అక్షరాస్యతతో బాటు తగ్గిన విద్య ప్రమాణాలను పునరుద్ధరించడం కూడా ఒక ప్రధాన భూమికగా అనేక వ్యూహాలను కూడా ప్రభుత్వం సూచించింది. పూర్వ ప్రాథమిక విద్యను 35వ తరగతి వరకు సంసిద్ధతా దశగా 6, 8వ తరగతి వరకు మధ్యస్థాయి దశగా 9,12 వ తరగతి వరకు సెకండరీ స్థాయిగా నూతన విద్యా విధానం రూపకల్పన చేసింది. దీనిద్వారా పిల్లలను పూర్వ ప్రాథమిక విద్యద్వారా వారిని సంసిద్ధపరచడం దీనిద్వారా ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో సులభంగా ప్రగతిని సాధించేలా నూతన విద్యా విధానం ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. అంతేకాక కరికులం ముఖ్యంగా పాఠ్య పుస్తకాల్లో రాసిన సబ్జెక్టు విషయాల కన్నా వాటి బోధనలో పిల్లలకు అనుభవాత్మక విద్యను అందించడం, ఎక్కువ సాధనకు విద్యార్థులను ప్రోత్సహించడం దానికన్నా ముఖ్యంగా బోధనా శాస్త్ర పటిష్టత, బోధనా విధానం, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలకు ఒక సుదీర్ఘ ప్రణాళికవంటి కీలకాంశాలు జోడించి నూతన విద్యా కరికులంను తయారు చేసారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వాల సంసిద్ధత చాలా అవసరం. పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు పిల్లలకు ఒక బలమైన పునాదిని ఏర్పరచి విద్యార్థులు వయసు, తరగతి వారీ అభ్యసనా సామర్థ్యాలు సాధనకు మార్గాన్ని పటిష్టపరచడం వలన రాబోవు కాలంలో విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఉన్నత విద్యకు సులభంగా చేరుకొనే వెసులుబాటు ఉంటుందనేది వాస్తవం. ●

# ప్లాస్టిక్‌తో మానవాళికి పెను ముప్పు

బుగ్గన మధుసూదనరెడ్డి

ఇప్పుడు దేశవ్యాప్తంగా,ప్రపంచ వ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట. అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమ గీతం పాడాలి అని. ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయడం ద్వారా జపాన్ దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశ వాసులు,కేంద్ర ప్రభుత్వంవారు తప్పనిసరిగా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్ లో ఆ దేశానికి చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆ దేశ ప్రభుత్వం ప్లాస్టిక్కు ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్తో ముందుకు వెళ్లిందో మనం ఇట్టే ఊహించవచ్చు.అంతేకాదు ఒలింపిక్స్ లో పాల్గొనే అథ్లెట్లకు పడుకునేందుకు కార్డ్ బోర్డ్ మంచాలను,వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాఫ్ చెప్పి తీరాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్లో కేవలం గరిష్టంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది. అంటే అలా చేరిన చెత్త కుప్పల వల్ల వాతావరణం కలుషితం అయ్యి అవిగాలి, నీరు, ఆహారం రూపంలోచేరి అవి వివిధ వ్యాధులకు అలంబనగా మారి యావత్తు మానవాళిని కోలుకోలేని విధంగా కాటువేస్తున్నది అనే మాట సత్య దూరం కాదు. అంతేకాదు మనం ప్లాస్టిక్ను విపరీతంగా, విచ్చలవిడిగా వాడటం మూలాన ముంచుకొచ్చే భూతాపోన్నతి, వాతావరణ మార్పుల ముప్పును ఎదుర్కోవాల్సిందే అనేదానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల తీవ్రమైన వరదలు పాకిస్తాన్ను పలకరించడం,ఈ ఏడాది మొదట్లోను వందేళ్లలో కనివినీ ఎరుగని రీతిలో అమెరికా మంచులో కూరుకుపోయి ఆస్తి, ప్రాణ నష్టం భారీ ఎత్తున సంభవించింది అంటే ఈ అనారోగ్య పరిణామం మూలాననే అనే మాట అక్షర సత్యం. ఒక విధంగా చెప్పాలంటే రీ సైక్లింగ్ చేయడం అంటే అదేమీ పెద్ద పని ఏమి కాదు. అసాధారణ బ్రహ్మవిద్య అంతకన్నా కాదు.ఒక ప్లాస్టిక్ వస్తువు ద్వారా వచ్చే వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి వేరే వస్తువుగా మనం వాడుకోవడమే. ముఖ్యంగా మన దేశం విషయానికి వస్తే 250 రీ సైక్లింగ్ కేంద్రాలు అవసరం కాగా ప్రస్తుతం దేశంలో దాదాపు 16 ప్లాంట్లు మాత్రమే ఉండటం అవి హైదరాబాద్, అహ్మదాబాద్,సూరత్, థానే, ముంబై, ఢిల్లీ, చండీగఢ్, ఇండోర్, విశాఖపట్నం,విజయవాడ తదితర నగరాల్లో మాత్రమే ఉండటం మన దేశానికి సంబంధించి ఒక తీవ్ర లోటుగానే చెప్పాలి. కాబట్టి దేశవ్యాప్తంగా మరికొన్ని పెద్ద, చిన్న నగరాలలో,మున్సిపాలిటీలలో సైతం రీ సైక్లింగ్ ప్లాంటులు ఏర్పాటుచేస్తే ఈ ప్లాస్టిక్ ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాల బెడదతొలగి యావత్ మానవాళి ఉన్నంతలో ఆరోగ్యకరమైన, సుఖప్రదమైన జీవితం గడి పేందుకు నూటికి నూరుపాళ్లు అవకాశం ఉంటుంది. ప్లాస్టిక్ భూతానికి సంకెళ్లు వేయాలంటే ముందు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు యావత్ దేశ ప్రజానీకంలో ఈ ప్లాస్టిక్ మహమ్మారికి పూర్తి స్థాయిలో గుడ్ బై చెప్పేలా ఒక యుద్ధప్రాతిపదికన చైతన్యం తీసుకురావాలి. ●

# ప్రజావాక్కు



## వేతన జీవులకు ఈ సారైనా ఊరట లభిస్తుందా!

ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను పార్లమెంటులో ఆర్థికమంత్రి ప్రవేశపెట్టబోతున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కల్పించే విషయాలను ఆర్థికమంత్రి ప్రకటిస్తారని ఈసారి కూడా కోటిఆశలతో ఎదురుచూస్తున్నారు.ప్రధానంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చి గతేడాది బడ్జెట్లో కొత్త పన్ను విధానంలో రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిటెక్షన్ను రూ.75,000కు కేంద్రం పెంచింది. ఈ మొత్తాన్ని మరింత పెంచుతారని వేతన జీవులు ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతం రూ.15లక్షలు పైబడి వార్షికాదాయం పొందుతున్న వారికి30శాతం పన్ను వర్తిస్తుంది. ఈ మొత్తాన్ని రూ.18లక్షలు,రూ.20 లక్షలు పైన సంపాదిస్తున్న వారికి మాత్రమే వర్తింప చేయాలని అలాగే పాత పన్ను విధానంలో ఉన్న ప్రస్తుత ట్యాక్స్ శ్లాబులను కూడా సవరిస్తారని వేతన జీవులు అంతా ఎదురు చూస్తున్నారు.

-దాసం, వెంకటరెడ్డి, బెంగుళూరు

## డిఎలను పెంచాలి

కేంద్ర బడ్జెట్ వచ్చేసింది. కేంద్ర పే కమిషన్ వచ్చేసింది. అని ఇంక పేపర్లలో, ఇంస్టాగ్రాములలో భారీగా పెరిగిన ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు అని భజనలే భజనలు. ఇంత హంగామావల్ల పెరిగింది చాలా చిన్న మొత్తాలు అయినా అదిఆసరాగా ధరలు విపరీతంగా పెరిగి మరలా డిఏఅనౌన్స్ చేసేనాటికి చక్కగా తగ్గి డిఏలను అతి తక్కువగా ఇవ్వడంవల్ల పెరిగిన ధరలతో సతమతమవుతుండగా పెరిగినధరలతో వ్యాపారవేత్తలుబస్తాలు నింపుకుంటున్నారు.వాజపాయి హయాంలో ధరలను చక్కగా అరికట్టి డిఏ ప్రస్తావనే లేని పరిస్థితులను పాలకులు గర్తించాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## అవినీతిని కట్టడి చేయాలి

భారత దేశంలో అవినీతి రూపుమాపటం కోసం ఏర్పడిన మొట్టమొదటి అవినీతి నిరోధకసంస్థ లోక్పాల్. రాష్ట్రాలలో లోకాయుక్త ఐదేండ్ల క్రితం ఇది తన కార్యకలపాలను ప్రారంభించింది. లోక్పాల్ గత ఐదేండ్లకు సంబంధించిన సమాచారం ఈవిషయాన్నివెల్లడిస్తున్నది.దీంతో లోక్పాల్, లోకాయుక్త పనితీరుపై అవినీతి అరికట్టడికి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

- సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

## ఆరోగ్యశ్రీ పై అశ్రద్ధ ఎందుకు?

పేదలకు ఉచితంగావైద్యం అందించేఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం అమలుచేయడం జరిగింది.ఇందులో ఎందరో సామాన్య ప్రజల పేద మధ్య తరగతి ప్రజలకు ఉపకారం లభించింది. కానీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యానికి కనుమరుగు కానుంది. బిల్లుల చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతుందనేసాకుతో ప్రయివేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సి నిలిపి వేయాలని నిర్ణయించారు. ఇది ముమ్మాటికీ శోచనీయం. పేదలకు కేవలం కార్డు ద్వారా అన్నీ రకాల వైద్యసేవలుఅందించారు.ఇన్స్యూరెన్స్ ఆరోగ్యశ్రీ ఉందంటే ప్రయివేటు ఆసుపత్రుల వారు చిన్న జబ్బులకు కూడా భారీ బిల్లులువేస్తున్నాయి.అటువంటి సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వంకూడావారువేస్తున్న బిల్లులను మళ్లీపరిశీలించాలి.ప్రభుత్వం తక్షణం వారికిచెల్లించాల్సిన బకాయిలుచెలించాలి. అలాగే ఇష్టానుసారంగా బిల్లులువేస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## వలసదారులపై ట్రంప్ ప్రభావం

అమెరికాలో ట్రంప్ ఆగమనంతో ఆయన అనుసరించే విధానాలపైన సర్వత్రా ఆసక్తి నెలకొంది. వలస జీవుల బతుకులు ఏ దారిలో ప్రయాణం చేస్తాయో ఏసరిహద్దులు కంచెలు తొడుక్కుంటాయో తెలియని పరిస్థితి. అధికారమే పరమావధిగా తన అనుచరులను వైట్హౌస్ మీదికి ఎగదోసిన ట్రంప్ అమెరికాను మళ్లీ గొప్పస్థాయిలో నిలబెడుతామని జాతీయవాదాన్ని రెచ్చగొట్టి అధికారం చేపట్టిన ట్రంప్ భారత్తో సంబంధాలు ఎలా నెరపుతారు అనేదివేచి చూడాల్సి ఉంది. మనదేశ రాజ్యాంగానికి మూలస్తంభంగా నిలిచిన ప్రాథమిక హక్కు లనుఅరువు ఇచ్చిన అమెరికాలో ముళ్ల కంచెలు మీదుగా పాలన సాగబోతోందని ట్రంప్ అడుగులు పడుతుందడమే విచారకరం.

-భారత అవినాష్, జనగామ

## స్టీలు ప్లాంటుకు పునాది

ఎన్నో త్యాగాల తరువాత విశాఖపట్నంలో స్టీలు ప్లాంటుకు పునాదిపడింది.మొదట్లో లాభాలబాటపట్టినా తరువాత నష్టాల బారినపడిన కారణంగా దాన్ని ప్రయివేటీకరణ చేయాలనే సంకల్పం కేంద్ర ప్రభుత్వానికి కలగగానే ఉద్యోగులు అనేక ఆందోళనలను చేయవలసి వచ్చింది. ఇప్పుడు నడుస్తున్న కూటమి ప్రభుత్వం కంకణంగట్టుకుని కేంద్రాన్ని ఒప్పించి 11,440 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త హంగులతో పునరుజ్జీవం చేయడానికి పూనుకోవడం ఉద్యోగులు ఆనందిస్తున్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# నదుల అనుసంధానమే నీటి సమస్యకు పరిష్కారం

ఎన్. సీతారామయ్య

ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణ అనే పేరును సార్థకం చేయడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. కరవు రక్కసి నుండి రైతులను కాపాడే రక్షణ కవచం నదుల అనుసంధానం. విలువైన గోదావరి నదీ జలాలు సముద్రం పాలవుతున్న పరిస్థితుల్లో నదుల అనుసంధానం ద్వారా కృష్ణాకు గోదావరి జలాలు మళ్లించి వృథా జలాలను సద్వినియోగం చేసేందుకు చేస్తున్నా కార్యక్రమం జలహారతి పేరిట భారీ నీటి పారుదల ప్రాజెక్టు ప్రారంభంలో గోదావరిలో ఉన్న నీటి లభ్యతను ఉపయోగించుకుని 300 టిఎంసిల నీటిని కృష్ణా నదికి తీసుకుని రావడం ద్వారా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇటు కోస్తా జిల్లాలు, అటు రాయలసీమకు పుష్కలంగా నీరు లభిస్తుంది. కృష్ణాలో 2000 టిఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఈ నీటిని వినియోగించుకుంటే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని భావించి గోదావరి నీటి మళ్లింపునకు ఉద్దేశించిన ఈ పథకానికి తెలుగుతల్లికి జలహారతి అని పేరు పెట్టారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టిసీను వద్ద ప్రాజెక్టు కట్టిగోదావరి నీటిని కృష్ణానదిలోరి మళ్లించే కార్యక్రమాన్ని అమలు చేశారు. దానివల్ల కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నీటి పారుదల సమస్యలు తీరాయి. అలాగే, ఇప్పుడు గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న కృతనిశ్చయంతో చంద్రబాబు ఈ భారీ ప్రాజెక్టు ప్రతిపాదన చేశారు. ఇది పూర్తి అయితే, రాయలసీమ జిల్లాలకేకాకుండా నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు పుష్కలంగా నీరు లభిస్తుంది. ఇప్పటికే మూడు వంతులు పైగా పూర్తి అయిన పోలవరం కాలువల ద్వారా ఉత్తరాంధ్రకు నీటిని మళ్లించవచ్చు. బనకచర్ల కర్నూలు జిల్లాలోనిది. ఇది బాగా వెనుకబడినప్రాంతం. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా బనకచర్లకు గోదావరి నీటిని మళ్లించవచ్చని, నిధులుంటే మూడేళ్ళలో దీనిని పూర్తి చేయవచ్చని పేర్కొంటున్నారు. అంతేకాక, ఈ ప్రాజెక్టు మూడు దశల్లో ఉంటుందనీ, దీని పరిధిలోకి వెలిగొండ ప్రాజెక్టు కూడా వస్తుందని చంద్రబాబు నాయుడు చెప్పారు.వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఇప్పటికి ఎన్నో దశాబ్దాల నుంచి పాలకులు ఊరిస్తున్నారు. అలాగే, కృష్ణా నది నుంచి రాయలసీమకు రావాల్సిన వాటా సక్రమంగా రావడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. బనకచర్లకు గోదావరి నీటిని తరలించినట్టయితే, రాయల సీమ కరవు శాశ్వతంగా తీరిపోతుందని భావిస్తున్నారు. బనకచర్ల ద్వారా రాయలసీమకు నీటిని మళ్లించడం బృహ త్తర కార్యక్రమం. పోలవరం ప్రాజెక్టుకు ఇటీవల భారీగా నిధులు కేటాయింపులు జరిగాయి. దాంతో ఆ ప్రాజెక్టు పనులు వేగాన్ని పుంజుకున్నాయి. ఆ ప్రాజెక్టు ద్వారా కోస్తా జిల్లాలకే కాకుండా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నీరు లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 80లక్షల మందికి




తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుందని, 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చునని, పరిశ్రమలకు దాదాపు 20టిఎంసిల నీటిని వినియోగించవచ్చని అంచనా. రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టును మూడు దశల్లో చేపట్టనున్నారు. మొదటి దశలో రూ.13,511 కోట్లతో 187 కిలోమీటర్ల మేర పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీలోకి ఎత్తిపోసి ఇందుకోసం కుడికాలువను 38,000 క్యూసెక్కుల స్థాయికి విస్తరించాలని, మార్గమధ్యంలో ఒక లిఫ్ట్‌ను ఏర్పాటు చేసి పదిసారంగాల ద్వారా రెండో దశలోరూ.28,360 కోట్ల అంచనా వ్యయంతో బొల్లా పల్లి రిజర్వాయరులోకి 150 టీఎంసీలు ఎత్తిపోయాలని, ఇందుకోసం కాలువను 24 వేల క్యూసెక్కుల సామర్థ్యంలో విస్తరించి ఆరు లిఫ్టులు ఏర్పాటు చేసి తరలించనున్నారు. మూడో దశలో రూ. 38,014 కోట్లతో బొల్లాపల్లి నుంచీ బనకచర్ల రెండు టీఎంసీల చొప్పున 300 టీఎంసీలు ఎత్తిపోసి మూడు లిఫ్టులతో 108.4 కిలోమీటర్ల మేర నీటిని తరలించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. కృష్ణా గోదావరి నదులు కలిస్తే తెలుగు రాష్ట్రాలకి కాదు పొరుగు రాష్ట్రాలకు సైతం సాగునీరు, మంచినీరు అందించే సామర్థ్యం మనకు దక్కుతుంది. అలా సాధిస్తే జలహారతి సార్థకం అవుతుంది. తెలుగు రాష్ట్రాలకు నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోగల శక్తి సామర్థ్యాలు కూడా ఉన్నాయి. ఇటీవల వరదల్లో ఎన్ని లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలైందో చూశాం. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి ప్రాజెక్టులకు మళ్లిస్తే కరవు పారిపోతుంది. మన వ్యవసాయిక దేశం దశాబ్దాలుగా కలలు కంటున్న నదుల అనుసంధానమనే ఆదర్శాన్ని నిజం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు. వర్షాధారంపై ఆధారపడి తల్లడిల్లుతున్న రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయానికి ఎంతో స్వాంతన ప్రసాదించగల నిర్ణాయక చొరవ ఇది. ఏటా వ్యవసాయ రంగాన్ని, అన్నదాతలను అనావృష్టి అతలాకుతలం చేస్తున్న దురవస్థ నుండి దూరం చేయాలంటే, ఆంధ్రప్రదేశను అభ్యుదయ పదంలో నడిపించాలి అంటే నదుల అనుసంధానం తప్ప మరో మార్గం లేదని గుర్తించిన సియం చంద్రబాబు అందుకు అనుగుణంగా అపర భగీరథుడు అవతారం ఎత్తారు. రాష్ట్రంలో వ్యవసాయమే జీవనాధారంగా 60 శాతం పైగా ఉన్న గ్రామీణ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే బృహత్తర లక్ష్యంతో అనుసంధానానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.. రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది ప్రతి ఎకరానికి నీటి భద్రత కల్పించి రైతుకి ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఆ లక్ష్య సాధన కోసం సంక్లిష్టమైన ఆర్థిక ఇబ్బందుల్లోనూ సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి భారీ సాగునీటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఈ భారీ నీటి ప్రాజెక్ట్ పూర్తి అయితే రైతుల జీవితాల్లో స్పష్టమైన మార్పు వస్తుంది. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృతస్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలు, పరిశ్రమలకు మేలు జరగనుంది. పంటల దిగుబడి, ఆదాయంలో వృద్ధితో పాటు, రైతులు ప్రకృతి ఆధారిత సమస్యలను అధిగమించగలసమర్థతను పొందుతారు. పర్యావరణంతో సమతుల్యంగా వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ ప్రాజెక్టుల పాత్ర అపారమని చెప్పుకొనే రోజు త్వరలోనే వస్తున్నది అని ఆశిద్దాం. ●

# సెంచరీ రాకెట్ ప్రయోగానికి అంతా సిద్ధం

**ఇస్రో నూతన ఛైర్మన్ నారాయణన్ షార్‌లో పర్యటన, నావిగేషన్ సేవల కోసం ఎన్‌విఎస్ 02 ఉపగ్రహం రోదసిలోకి**





శ్రీహరికోటలో సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై గగనానికి గురిపెట్టిన జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 రాకెట్, ఇస్రో కొత్త ఛైర్మన్ వి.నారాయణన్, అంతరిక్షంలోకి ఇస్రో ప్రవేశపెట్టనున్న నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 02


**శ్రీహరికోట (తడ),జనవరి 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అత్యంత ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగానికి సిద్ధమయింది. శ్రీహరికోట దీవిలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్ల సంఖ్య 100కు చేరనుంది. ఈ కీలక ప్రయోగం ఈ నెల 29న ఉదయం 6.23 గంటలకు జరగనుంది. జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15పేరుతో ఈ రాకెట్‌ను నిర్మించారు. భూ, జల, వాయు మార్గాలలో వాహన చోదకులకు ఉపయోగపడేందుకు నావిక్ రెండవ సిరీస్‌లో ఎన్‌విఎస్ 02 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. 2,250 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి జిపిఎస్ తరహా సేవలను మన దేశానికి అందించనుంది. కేవలం మన భూభాగంలోనే కాకుండా చుట్టుపక్కల 1500 కిలోమీటర్ల దూరం ఈ సేవలు అందుతాయి. భూమి నుంచి 170 కిలోమీటర్ల పెరిజి, 36,577 కిలోమీటర్ల అపోజిల జియో స్టేషనరి ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహం చేరి దేశానికి సేవలు అందిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

**17వ జిఎస్‌ఎల్‌వి ప్రయోగం:** భారత శాస్త్రవేత్తలు ప్రారంభంలో జిఎస్‌ఎల్‌వి తరహా రాకెట్ల నిర్మాణానికి ఎంతో కష్టపడ్డారు. ముఖ్యంగా ఈ రాకెట్‌లోని కీలక దశ క్రయోజనిక్‌పై అమెరికా, రష్యా వంటి దేశాలు ఆంక్షలు విధించాయి. అవాంతరాలను తట్టుకొని స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకొని ఇస్రో సొంతంగా జిఎస్‌ఎల్‌వి రాకెట్లను ప్రయోగిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ఈ సిరీస్‌లో 17వది. అభివృద్ధి చెందేటప్పుడు మూడు రాకెట్లు డి సిరీస్‌లో ప్రయోగించగా, 13వ నంబరును తప్పించి మరో 14 ఎఫ్ సిరీస్‌లో ప్రయోగించి ఉన్నారు. ప్రస్తుతం ఈ రాకెట్‌ను పూర్తి స్వదేశీసాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఈవిధంగా 8వసారి మన సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ ఎత్తు 50.9 మీటర్లు కాగా, 420.7 టన్నుల బరువు ఉంటుంది. మూడు దశలతో ఈ రాకెట్‌ను ఇస్రో రూపొందించింది.

**కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో...**ఇటీవల ఇస్రోకు నూతన ఛైర్మన్‌గా నియమితులైన వి.నారాయణన్ ఆధ్వర్యంలో జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 ప్రయోగం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక 100వ రాకెట్ ఆయనకు ఛైర్మన్‌గా తొలి రాకెట్ ప్రయోగం కావడం విశేషం. సోమవారం చెన్నై నుంచి శ్రీహరికోటకు చేరుకున్న వి.నారాయణన్ వివిధ అంతరిక్ష కేంద్రాల సందర్శనలు, గగన్‌యాన్ క్రూ మాడ్యూల్ పరిశీలన, భవిష్యత్ ప్రయోగాలపై సమీక్షలతో క్షణం తీరిక లేకుండా గడిపారు. అనంతరం మిషన్ రెడీనెస్ రివ్యూ, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాల్లో పాల్గొన్నారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్‌కు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్,ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు స్వాగతం పలికారు. మరో రెండురోజుల పాటు ఆయన ఇక్కడే ఉండి రాకెట్ ప్రయోగాన్ని మిషన్‌కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షిస్తారు. శ్రీహరికోట నుంచి వందవ ప్రయోగం జరుగుతున్న కారణంగా షార్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఆసక్తి నెలకొంది. 5దశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనలో ఇది ఒక కీలక ఘట్టంగా భావిస్తున్నారు. ఇటీవల రాకెట్ల ప్రయోగాలు వేగం పుంజుకున్నాయి. ఎన్నో విభిన్న తరహా రాకెట్లను ఇస్రో రూపొందించి షార్ నుంచి ప్రయోగిస్తున్నారు. 100వ రాకెట్ కూడా విజయవంతమయితే శ్రీహరికోటకు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు వస్తుందని నమ్ముతున్నారు. ఇప్పటివరకు జరిగిన 99 రాకెట్ ప్రయోగాల్లో ఏకంగా 89 ప్రయోగాలు విజయవంతం కావడం ఒక చరిత్ర. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలతో పాటు వివిధ ప్రైవేటుసంస్థలు,యూనివర్శిటీల విద్యార్థులు రూపొందించిన 592 ఉపగ్రహాలను ఇప్పటికి అంతరిక్షంలోకి అలవోకగా చేర్చి ఉన్నారు. ఇందులో 9రీఎంట్రీ ఉపగ్రహాలు కూడా ఉండటం ఒకవిశేషం. వీటిలో చంద్రయాన్-1, మంగళయాన్-1,చంద్రయాన్-2లతో ఒకే రాకెట్‌తో 104ఉపగ్రహాలను ప్రయోగించడంతో శ్రీహరికోట ప్రపంచప్రఖ్యాతిపొందింది. కమర్షియల్‌గా నుడాలర్లపంటపండిస్తోంది. 37దేశాలకు చెందిన 433విదేశీ ఉపగ్రహాలను పంపించి కమర్షియల్ లాభాల ఆర్జనకు షార్ పునాదిగా నిలిచింది.

# మహాకుంభమేళాలో ఇప్పటి వరకు 14 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు

**ప్రయాగ్‌రాజ్, జనవరి 27:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 14 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఈ నెల 26వ తేదీ వరకూ త్రివేణి సంగమంలో 13.21 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించింది. అందులో పది లక్షల మంది కల్పవాసీలు కూడా ఉన్నట్లు పేర్కొంది. ఇక సోమవారం ఉదయం 8 గంటల వరకూ దాదాపు 46.64 లక్షల మంది స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.



సంక్రాంతి రోజున ప్రారంభమైన మహా కుంభమేళా వచ్చే 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యుపి సర్కారు అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో కోట్లాది మందికి తగిన రీతిలో ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

**కుంభమేళాలో కేంద్రమంత్రి అమిత్‌షా పుణ్యస్నానం**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు భారీగా భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. కాగా, విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తుతున్నారు. ఈ నెల 29న మౌని అమావాస్య కావడంతో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు (అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వల్ల 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించిందని అంచనా. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడికల్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.



# 15 గ్యారెంటీలతో ఆప్ మేనిఫెస్టో

## డ్రైవర్ల కుమార్తెల పెళ్లికి రూ.లక్ష, ఉచిత ప్రయాణం

## నిరుద్యోగులు లేని రాజధానిగా ఢిల్లీ

## 60యేళ్లు నిండిన వారికి ఉచిత వైద్యం

**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టోను ప్రకటించింది. విద్యార్థులు, మహిళల ప్రయోజనాలే లక్ష్యంగా ఆప్ హామీల వర్షం కురిపించింది. పార్టీ జాతీయ కన్వీనర్ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీనిని విడుదల చేశారు. ఉద్యోగాల కల్పన, మహిళా సమ్మాన్ యోజన, సంజీవని పథకం సహా తదితర హామీలు ఇందులో ఉన్నాయి. వృద్ధులకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలను కల్పిస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. వీటితోపాటు పలు సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు. మొత్తం 15 గ్యారెంటీలతో మేనిఫెస్టోను విడుదల చేశారు. ఐదేళ్లలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని అన్నారు.

**ఇవీ ఆప్ గ్యారెంటీలు..** 1.నిరుద్యోగులకు లేని రాజధానిగా ఢిల్లీని మార్చడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగాల కల్పన. 2.మహిళా సమ్మాన్ యోజన పథకం కింద అర్హులైనమహిళలకు నెలకు రూ. 2,100. 3. సంజీవని పథకం కింద.. 60 యేళ్లు నిండిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ఉచిత వైద్యం, నీటి సరఫరా బిల్లులు మాఫీ. 4. 24 గంటల నీటి సరఫరా, యూరప్‌లో మాదిరిగా రోడ్ల నిర్మాణం, యమునా నది శుభ్రం చేయడం. 5. డా. అంబేద్కర్ స్కాలర్‌షిప్ స్కీమ్, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు ఢిల్లీ మెట్రో ప్రయాణంలో 50 శాతం రాయితీ. 6. పూజారులు, గ్రంథీలు ఒక్కొక్కరికి రూ. 18 వేలు, కౌలుదారులకు ఉచిత కరెంటుతోపాటు ఉచిత నీటి సౌకర్యం, మురుగు నీటి వ్యవస్థను పరిష్కరించడం, రేషన్‌కార్డులు మంజూరు చేయడం. 7. ఆటో, టాక్సీ, ఇ-రిక్షా డ్రైవర్ల కుమార్తెల వివాహాలకు రూ. లక్ష అందజేత, వారి పిల్లలకు ఉచిత కోచింగ్, జీవిత బీమా. 8. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యుఎ) లకు ప్రైవేటు గార్డులను ఆప్ అందించనుంది.

## వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఆమోదం

# 29న ఓటింగ్.. 31న లోకసభకు తుది నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 27:** వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపిలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదం లభించగా విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. వీటిపై ప్రతిపక్ష ఎంపిలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పనిచేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జెపిసి సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం.





# ముడా స్కాంలో ఇడి దూకుడు..

## సిఎం సిద్ధ రామయ్య భార్యకు, మరో మంత్రికి నోటీసులు

**బెంగళూరు, జనవరి 27:**మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కామ్‌లో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య కుటుంబ సభ్యులు కూడా ఇరుక్కునేలా కనిపిస్తోంది.

ఈ కేసులో తాజాగా సిద్ధరామయ్య భార్య పార్వతి, కర్ణాటక మంత్రి బైరాతి సురేష్‌లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇడి గతేడాది అక్టోబర్‌లో దర్యాప్తు ప్రారంభించింది. ముడా భూముల కేటాయింపు అక్రమాల్లో మనీ లాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో సిద్ధరామయ్యతో పాటు ఆయన భార్య పార్వతి, ఆమె సోదరుడు బిఎం మల్లికార్జున స్వామి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇడి ఇదివరకే సిఎం సిద్ధరామయ్యకు నోటీసులు జారీ చేయడమే కాకుండా ఆయన సన్నిహితుల ఇళ్లలో సోదాలు కూడా నిర్వహించింది. ఈ కేసులో ఇడి గతంలో లోకాయుక్తకు లేఖ రాయడం వివాదాస్పదమైంది. ముడాకు చెందిన రూ.700 కోట్ల భూమిని అక్రమంగా డీ నోటిఫై చేశారని ఆరోపించింది. ఇందులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించింది.

దీనిపై సిఎం సిద్ధరామయ్య మండిపడ్డారు. ఇడి రాజకీయ దురుద్దేశాలతో తన పరిధి దాటి వ్యవహరిస్తోందని మండిప డ్డారు. ముడా స్కాం వ్యవహారంపై డిప్యూటీ సిఎం డికె శివకుమార్ కూడా స్పందించారు. ఒకే కేసులో లోకాయుక్త, సిబిఐ ఎలా విచారిస్తాయని ప్రశ్నించారు. దీని వెనుక కేంద్రం రాజకీయ దురుద్దేశం ఉందని ఆరోపించారు. ఏ కేసులోనూ రెండు దర్యాప్తు సంస్థలు అవినీతి అంశంపై విచారించకూడదని ఆయన తెలిపారు.

# మారాల్సింది సమాజమే.. ఏమీ చేయలేం!

## గృహహింస చట్ట సవరణ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 27:** వరకట్నం, గృహహింస చట్టాల్లో సంస్కరణలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమాజమే మారాలని.. అందులో ఏమీ చేయలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న వరకట్న, గృహహింస చట్టాలు దుర్వినియోగమవుతున్నాయని వాటిని సంస్కరించాలని పిటిషన్‌లో కోరారు. చట్టాలను సమీక్షించేందుకు ఓ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బెంగళూరులో ఓ టెకీ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. చట్టబద్ధంగానే తన భార్య వేధింపులకు గురి చేస్తుందంటూ చట్టంలోని లొసుగులను బయటపెట్టాడు. టెకీ ఆత్మహత్య తర్వాత వరకట్నం, గృహహింస చట్టాల దుర్వినియోగంపై పెద్ద ఎత్తున చర్చ ప్రారం భమైంది. ఈ క్రమంలోనే చట్టంలో సంస్కరణ తీసుకురావాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. న్యాయవాది విశాల్ తివారీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను సమీక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయనిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రలతో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. సమాజమే మారాలని.. ఇందులో కోర్టులు ఏం చేయలేమని బెంచ్ స్పష్టం చేసింది. వివాహ నమోదు సమయంలో ఇచ్చిన కానుకలను సైతం నమోదుచేయాలని తివారీ డిమాండ్ చేశారు. దాంతోపాటు ఐపిసి సెక్షన్498ఏకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను అమలు చేయాలని కోరారు. చట్టాల్లో సం స్కరణలు తీసుకురావడం ద్వారా అమాయక వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చని, చట్ట ఉద్దేశం సైతం నెరవేరుతుందని పిటిషనర్ పేర్కొన్నారు.



## అంతరిక్షంలో తాను గుర్తించిన గ్రహశకలానికి

# పేరు పెట్టే అవకాశాన్ని దక్కించుకున్న భారత విద్యార్థి

**న్యూఢిల్లీ, జనవరి 27:**ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన విద్యార్థి దక్ష్ మాలిక్ (14)కు అరుదైన ఘనతను సాధించాడు. తాను కనుగొన్న గ్రహశకలానికి తనే పేరు పెట్టే అవకాశాన్ని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ అతడికి ఇచ్చింది. నాసాతో భాగస్వామి అయిన ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డిస్కవరీ ప్రాజెక్ట్ కింద దక్ష్ తన ఇద్దరు స్నేహితులకు 2023లో దక్ష్ మాలిక్ తన స్నేహితులతో కలిసి ఓ గ్రహశకలాన్ని గుర్తించాడు. ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డిస్కవరీ ప్రాజెక్ట్ కింద దక్ష్ తన ఇద్దరు స్నేహితులకు 2022లో గ్రహశకలాన్ని కనుగొనేందుకు అవకాశం లభించింది. వారి స్కూల్‌కు చెందిన ఆస్ట్రోనమీ క్లబ్ నాసా ఆధ్వర్యంలోని ఇంటర్నేషనల్ ఆస్ట్రోనమికల్ సెర్చ్ కొలా బరేషన్‌కు మెయిల్ పంపడంతో వారికి ఈ అవ కాశం లభించింది. దీంతో ఏడాదిన్నరపాటు అంతరిక్షాన్ని శోధించి 2023లో ఈ గ్రహశకలాన్ని కనుగొన్నారు. నాటి నుంచి దాని పేరు 2023 ఒజి 40గా కొనసాగుతోంది. ప్రస్తుతం దానికి శాశ్వత పేరును పెట్టే అవకాశాన్ని నాసా కల్పించింది. దీనిపై దక్ష్ మాలిక్ స్పందిస్తూ చిన్ననాటి నుంచి తనకు అంతరిక్షం గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ఉండేదన్నారు. గ్రహాలు, సౌరవ్యవస్థకు సంబంధించిన నేషనల్ జియోగ్రాఫిక్ డాక్యుమెంటరీలు తరచూ చూసేవాడినని పేర్కొన్నారు. తాను ఎన్నాళ్లగానో కన్నకల ఇప్పుడు సాకారం అయిందని ఆనందం వ్యక్తం చేశాడు. దీన్ని కనుగొనడానికి పనిచేస్తున్న క్రమంలో తాను నాసాలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలా ఊహించుకునేవాడినని తెలిపాడు. ప్రస్తుతం తమ మనసులో డిస్ట్రాయర్ ఆఫ్ ది వరల్డ్, కౌంట్‌డౌన్ వంటి పేరు ఉన్నాయని తెలిపాడు.




# అక్రమ వలసదారులు వేగంగా బయటకు

## గురుద్వారాల్లో చేపడుతున్న తనిఖీలు

**వాషింగ్టన్, జనవరి 27:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అక్రమ వలసదారుల్ని గుర్తించే క్రమంలో గురుద్వారాలను వదలడంలేదు. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీకి చెందిన అధికారులు న్యూయార్క్, న్యూజెర్సీల్లోని ఈ ప్రార్థనా మందిరాల్లోనూ తనిఖీలు చేయడంపై సిక్కు సంస్థలు మండిపడుతున్నాయి. గురుద్వారాల పవిత్రతకు ఈ చర్య ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేర్పాటువాదులు, అధికారిక పత్రాలు లేని వలసదారులు వీటిని ఉపయోగించుకోవచ్చంటూ అమెరికా స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకు వందలమంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ తాను ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు అని ఇదివరకు వైట్ హౌస్ వెల్లడించింది. మరోవైపు, అక్రమవల సలకు తాము వ్యతిరేకమని, ఎందుకంటే అది పలు రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది. అయితే వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికా, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసు కువచ్చే వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. సంబంధిత డాక్యుమెంట్లను తమతో పంచుకుంటే వాటిని పరిశీలించి స్వదేశానికి తీసుకువస్తామని పేర్కొంది.





# ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి..

**డెహ్రాడూన్, జనవరి 27:** బిజెపి పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి వచ్చింది. దానిలోని విధివిధానాలకు సంబంధించిన పోర్టల్‌ను ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఆవిష్కరించారు. ఉమ్మడి పౌరస్మృతి ద్వారా పౌరులందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. ఈ రోజు ఉత్తరాఖండ్‌కే కాకుండా యావత్ దేశానికి చారిత్రాత్మకమైన రోజని దేశంలో యూసిసిని అమలుచేసిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అమలుతో నిజమైన మహిళా సాధికారత కనిపిస్తుందని పేర్కొన్నారు. వారి హక్కులను కాలరాసే బాల్య వివాహాలు, ట్రిపుల్ తలాక్, విడాకులు, ఆస్తుల వారసత్వం, బహుభార్యత్వం వంటి దురాచారాలను పూర్తిగా రూపుమాపడానికి యుసిసి తోడ్పడుతుందని దామి తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి ఏ మతానికి, వర్గానికి వ్యతిరేకం కాదనే విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నట్లు వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 కింద పేర్కొన్న పలుషెడ్యూల్డ్ తెగలను దీనినుంచి దూరంగా ఉంచామని, తద్వారా ఆ తెగలు వారి హక్కులను పరిరక్షించుకోవచ్చని అన్నారు. యూసిసిలోని కీలక అంశాలు: వివాహం, విడాకులు, ఆస్తుల వారసత్వం, ఆస్తి వీలునామాల రూపకల్పన వంటి అంశాల్లో లింగసమానత్వాన్ని సాధించేలా ఉంటుంది. మతాలతో సంబంధం లేకుండా ఉత్తరాఖండ్‌లో లింగ సమానత్వాన్ని సాధించేందుకు దోహదం చేయనుంది. సహ జీవన సంబంధాలను క్రమబద్ధీకరించే నిబంధనను యూసిసిలో పొందుపరిచారు. సహజీవనం చేస్తున్నవారు ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం తరఫున ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసారు. సైనికులు, వాయుసేనలో పనిచేస్తున్నవారు, యుద్ధంలో నిమగ్నమై ఉన్నవారు, నౌకాదళంలో ఉన్నవారికోసం ప్రివిలేజ్డ్ విల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. వారు అత్యవసర పరిస్థితుల్లో ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని వీలునామాను వేగంగా, సులభంగా తయారు చేయించవచ్చు. అన్ని మతాలకు చెందిన స్త్రీ, పురుషులకు కనీస వివాహ వయస్సు ఒకేలా ఉంటుంది. అన్ని మతాల్లో బహుభార్యత్వాన్ని నిషేధించారు. హలాల్ విధానంపై నిషేధం విధించారు.



# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబంపై యూనస్ సర్కార్ చర్యలు..

**ఢాకా, జనవరి 27:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టేందుకు అక్కడి ప్రభుత్వం వెనుకాడటంలేదు. ఇప్పటికే పలు కేసుల్లో ఆమె కుటుంబసభ్యుల పేర్లను చేర్చిన యూనస్ సర్కార్ తాజాగా ఆమె కుమార్తె సైమా వాజెద్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ పదవి నుంచి తప్పించేలా పావులు కదుపుతోంది. ప్రస్తుతం సైమా డబ్ల్యుహెచ్‌వో ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్నారు. వృత్తిరీత్యా సైకాలజిస్ట్ అయిన సైమా నాడీ సంబంధ రుగ్మతలపై పనిచేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఆమెను ప్రాంతీయ డైరెక్టర్‌గా ఎంపిక చేసింది. దీంతో 2024 జనవరిలో ఆమె బాధ్యతలు చేపట్టారు. బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చెందిన యాంటీ కరెప్షన్ కమిషన్ సంస్థ తన దర్యాప్తులో సైమాపై పలు ఆరోపణలు చేసింది. ఇకచర్యలు తీసుకోవడానికి వీలుగా ఆ సంస్థ పావులు కదుపుతోంది. ఆమెను డబ్ల్యుహెచ్‌వో పదవి నుంచి తప్పించేందుకు ఎసిసి ఇప్పటికే పలు చర్యలు తీసుకొంది. ఇందులో భాగంగా ఎసిసి దేశంలోని వైద్య, విదేశాంగశాఖలకు లేఖలు పంపేందుకు అంతా సిద్ధం చేశాం అని ఓ అధికారి పేర్కొన్నారు. మరోవైపు షేక్ హసీనాను అరెస్టు చేయడానికి కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అవసరమయితే అంతర్జాతీయ మద్దతు కూడగడతామని వెల్లడించింది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ ఇప్పటికే అరెస్టు వారెంట్లు జారీ చేసింది. ఇక ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ న్యూఢిల్లీకి పలు మార్లు లేఖలు రాసింది. హసీనా ప్రభుత్వం అనంతరం అధికారం చేపట్టిన మహ్మద్ యూనస్ హయాంలో భారత్‌తో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతేకాదు పాక్‌తో ఢాకా అంటకాగుతోందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

## నాగోబా జాతరకు సకల ఏర్పాట్లు

### గిరిజనులు పూజావిధానం గొప్పది

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ఆదిమ గిరిజనుల ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నాగోబా జాతర ఉత్సవాలకు ప్రారంభ సూచకంగా నిర్వహించే మహాపూజను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. నాగోబా జాతరను పురస్కరించుకుని గిరిజనులు అత్యంత నిష్ఠతో ఆచరించే పూజా విధానం గొప్పదని మంత్రి అన్నారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు 8 రోజుల పాటు ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ లో నిర్వహించే ఆదివాసీల నాగోబా జాతర దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతర కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చిపెట్టిందని మంత్రి సురేఖ అన్నారు. దేశంలోని వేర్వేరు రాష్ట్రాల నుంచి జాతరకు తరలి వచ్చే గిరిజన భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. నాగోబా దయతో రాష్ట్రం పాడిపంటలతో వర్ధిల్లాలని, సదా శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

## గద్దర్‌ను గతంలో కెసిఆర్ అవమానించారు

## ఇప్పుడు బండి సంజయ్ కూడా..

### బిఆర్ఎస్, బిజెపి భావజాలం ఒక్కటే: ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్



సోమవారం సిఎల్పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** గద్దర్‌ను ప్రగతి భవన్ దగ్గర ఎండలో కూర్చోబెట్టి కెసిఆర్ అవమానించారు, ఇప్పుడు బండి సంజయ్ అదే ధోరణితో మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి భావ జాలం ఒక్కటే, ఆ రెండు పార్టీలు అంతర్గత ఒప్పందంతో పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. గద్దర్‌ను కేంద్రమంత్రి బండి సంజయ్ అవమానించారు. గద్దర్ తెలంగాణ వాది. తన ఆట, పాటతో తెలం గాణ ఉద్యమంలో ఎంతోమందిని చైతన్యపర్చారు. గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వొద్దని అనడం సరైనది కాదని ఆయన అన్నారు. ఈటల రాజేందర్ కూడా వామపక్ష భావజాలం నుంచి వచ్చిన నాయకుడే, ఆయన బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి అనర్హుడా? అని ప్రశ్నించారు. వామపక్ష భావజాలం ఉన్న నాయకులను బిజెపిలో చేర్చుకొని ఎంపిలు, ఎమ్మెల్యేలు చేయ లేదా? అని నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా 600 గ్రామాల్లో నాలుగు సంక్షేమ పథకాల అమలు విజయవంతంగా ప్రారంభమైందని ఆయన ప్రకటించారు. పదేళ్లు కళ్లు కాయలు కాచేలా జనం రేషన్‌కార్డుల కోసం ఎదురుచూశారని, వారి కళ్లలో రేషన్‌కార్డులు వస్తున్నాయని ఆనందభాష్పాలు తిరుగుతున్నాయని అన్నా రు. అసహనంలో బిఆర్ ఎస్ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

## అసెంబ్లీలో రిజర్వేషన్లపై చట్టం చేశాకే ఎన్నికలకు వెళ్లాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసి, సుప్రీంకోర్టు అనుమతితో ఎన్నికలకు పోవాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. అందుకు వెంటనే అసెంబ్లీ సమావేశాలు నిర్వ హించాలన్నారు. సోమవారం నగరంలో మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘం ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధన కోసం జరిగే ఉద్యమానికి అన్ని పార్టీలు కలిసికట్టుగా రావాలని పిలుపు నిచ్చారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమం వచ్చినప్పడే బీసీల బతుకులు మారుతాయని వెల్లడించారు.

## బిజెపి పాట పాడితే, జైకొడితే పద్మ అవార్డులా?!

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** బిజెపి పాట పాడిన వారికి, బిజెపికి జై కొడితేనే పద్మ అవార్డులు ఇస్తారా?అని కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మీరు క్యాబినెట్ మినిస్టర్ వా..కార్పొరేటర్ వా? అని నిలదీశారు. బిజెపి భావజాలం ఉన్నవారికి పద్మ అవార్డులు ఇస్తామనడం తగదని అన్నారు. రాష్ట్రపతిని, ప్రధాన మంత్రి పదవులను చిన్నతనం చేసినట్టుగా ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా ఒక భావజాలం కోసం పనిచేసిన వారే అని ఆయన అన్నారు. గద్దర్ కూడా గతంలో వెనుకబడిన వర్గాల కోసం ఉద్యమం చేసినవారేఅని సూత్రీకరించారు. పరేడ్ గ్రౌండ్లో మోడీ మీటింగ్ కూడా గద్దర్ వచ్చింది మీరు మర్చిపోయారా అని ఆయన అన్నారు. బండి సంజయ్ మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి అని చెప్పారు. నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన అవార్డులు మీ వ్యాఖ్యల వల్ల మీ ప్రభుత్వాన్ని కించపరిచేలా ఉన్నాయని అన్నారు.

## వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా

### పర్యవేక్షణకు నోడల్ అధికారుల నియామకం

### ఎస్పీడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రానున్న వేసవి కాలంలో పెరిగే డిమాండుకు తగినట్లుగా కరెంటును సరఫరా చేసేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో (ఎస్పీడీసీఎల్) చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వేసవి కాల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనులు సకాలంలో పూర్తి చేయడంతో పాటు, సమ్మర్ లో వివిధ జిల్లాల పరిధిలో జరిగే విద్యుత్ సరఫరా తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ ఆదేశాలు జారీ చేశారు. ఇందుకుగాను ఈ పర్యవేక్షణ నిమిత్తం పలువురు అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తున్నట్లు తెలిపారు. సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ డా. యెన్ నరసింహులును నాగర్ కర్నూల్ జిల్లాకు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ నంద కుమార్ సంగారెడ్డికి, డైరెక్టర్ కమర్షియల్ కే సాయి బాబా సిద్దిపేట్‌కు, చీఫ్ ఇంజినీర్లు పి బిక్షపతి నల్గొండ, పి ఆనంద్ వికారాబాద్, కే భాస్కర్ గద్వాల్‌కు, రంగనాథ్ రాయ్ వనపర్తికి, ప్రభాకర్ నారాయణ్‌పేట్, చక్రపాణి హైదరాబాద్ జిల్లాకు, నరసింహా స్వామి మహబూబ్‌నగర్‌కు, పాండ్య రంగారెడ్డికి, బాల స్వామి మెదక్‌కు, కామేష్ మల్కాజిగిరికి, ఎస్ఈలు ప్రతిమా షోమ్ భువనగిరికి, బి రవి సూర్యపేట్ జిల్లాలకు నోడెల్ అధికారులుగా నియమించినట్లు వివరించారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో, గ్రేటర్ హైదరాబాద్ నగరానికే పరిమితమైన టోల్ ఫ్రీ నెంబర్ 1912 ను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం గాని, ఏదైనా విద్యుత్ అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు సంప్రదించాలని సూచించారు. కాగా, గతంలో ఎన్నడూ లేనంతగా ఈ నెలలో రాష్ట్ర విద్యుత్ డిమాండ్ దాదాపు 14850 మెగావాట్లకు, దక్షిణ డిస్కం లో 9500 మెగావాట్లకు చేరిందని తెఇపారు. ఈ ఒరవడిని చూస్తుంటే యాసంగి సీజన్ పీక్ స్థాయికి చేరే నాటికి రికార్డు స్థాయిలో పెరిగే అవకాశం వుందని పేర్కొన్నారు. యాసంగి సీజన్ మరియు వేసవి డిమాండ్‌లు గతంతో పోల్చుకుంటే మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నామని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ అధికారులు సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని సిఎండి ఫరూఖీ సూచించారు.

# జపాన్‌లోని ప్రిఫెక్చర్‌తో ద్వైపాక్షిక సంబంధాలకు సిద్ధం

### మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** జపాన్‌లోని అయిచి రాష్ట్రం (ప్రిఫెక్చర్)తో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు తెలంగాణ ఆహ్వానం పలుకుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సోమవారం జపాన్‌లోని అయిచి ప్రిఫెక్షర్ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాలు వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని శ్రీధర్‌బాబు సూచించారు. అయిచీ రాష్ట్రం టయోటా కార్ల పరిశ్రమతో పాటు, ఏరోస్పేస్, ఆటోమొబైల్, రోబోటిక్స్, యంత్ర పరికరాల తయారీలో అగ్రగామిగా ఉంది. ఇటీవలే ఆ రాష్ట్రం స్టేషన్ ఏఐ పేరుతో జపాన్‌లోనే అతిపెద్ద అంకుర సంస్థల ఇన్‌క్యుబేషన్ కేంద్రాన్ని ప్రారంభించింది. తెలంగాణా రాష్ట్రంలోని టి హబ్ కూడా అంకుర సంస్థల ప్రోత్సాహంలో దేశంలో ప్రముఖంగా నిలుస్తోందని శ్రీధర్‌బాబు తెలిపారు. అయిచి అసెంబ్లీ సభ్యుడు, ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన హిరోహిటో కొండో 2026లో తమ రాష్ట్రంలో జరిగే 20వ ఏషియా క్రీడలకు మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు. అక్కడి గిబ్లి యానిమేషన్ పార్క్ ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆహ్వానిస్తోందని కొండో మంత్రి దృష్టికి తెచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలతో ఇరు ప్రాంతాలు ప్రయోజనం పొందేలా సహకారం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో ఇండోబాక్స్ ఇండియా ఎండి దైసుకే టాంజీ, షిన్యా సుకాడా, నాచారంలోని సపల ఆర్గానిక్స్ సిఇఒ పైడి ఎల్లారెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డా. వి. నర్సింహాచార్యులు, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టిజిఐఐసి ఎండి డా. విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సోమవారం సచివాలయంలో జపాన్‌లోని అయిచి ప్రిఫెక్చర్ ప్రతినిధులతో భేటీ అవుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

# ఆర్టీసిని రక్షించాలి.. విలీనంపై స్పష్టత ఇవ్వాలి

### టిజిఎస్ఆర్‌టిసి ఇడికి సమ్మె నోటీసు ఇచ్చిన ఉద్యోగ సంఘాల జెఎసి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్‌టీసీ పరిరక్షణతోపాటు ప్రభుత్వ హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్‌టీసీ జేఏసీ సోమవారం టీజీఎస్ఆర్‌టీసీ ఈడీకి సమ్మె నోటీస్ ఇచ్చింది. ఆర్‌టీసీ పరిరక్షణ కోసం సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా, కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్ సుద్దాల సురేష్, కోకన్వీనర్ బి యాదగిరి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న .. ఆర్‌టీసీ ఉద్యోగులకు ఇచ్చిన ప్రధాన హామీలైన ప్రభుత్వంలో ఆర్‌టీసీ ఉద్యోగుల విలీనం, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షల ఎత్తివేత, 2021 నుంచి వేతన సవరణతోపాటు.. అతి ముఖ్యమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడేమో అంగట్లో సరుకుల్లాగ రోజుకొక డిపో చొప్పున ప్రవేటు ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో కార్పొరేట్ సంస్థలైన జేబీఎం, ఒలెక్ట్రాలకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. ఎలక్ట్రిక్ బస్సులకి ఈ ప్రభుత్వం ఒక్క పైసా పెట్టుబడి పెట్టలేదని.. ఆర్‌టీసీ సంస్థ కొనలేదని అలాంటప్పుడు ఈ బస్సులను హంగులు ఆర్భాటలతో ప్రారంభించే హక్కు ప్రభుత్వానికి, ప్రభుత్వ మంత్రులకి ఎక్కడిదని జేఏసీ నాయకులు ప్రశ్నించారు. ఈ ప్రవేటు బస్సులను ప్రభుత్వ బస్సులుగా ప్రజలను, తెలంగాణ సమాజాన్ని నమ్మించాడానికి చేస్తున్న చర్యగా జేఏసీ భావిస్తోందని విమర్శించారు. ఈ బస్సుల వలన ఆర్‌టీసీ సంస్థలో వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒక బస్సుకు 5 మంది చొప్పున బడుగు, బలహీన వర్గాల వారు.. ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయి పూర్తిగా ప్రవేటు వ్యక్తుల చేతిలోకి సంస్థ నెట్టి వేయబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత యూపిఏ ప్రభుత్వం జేఎన్ఎన్‌యూఆర్ఎం బస్సులను ఆర్‌టీసీకి కొనిచ్చిన మాదిరిగానే .. ఈ ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీకి కొనిచ్చారని విమర్శించిన నేతలు.. ప్రజా రవాణాను కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమ కార్యచరణలు చేపట్టి ప్రభుత్వానికి, ఆర్‌టీసీ యాజమాన్యానికి మెమోరాండంలను సమర్పించినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో.. తప్పనిసరి పరిస్థితుల్లో సంస్థని రక్షించుకోవడానికి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకై మెజారిటీ ఉద్యోగుల అభిప్రాయం మేరకు విధిలేని పరిస్థితిలో సమ్మెబాట పట్టాల్సి వచ్చిందన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా నిర్లక్ష్యం

### తడిబట్టలతో హరీశ్‌రావు వస్తానంటే కురుమూర్తి గుడికి రావడానికి నేను సిద్ధం

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



సోమవారం సిఎల్‌పిలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాను బిఆర్ఎస్ పాలకులు పూర్తిగా నిర్లక్ష్యంగా చేశారని, కెసిఆర్ కుటుంబమే జిల్లా అభివృద్ధికి అడ్డుపడిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సిఎల్‌పిలో దేవరకద్ర ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ హరీశ్‌రావు పాలమూరు జిల్లాపైన పచ్చిఅబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తానని కేసీఆర్ గతంలో చెప్పా రని గుర్తించారు. కాళేశ్వరంపైన ప్రత్యేకశ్రద్ధ చూపించి పూర్తి చేసిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డిని గాలికి వదిలేశాడని విమర్శించారు. పాలమూరును పచ్చగా చేస్తే జిల్లాలోని 12 సీట్లలో బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయింది? అని నిలదీశారు. కాంగ్రెస్ హయాంలో మొదలు పెట్టిన కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్‌లను ఉద్దేశ పూర్వకంగానే పూర్తి చేయలేదని దుయ్య బట్టారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు రూ. 28 వేల కోట్లు ఖర్చు పెట్టామని చెపుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 28 ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డిని మా ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామి ఇచ్చారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఐదుసార్లు సమీక్ష చేశారని గుర్తుచేసుకున్నారు. 2017లో కొయిల్ సాగర్‌కు హరీశ్‌రావు వచ్చి 50 వేల ఎకరాలకు అదనంగా నీళ్లు ఇస్తామని చెప్పారని, ఇప్పటి వరకు ఒక్క ఎకరానికి కూడా అదనంగా నీళ్లు ఇవ్వలేదని అన్నారు. ఒక్క ఎకరానికి నీరు ఇచ్చా మని దమ్ముంటే హరీశ్‌రావు తడిబట్టలతో కురు మూర్తి టెంపుల్‌కు రావాలని సవాల్ చేశారు. రేపే తాను, తమ ఎమ్మెల్యేలు కురుమూర్తికి వచ్చి ప్రమాణం చేస్తామని అన్నారు. పాలమూరు జిల్లాకు తీరని అన్యాయం చేసింది హరీశ్‌రావే చేశారు. కేసీఆర్ కు పాలమూరు జిల్లా ప్రజలు రాజకీయ బిక్ష పెడితే మోసం చేశాడని దుయ్యబట్టారు. కేటీఆర్‌కు ఎర్రగడ్డ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించాలని ఆరోగ్య శాఖ మంత్రిని కోరుతున్నామని అన్నారు.

**నా వ్యాఖ్యలు పింక్ మీడియా వక్రీకరించింది : ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి**

సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. 10 యేళ్ల బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇష్టానుసారంగా దోచిపెట్టారని దుయ్యబట్టారు. ముఖ్యకార్యకర్తలు, గ్రామ పెద్దలు కలిసి అర్హుల జాబితా తయారుచేయాలని తాను మాట్లాడానని, ఆ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, నా వ్యాఖ్యలను పింక్ మీడియా వక్రీకరించిందన్నారు.

## కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### తమిళనాడు రాష్ట్ర కోఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తమిళనాడు రాష్ట్ర కో ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంబంధాలు, ఫెడరల్ స్ఫూర్తి అనే విషయాలపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, అయితే సబ్ కా శ్వాస్. సబ్ కా వికాస్ నినాదంతో ఆత్మనిర్భర్ భారత్ వైపు అడుగులు వేస్తూ వికసిత్ భారత్ టార్గెట్‌గా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత పదిన్నర సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చర్యలు, రైతుల సంక్షేమం, యువత, మహిళల సంక్షేమం కోసం ప్రాధాన్యతనిస్తూ మోడీ ప్రభుత్వం పాలన అందిస్తున్నదని, గతంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ని అనేక రకాలుగా అవమానించి, రాజ్యాంగాన్ని అవమానపరిచిందన్నారు. అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించిందన్నారు. సంవిధాన్ బచావో యాత్ర పేరుతో రాజకీయ క్రీడకు తెరలేపి, సమాజంలో అనేక బేధాభిప్రాయాలు సృష్టించేలా ఓటుబ్యాంకు రాజకీయాలకు శ్రీకారం చుట్టిందన్నారు. పిఎంఏవై కింద దేశ వ్యాప్తంగా దాదాపు 4 కోట్లకు పైగా ఇండ్లను నిర్మించి ఇచ్చి గృహనిర్మాణానికి ప్రాధాన్యమిచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిదే అన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీయే వ్యవహరిస్తున్నదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ సంబంధాల నిర్వహణపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కర్నాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వంలో వాల్మీకి స్కామ్‌లో రూ.90 కోట్ల అవినీతి జరిగిందన్నారు.

## ఉపాధి హామీ కూలీల ఖాతాల్లోకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

### ప్రభుత్వానికి మంత్రి సీతక్క ధన్యవాదాలు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ఉపాధి హామీ కూలీల ఖాతాల్లోకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యారు. చరిత్రలో ప్రపథమంగా, దేశానికే ఆదర్శంగా ఏ ఆస్థి లేని కూలీలకు భరోసాగా తెలంగాణ సర్కార్ ఈ నిధులను విడుదల చేసింది. రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దన్నగా ప్రభుత్వం ఉందన్నారు. సోమవారం నేడు 18,180 కూలీలకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క దన్యవాదాలు తెలిపారు. జ్యాతరమ్మ జాతర కూలీ జనం జాతార అంటూ ఉపాధి కూలీల సంబురాలు చేసుకుంటున్నారని మంత్రి సీతక్క అన్నారు.

### పిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

## గృహనిర్మాణం కోసం ఎన్ని నిధులు వచ్చాయో మంత్రి సంజయ్ రామునిపై ఒట్టేసి చెప్పాలి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పేరుకోసం పాకు లాడటం లేదు, పేద ప్రజలందరికి నివాసాలు నిర్మించాలని ఆరాటం టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బండి సంజయ్ రాములవారి మీద ఒట్టు వేస్తావా? రాజ్యాంగం మీద ఒట్టు వేస్తావా? చెప్పు గృహనిర్మాణం కోసం ఎన్ని నిధులు తెచ్చావో అని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ దురుద్దేశంతో చేస్తున్న అనుచిత వాఖ్యలు, అబద్ధాలు ప్రజలను మోసం చేసేవి లాగా ఉన్నాయని ఆయన అన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తే, రాష్ట్రం పేర్లు పెట్టడం లేదని మాట్లాడుతున్నారు. కేంద్రం నుంచి తెలంగాణలో పిఎం అవాస్ యోజన (గ్రామీణ) కింద ఇండ్లకు ఎన్ని నిధులు తెచ్చావో భద్రాచలం రాముడి గుడికి తడి బట్టలతో వచ్చి చెప్పు అని సవాల్ విసిరారు. పదేళ్లలో తెలంగాణ పల్లెల్లో నిర్మించిన ఒక్క డబుల్ బెడ్ రూమ్ లోని ఒక ఇటుక కు కూడా కేంద్రం నిధులు ఇవ్వలేదని ఆయన అన్నారు. హనుమండ్ల గుడి లేని ఊరు లేదు. ఇందిరమ్మ ఇళ్లు లేని వాడ లేదు అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బీసీలకు 5 లక్షలు,ఎస్సీ,ఎస్టీ లకు 6 లక్షలు ఇస్తే అందులో మీ వాటా గ్రామాలలో 72వేలు పట్టణాలలో లక్షన్నర ఇస్తున్నారని తెలిపారు. అందులో కేంద్రం నిధులు ఇస్తే వచ్చేది 10 నుంచి 15శాతం మాత్రమే.కేంద్రం నుంచి ఆ నిధులు వస్తే మరింత మందికి ఇండ్లు ఇవ్వవచ్చనే ఆలోచన మా ప్రభుత్వానిది.పేదలందరికీ ఇండ్లు నిర్మించండి మీ పేరే పెట్టుకోండి. పేరు కోసం రాష్ట్ర ప్రభుత్వం పాకులాడటం లేదు. ప్రజా ప్రభుత్వానికి పేదలకు ఇండ్లు కట్టించడమే ధ్యేయంగా మేం నిర్మించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రజలకు సంక్షేమాలు అందించడమే ధ్యేయంగా కేంద్ర మంత్రులను సీఎం కలుస్తున్నారని ఆయన వివరించారు. తెలంగాణ లో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత 54లక్షల66వేల రేషన్ కార్డులకు మాత్రమే అని ఆయన వివరించారు. 35 లక్షల రేషన్ కార్డులకు రాష్ట్ర ఖజానా నుంచి ప్రతీ మనిషికి 6 కిలోల బియ్యం రాష్ట్రం ఇస్తుంటే ఐదు కిలోల బియ్యం కూడా ఎగ్గొట్టాలని చూశారని ఆయన ఆరోపించారు.

## రేపటి మంత్రుల ముఖాముఖీకి కోమటిరెడ్డి హాజరు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో జరిగే మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి ఈ నెల 29న ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ముఖాముఖి ఉంటుందని మంత్రి పిఆర్ఒ శ్రీపాద వెంకటరమణ తెలిపారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రిని కలుసుకోవడానికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని వివరించారు. ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించి వాటి పరిష్కారానికి ఆయా మంత్రులకు, డిపార్టుమెంట్లకు పంపించనున్నారు.

## తెలంగాణ కోసం జీవితం త్యాగం చేసిన వ్యక్తి గద్దర్

### ప్రధాని మోడీనే ఆయన గొప్పతనాన్ని ప్రశంసించారు: ఇందిరాశోభన్

**హైదారాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రజాయుద్ధనౌక గద్దర్‌ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరా శోభన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి సంజయ్ మాటలు గల్లీ లీడర్ కంటే హీనంగా ఉన్నాయని ఆమె తప్పుబట్టారు. గద్దర్ అంటే తెలంగాణ అని, తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని తన ఆట, పాటలతో ఉర్రూతలు ఊగించిన వ్యక్తి అన్నారు. తన జీవితమంతా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం, తెలంగాణ కోసం త్యాగం చేశారన్నారు. ప్రధాని మోడీ కూడా తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సంస్కృతి, కళలు గద్దర్ పాటలు, కవితల్లో ప్రతిబింబిస్తాయని గద్దర్ మరణించినప్పుడు పంపిన సంతాప లేఖలో పేర్కొన్నారని అన్నారు. ప్రధానే గద్దర్ సేవలు గురించి కొనియాడితే.. తెలంగాణలో పుట్టి, తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తి తెలంగాణ కోసం తన జీవితాన్నే సర్వస్వం అర్పించిన గద్దర్ గురించి సంజయ్ మాట్లాడడం దుర్మార్గమని ఆమె అన్నారు.

## గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు తగదు

### తెలంగాణ ప్రజలను కించపరిచినట్లే..

### పిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రజా వాగ్గేయకారుడు గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మాట్లడుతూ గద్దర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలు తగదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పద్మశ్రీ, పద్మ భూషణ్ లల్లో తెలంగాణ రాష్ట్ర పై వివక్ష నే అని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట చారిత్ర పైన అవగాహన లేదని అన్నారు. గోరెటి వెంకన్న, గద్దర్, అందెశ్రీ, తెలంగాణ రాష్ట్ర చరిత్ర కు మూల స్తంభాలు అని ఆయన అన్నారు. కాషాయం కండువా కప్పుకున్న వాళ్లకే పద్మశ్రీ అవార్డులు ఇచ్చారని అన్నారు. కేంద్ర మంత్రి గా ఉండే అర్హత లేదు బండి సంజయ్‌కి లేదని ఆయన అన్నారు. పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులో రాష్ట ప్రభుత్వ సిఫారసులను అమలు చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పై వివక్ష చూపిస్తున్నారు అనడానికి నిదర్శనమని చెప్పారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతల వివాదాస్పద వ్యాఖ్యలు

### సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** ప్రజలు అభివృద్ధి సంక్షేమంపై ఎక్కడ కేంద్రంలోని బిజెపి పాలకులను నిలదీస్తారో అని బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు విన్యాసాలు చేస్తున్నారని సీడ్ డెవలప్‌మెంట్‌న కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్ ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ గద్దర్ విషయం లో నక్సలేట్ భావజాలం ఉన్న వ్యక్తి అన్న బండి సంజయ్ బీజేపీ పార్టీ లో లెఫ్టిస్ట్ అని చెప్పుకునే ఈటల ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. ఆయనకు రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి ఎలా ఇవ్వబోతున్నారని దుయ్యబట్టారు.తెలంగాణ లో గద్దర్ పాత్ర ప్రత్యేకం అణగారిన వర్గాల వారిని చైతన్యపరిచిన వ్యక్తి బండి సంజయ్ తన మాటలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. కేంద్రమంత్రి పదవిని బండి సంజయ్ అర్హుడు కాదు అని బెల్లయ్యనాయక్ అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన రాజ్యాంగం వల్లనే మోడీ కానీ, అమిత్‌షా, బండి సంజయ్ కి పదవులు వచ్చాయని, అలాంటి వాళ్ల అంబేద్కర్‌ను, వాజపేయ్ దుర్గ మాతగా అభివర్ణించిన ఇందిరాగాంధీపై సంకుచితంగా మాట్లాడుతున్నారని అన్నారు.

## మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ (మహిళ) పోస్టుల సంఖ్యను పెంచాలి

### రెండో ఎఎన్ఎంల ధర్నాలో సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్‌కు సంబంధించిన పోస్టుల సంఖ్యను పెంచాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హతలేని వారికి రూ. 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్‌తోపాటు, 100 గ్రాస్ శాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎంలు సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోఠిలోని కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయగా.. ధర్నాలో చాడ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జక్కుల పద్మ, బోయిని శ్యామల, ఉపాధ్యక్షులు పి .జయమ్మ, శీలం నాగ శేషమ్మ, సుమతి, గోపక్క, రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ .. రెండు దశాబ్దాలుగా వారితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు రిటైర్మెంట్ సమయంలో ఖాళీ చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టి అరకొర జీతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక .. మరోవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్ట్, ఔట్ సోరింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## పదవీవిరమణ పొందిన వాళ్లకు చస్తామంటేనే బెనిఫిట్స్ ఇస్తారా?

### ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆగ్రహం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 27, ప్రభాతవార్త:** పదవీవిరమణ పొందిన వాళ్లకు చస్తామంటేనే బెనిఫిట్స్ ఇస్తారా? వారికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడం దారుణమని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లిలో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంవి. నరసింగరావు కార్యకలాపాల నివేదిక సమర్పించగా, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి.నర్సయ్య ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. ఇటీవల రిటైర్ అయిన వాళ్లకు పదవీవిరమణ సమయంలో రావలసిన డబ్బులు చెల్లించక పోవడం అత్యంత దారుణమయిన విషయమని, ఇబ్బందులు తీరక పెన్షనర్లు చావుకు సిద్ధపడుతున్నారని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులపై నగదురహిత, నాణ్యమైన వైద్యం అన్ని కార్పొరేట్ హాస్పిటళ్లలో అందించాలని, మార్చి 2024 నుండి రిటైర్ అయిన పెన్షనరీ ప్రయోజనాలను విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

# ఒకేరోజు 4 పథకాలతో ప్రభుత్వం కొత్త రికార్డు

## మొత్తం 6,87,677 మంది లబ్ధిదారులు

## 4.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా

## రైతులతో పాటు కూలీలు, గూడు లేని పేదలకు లబ్ధి

## రైతులు, కూలీల ఖాతాలకు రూ.579 కోట్లు విడుదల

## పదేండ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులకు మోక్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయ వంతంగా ప్రారంభించటంతోపాటు.. అక్కడి కక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థిక శాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసినట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం తెలిపింది. ఈమేరకు సోమవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18,180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15,414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51,912 మంది కుటుంబ సభ్యులు లబ్ధి పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను అందించింది.

| పథకం | లబ్ధిదారులు |
|---|---|
| రైతు భరోసా: | 4,41,911 |
| ఇందిరమ్మ ఆత్మీయ భరోసా: | 18,180 |
| రేషన్ కార్డులు: | 51,912 |
| (పాతకార్డుల్లో సభ్యుల నమోదు | 1,03,674) |
| ఇందిరమ్మ ఇళ్లు : | 72,000 |

# రెండువారాల్లో అధికారులే వచ్చి విచారిస్తారు

## సంబంధిత పత్రాలను వారికి చూపించండి

## ఫిర్యాదుదారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్



సోమవారం బుద్ధభవన్‌లో హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదిదారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, జనవరి 27,ప్రభాతవార్త:** ప్రజావాణిలో అందుకున్న ఫిర్యాదులపై ఆయా ప్రాంతాలకు రెండువారాల్లో అధికారులు స్వయంగా వచ్చి విచారిస్తారని వారు వచ్చినప్పుడు సంబంధిత పత్రాలు వారికి చూపించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదుదారులకు సూచించారు. ఈమేరకు సోమవారం బుద్ధభవన్‌లో హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 78 ఫిర్యాదులను కమిషనర్ స్వీకరించారు. ముఖ్యంగా చెరువులు, నాలాలు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని ఫిర్యాదులు చేశారు. ఈసందర్భంగా ఫిర్యాదు దారుల సమక్షంలోనే గూగుల్ మ్యాప్స్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అక్కడికక్కడే వారి ఫిర్యాదులను విచారించి.. సంబంధిత అధికారులకు లోతైన విచారణ చేపట్టాలని సూచించారు. అలాగే స్థానిక అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకుని.. ఫిర్యాదు దారుల సమక్షంలోనే విచారణ జరిపించాలని ఆదేశించారు. 4 వారాలకు సమస్య పరిష్కారం కాకుంటే తర్వాత నేరుగా తానే వచ్చి విచారిస్తానని చెప్పారు. అలాగే కబ్జాల చెర నుంచి కాపాడిన ప్రభుత్వ భూములు, పార్కుల చుట్టూ ఫెన్సింగ్ వేసి వాటిలో ప్రొటెక్టడ్ బై హైడ్రా అని బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జులై 2024 తర్వాత అనుమతి లేని నిర్మాణాలు జరుగుతుంటే వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలు పెరుగుతున్నాయనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వెంటనే ఈ విషయమై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఆర్ఎస్‌సీ శాటిలైట్ ఇమేజీలతో పాటు గ్రామాలకు చెందిన మ్యాప్‌లను పరిశీలించి.. వాటి ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధారించాలని సూచించారు. ముందుగా అమీన్‌పూర్ చెరువు, దుర్గం చెరువు, మన్సూరాబాద్ పెద్ద చెరువు, మాసబ్ చెరువు(తుర్కయాంజల్)లను ముందుగా పరిశీలించాలని అధికారులకు సూచించారు.

# ఎసిబి వలలో చిక్కిన అవినీతి చేప

## రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన మున్సిపల్ అధికారి

**సత్తుపల్లి జనవరి 27, ప్రభాతవార్త:** లంచగొండితనాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం పకడ్బందీగా ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ లంచావతారాల తీరు రోజురోజుకీ మితి మీరుతుంది. తాజాగా మున్సిపాలిటీలో 23వ వార్డు అధికారిగా పనిచేస్తున్న ఎన్ వినోద్ లంచానికి కక్కుర్తి పడి సోమవారం ఏసీబీ అధికారులు వలలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మంజూరు విషయంలో 2500వేల రూపాయలు లంచం ఓ ఒంటరి మహిళను డిమాండ్ చేయటంతో బాధితురాలు ఏసీబీ ని ఆశ్రయించటంతో సోమవారం పట్టణంలోని ఓ జ్యూస్ పాయింట్ వద్ద డబ్బులు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి రమేష్ బృందం వినోద్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. మున్సిపాలిటీలోని 23వ వార్డు ఆఫీసరుగా పనిచేస్తున్న ఎన్ వినోద్ గతంలో మండలంలో లోని బేతుపల్లి గ్రామ రెవిన్యూ సహాయకుడి( వీఆర్ఏ) గా పనిచేసేవాడు. గత ప్రభుత్వం విఆర్ఓ, వీఆర్ఏ, ల వ్యవస్థను రద్దు చేయడంతో వీరందరినీ వివిధ ప్రభుత్వ శాఖలకు నియమించడం జరిగింది. వినోద్ నుఅరెస్టు చేసి ఏసీబీ అధికారులు వెంట తీసుకెళ్లారు.

# సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదం

## అధికారులపై వేటు..

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** శ్రీకాళేశ్వర ముక్తీశ్వర దేవాలయంలో సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదంలో మీడియా ప్రసారం చేసిన కథనా లపై తెలంగాణ దేవాదాయశాఖ స్పందించింది. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈవో మారుతిపై బదిలీ వేటు పడింది. ఆలయ ఈవోను కరీంనగర్ జిల్లా మానుకొండూర్ గుట్టు దుద్దనపల్లి శ్రీఆంజనేయస్వామి ఆలయానికి దేవాదాయశాఖ అధికారులు బదిలీ చేశారు. మారుతి స్థానంలో కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయానికి గతంలో ఈవోగా పనిచేసిన కొడవటంచ లక్ష్మీనరసింహ దేవస్థానానికి బదలీ అయిన గ్రేడ్1 అధికారి ఎస్. మహేశ్‌కు మళ్లీ బాధ్యతలు అప్పగించారు. అలాగే షూటింగ్ సమయంలో విధుల్లో ఉన్న అర్చకుడు రామకృష్ణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. కాగా ఈనెల 20న అనుమతి లేకుండా ముక్తేశ్వర ఆలయ గర్భగుడిలో సింగర్ మధుప్రియ ప్రైవేటు ఆల్బమ్ షూటింగ్ చేశారు. దీనిపై తీవ్ర వివాదం చెలరేగింది. సాధారణంగా కాళేశ్వర ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడానికి అనుమతి ఉండదు. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా మధుప్రియ పాటలు



చిత్రీకరించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ వివాదంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఘటనపై మీడియా వరస కథనాలు ప్రచురించింది. దీంతో దేవాదాయశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు..

# హైకోర్టును ఆశ్రయించిన ఎంపి ఈటల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హైకోర్టును ఆశ్రయించారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ.. ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల ఏకశిలానగర్‌లో స్థిరాస్తి వ్యాపారిపై చేయిచేసుకున్నారని ఈటలపై పోలీసులు కేసు నమోదు చేశారు. వాచ్‌మెన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవడంతో ఈటల హైకోర్టును ఆశ్రయించారు. పోచారం పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈటల రాజేందర్ ఇటీవల పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చేయి చేసుకున్న విషయం తెలిసిందే. ఏకశిలానగర్‌లో సామాన్యుల భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు గూండాలను, కుక్కలను పెట్టి ఏకశిలానగర్ వాసులను బెదిరిస్తున్నారని, ఈ క్రమంలో వారి వద్దకు వెళ్లిన సమయంలో వారి తీరు పట్ల ఆగ్రహంతో చేయి చేసుకున్నట్లు ఈటల ఇదివరకే వెల్లడించారు. అయితే రియాల్టీ వ్యాపారిపై దాడి నేపథ్యంలో పోచారం పోలీసులు కేసు నమోదు చేశారు. వాచ్‌మన్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఈటల రాజేందర్ హైకోర్టును ఆశ్రయించారు.

# పిల్లలను రాత్రి సమయంలో థియేటర్లలోకి అనుమతించొద్దు: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** సినిమా థియేటర్లకు 16 ఏళ్లలోపు పిల్లలు వెళ్లే సమయం వేళలపై హైకోర్టు ఆంక్షలు విధించింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని అధికారులను ఆదేశించింది. ఈ విషయంపై అన్ని వర్గాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. టికెట్ల ధరల పెంపు,ప్రత్యేక షోల అనుమతిపై దాఖలైన పిటీషన్‌పై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 22కు వాయిదా వేసింది.

# మధ్యాహ్న భోజన పథకం ఆహార నాణ్యత, భద్రతపై ప్రభుత్వానికి నివేదిక

## సిఎస్‌కి తెలంగాణ విద్యాకమిషన్ ప్రతిపాదనలు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆహార భద్రత, నాణ్యతకు సంబంధించి జరిగిన దురదృష్టకరమైన సంఘటనల నేపథ్యంలో తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు, డాక్టర్ చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి తమ నివేదికను సోమవారం ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతి కుమారికి ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలోని వందల ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు (గురుకులాలు) హాస్టళ్లు, కేజీబీవీలు, అంగన్‌వాడి సెంటర్లను సందర్శించి వివిధ వర్గాలతో విస్తృతమైన చర్చలు జరిపారు.

# రాష్ట్ర నీటి వాటాల రక్షణకు కేంద్రం చర్యలు తీసుకోవాలి

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అనుమతుల సాధనలో విఫలమవ్వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం అవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు తక్షణ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు సాధించడంలో జరుగుతున్న జాప్యం, రాష్ట్రానికి జరుగుతున్న నష్టంపై సోమవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే చర్యలు చేపట్టడంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరిబనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం వల్ల తెలంగాణ సాగునీటి ప్రయోజనాలు హరించబడతాయని హరీశ్‌రావు అన్నారు. విభజన చట్టం ప్రకారం గోదావరి కృష్ణా బోర్డుల అనుమతులు తప్పనిసరిగా ఉన్నా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టడం చట్ట ఉల్లంఘించడమే అని స్పష్టం చేశారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ప్రాజెక్టుకు నిధుల కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెండు లేఖలు రాయడం పట్ల హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసే ప్రణాళికల అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండటం శోచనీయమని అన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు గితిది అనుమతి రావడానికి కేంద్రం 6 నెలలుగా జాప్యం చేస్తోందని తెలిపారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ వివీది జారీపై కేంద్రం జోక్యం అవసరమని అభిప్రాయపడ్డారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల కిచెన్‌లో తనిఖీలు

## అపరిశుభ్రంగా వంటశాల, కానరాని ఫైర్‌సేఫ్టీ

## గతంలోనూ రూ.2 లక్షల జరిమానా విధించిన జీహెచ్ఎంసీ

## తీరుమార్చుకోని ఆ విద్యాసంస్థల నిర్వాహకులు!

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జనవరి 27, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీచైతన్య విద్యా సంస్థల కిచెన్‌లో జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. చందానగర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ,ఫుడ్ సేఫ్టీ అధికారులు శనివారం అయ్యప్పసొసైటీలోని శ్రీచైతన్య కళాశాలకు చెందిన కిచెన్‌ను పరిశీలించారు. ఇందులో నాసిరకం కూరగాయలు, కిచెన్ విధానం,శానిటేషన్ లీకేజీ,ఫ్లోరింగ్‌కి ప్యాచ్‌లు ఏర్పడటంతో అధికారులు కళాశాల నిర్వాహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా 2లక్షల రూపాయల జరిమానాలను విధించారు.

చందానగర్ ఎంఎంహెచ్ఓ రవి, శేరిలింగంపల్లి ఫుడ్‌సేఫ్టీ అధికారి హృదయతో పాటు పలువురు సిబ్బంది తనిఖీలు చేశారు. కళాశాల కిచెన్‌లో పలు అవకతవకలు బయటపడటంతో రూ. 2లక్షల జరిమానాలను విధిం చారు. జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు చందానగర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్ మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో తమ సిబ్బందితో ఖానామెట్ సర్వేనంబర్ 11/21లోని అయ్యప్ప సొసైటీలో గల ప్లాట్‌నంబర్ 123లో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన వంటశాలలో తనిఖీలు చేపట్టారు. కాగా కిచెన్ పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటం, స్టీల్ చాంబర్ ఏర్పాటు చేయకపోవడం,ఫైర్ సేఫ్టీ కూడా లేకపోవడం చివరికి జీహెచ్ఎంసీ నుంచి ట్రేడ్‌లైసెన్స్ కూడా తీసుకోకుండా అక్రమంగా కిచెన్ నిర్వహించటాన్ని కూడా గతంలో గుర్తించారు.

హెచ్ఎంసీ యాక్ట్ 1955 ప్రకారం శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యానికి 2లక్షల రూపాయల జరిమానాను ఫుడ్ సేఫ్టీ అధికారులు విధించారు. ఈ సందర్భంగా ఫుడ్‌సేఫ్టీ అధికారులు మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ఆయా హాస్టల్స్, హోటల్స్ పరిశుభ్రత, నాణ్యతలేకుండా వంటశాల నిర్వాహణ చేస్తే వారిపై చట్టబద్ధంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# అచ్చంపేటలో అన్నదాత ఆక్రోశం

## మద్దతు ధరపై దళారులు, అధికారుల కుమ్మక్కు

## మార్కెట్ కమిటీ చైర్మన్ భర్తపై దాడి, ఫర్నీచర్ ధ్వంసం

**అచ్చంపేట, జనవరి 27, ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ అధికారులు దళారులతో కుమ్మక్కై రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా ధరలు తగ్గించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విసుగు చెందిన రైతులు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. గత 3రోజులుగా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ పంటకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తామని చెప్పిన మార్కెట్ అధికారులు దళారులతో కుమ్మక్కై ఒక్కసారిగా భారీగా ధరలను తగ్గించడంతో ఆగ్రహానికి గురైన రైతన్నలు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత భర్త మల్లేష్, సెక్రటరీ నర్సింహులుపై దాడికి దిగారు. దీంతో చైర్మన్ రైతుల నుండి తప్పించుకోవడానికి మార్కెట్ యార్డులో పరుగులు తీస్తూ కార్యాలయానికి చేరుకున్నారు. రైతులు మార్కెట్ కమిటీ కార్యాలయంలోకి వెళ్లి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ సంఘటనతో వ్యవసాయ మార్కెట్ యార్డు ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చచెప్పడం చూసిన రైతులు తమకు మద్దతు ధర కల్పించే వరకు కోరుకునేది లేదని విన్నవించారు.

# మూర్ఛవ్యాధితో విద్యార్థి మృతి

## వనపర్తి జిల్లా గోపాల్‌పేట ఎస్సీ హాస్టల్ వద్ద ఘటన


**వనపర్తి ప్రతినిధి, జనవరి 27, ప్రభాతవార్త:** ఎస్సీ హాస్టల్లో మూర్ఛ వ్యాధితో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గోపాలపేట మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన ఉడుముల వెంకటేష్,అరుణ దంపతుల కుమారుడు భరత్ (15) మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో ఉంటూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. సోమవారం రోజుమాదిరిగానే కాలకృత్యాలు ముగించుకొని విద్యార్థులతో కలిసి చదువుకుంటుండగా ఒక్కసారిగా మూర్ఛ వ్యాధితో అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. గమనించిన విద్యార్థులు, హాస్టల్ వార్డెన్ గమనించి వెంటనే విద్యార్థిని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

# కొలిక్కివస్తున్న మహిళ హత్య కేసు మిస్టరీ!

## పది రోజులుగా దర్యాప్తులో ఉన్న అరుదైన కేసు

## నేర దర్యాప్తు అత్యున్నత సాంకేతిక బృందాలతో పురోగతి

## కేసు చిక్కుముడిని విప్పనున్న పోలీసులు!





అరుదైన హత్య కేసుఈ పోలీస్‌స్టేషన్ పరిధిలోనిదే

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 27, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భార్య అదృశ్యం/హత్య!? కేసు ఓ కొలిక్కి వచ్చేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించిన ఈ కేసు పోలీసు రికార్డుల్లో అరుదైనదిగా స్పష్టమైంది. ప్రకాశం జిల్లాకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి తన భార్య వెంకట మాధవిపి నగర శివార్లలోని జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీలో అద్దె ఇంట్లో దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని నామ రూపాల్లేకుండా చేసి మాయం చేయడంతో ఈ కేసు తీవ్ర సంచలనమైంది. ఇటీవల జరిగిన సంక్రాంతి పండుగ దినాల్లో ఈ ఉదంతం జరిగి దాదాపు 10 రోజులు దాటినా కొలిక్కి రావడంలో తీవ్ర జాప్యం జరిగింది. కారణం నిందితునిగా పోలీసుల అదుపులో ఉన్న గురుమూర్తి ఎలాంటి ఆధారాలు దొరకకుండా నేర్పుగా వ్యవహరించేడనని స్పష్టమైంది. కనిపించకుండా పోయిన మాధవి హత్యకు గురైందని దీనికి గల కారణాలన్నీ అందరికీ రకరకాలుగా తెలిసినా మృతదేహానికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో చాలా ఉత్కంఠ నెలకొంది. పోలీసులకు సైతం ఈ కేసు జఠిలంగా మారడంతో యంత్రాంగం అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి కలిగింది. ఏకంగా దేశంలోనే పేరొందిన బ్లూరేస్ సాంకేతిక నిపుణుల ద్వారా ఈ కేసులో సూక్ష్మ ఆధారాలను సేకరించే ప్రయత్నాలు చేసింది. హతురాలి నివాసంలో లభించిన ఆధారాల్లో ఏ ఒక్కటినీ వదలకుండా క్షుణ్ణంగా ల్యాబ్‌లలో పరిశీలించినట్లు సమాచారం. డిఎన్ఎ పరీక్షలు కూడా జరిపించగా పురోగతి జరిగినట్లు తెలిసింది.

### గురుమూర్తి ప్రణాళికలపై విస్తుబోయిన పోలీసులు

గురుమూర్తి తన భార్యను హత్య చేసి ఆధారాలు, మృతదేహం అవశేషాలు లభించకుండా మాయం చేసిన వైనంపై పోలీసు విస్మయం చెందుతున్నారు. నేరచరిత్రలో చాలా అరుదుగా జరిగే ఈ తీరు గురుమూర్తి చేయడంపై ఆశ్చర్యం చెందుతున్నారు. విచారణ మొదటి రోజు నుండి పోలీసులకు గురుమూర్తి అన్ని విషయాలను ఒక్కొక్కటిగా చెప్పినట్లు తెలిసిన వారు సైతం షాక్‌కు గురవుతున్నారు. గొడవ సందర్భంగా జరిగిన దాడిలో స్పృహ కోల్పోయిన మాధవిని ఊపిరి ఆడకుండా చేసిన గురుమూర్తి ఆ తర్వాత మృతదేహాన్ని ఏ విధంగా ఆనవాళ్లు లేకుండా చేయాలనే దానిపై పక్కా ప్రణాళికతో వ్యవహిం చినట్లు సమాచారం.

### క్రైం థ్రిల్లర్ సినిమా చూసే గురుమూర్తి చేశాడా?

భార్యను అంతం చేసిన గురుమూర్తి మృతదేహం ఆనవాళ్లు లేకుండా చేయడానికి ఓ మళయాళం సినిమా ప్రేరణ కలిగించినట్లు పోలీసుల విచారణలో నిర్ధారణ అయ్యిందని తెలిసింది. సూక్ష్మదర్శిణి అనే క్రైమ్ థ్రిల్లర్, సస్పెన్స్ మూవీని చూసే అందులో జరిగిన హత్యలో శవాన్ని నామరూపాల్లేకుండా చేసిన విధానాన్ని తాను అమలు చేసినట్లు పోలీసులు ఎంక్వైరీలో తేలిందని సమాచారం.

### హత్య కేసుగా మార్చేందుకు రంగం సిద్ధం

కాగా ఇప్పటి వరకు మాధవిది అదృశ్యం కేసుగానే నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులకు, దర్యాప్తు బృందాలకు ఇది ముమ్మాటికీ హత్యేనని తెలిసి దానికి సంబంధించిన కొన్ని కీలక ఆధారాలను సేకరించిన నేపథ్యంలో హత్య కేసుగా మార్చడానికి సిద్ధమవుతున్నారు. హత్య కేసుతో పాటు సాక్ష్యాధారాలను లేకుండా చేశాడనే అభియోగాలతో మరికొన్ని సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. నిందితుడు గురుమూర్తే హత్య చేశాడని నిరూపించడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. నిందితుడు ఈ కేసులో ఏ కోశానా తప్పించుకో వడానికి వీలు లేకుండా పకడ్బందీ చేస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో నిందితుడు గురుమూర్తికి కఠిన శిక్షపడేలా చూడడానికి పోలీసులు ఈ కీలక కేసు దరాప్తులో చాలా రోజులు తీసుకోవాల్సిన పరిస్థితి కలిగింది.

# కమలాపూర్‌లో రోడ్డుప్రమాదం

## ఆర్టీసీ బస్సు, టాటా ఎసి ట్రాలీ ఢీ

## ఒకరు మృతి..10 మందికి తీవ్రగాయాలు.. ఎంజిఎంకు తరలింపు

**కమలాపూర్, ప్రభాతవార్త:** కమలాపూర్ మండలం గూడూరు – అంబాల గ్రామాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు వ్యవసాయ కూలీలతో వెళుతున్న టాటా ఏసీ వాహనం ఢీకొన్న ఘటనలో మోలానా బీ అనే మహిళా కూలీ మృతి చెందగా, పది మంది గాయపడ్డారు. చికిత్స కోసం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి కూలి పనుల కోసం వచ్చిన హసన్‌పర్తి మండలం చింతగట్టు దగ్గర మునిపల్లి గ్రామానికి చెందిన 20 మంది కూలీలు పనిని ముగించుకుని వారి స్వగ్రామమైన చింతగట్టు మునిపల్లికి టాటా ఏస్ ఏపి 24 టిఏ 9122 నెంబర్ గల వాహనంలో తిరిగి వెళ్తుండగా గూడూరు – అంబాల గ్రామాల మార్గం మధ్యలో హన్మకొండ నుండి కమలాపూర్ వెళ్తున్న ఏపి 29 జడ్ 1508 నెంబర్ గల ఆర్టీసీ బస్సును కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ఎదురుగా వెళ్లి ఢీ కొట్టగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మొత్తం 20 మంది కూలీలు ఉండగా, ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి సమీపంలో ఉన్న గూడూరు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు యాక్సిడెంట్ జరిగిన విషయం తెలియడంతో వెంటనే అక్కడికి చేరుకొని గాయపడిన కూలీలను అంబులెన్స్ ద్వారా గాయపడిన వారందరినీ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు. కాగా ఎంజిఎం లో చికిత్స పొందుతూ మోలానా బీ అనే మహిళా కూలీ మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# 'సంక్రాంతికి వస్తున్నాం' విజయం ప్రేక్షకులదే

## బాక్సాఫీస్ సంబరం ఈవెంట్‌లో విక్టరీ వెంకటేష్



**విక్టరీ వెంకటేష్,** బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ భీమవరంలో బాక్సాఫీస్ సంబరం ఈవెంట్ నిర్వహించింది. భారీగా హాజరైన అభిమానులు ప్రేక్షకులు సమక్షంలో ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు ఈ వేడుకలో అతిథులుగా పాల్గొన్నారు.

బాక్సాఫీస్ సంబరం ఈవెంట్‌లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. సంక్రాంతికి వస్తున్నాం..వచ్చాం, కొట్టాం. ఇదంతా మీదే. భీమవరం ప్రేక్షకులు ఎప్పుడూ నా గుండెల్లో వుంటారు. ఇది మంచి హిట్ సినిమా చేస్తున్నాం అనుకున్నాం. కానీ దిన్ని మీరు ట్రిపుల్ బ్లాక్ బస్టర్ చేసినందుకు థాంక్ యూ. వంద, రెండు వందలు, మూడు వందలు కోట్లు అంటున్నారు. ఇది మీరు ఇచ్చారు. ఈ సినిమా క్రెడిట్ అనిల్ అండ్ టీంకి దక్కుతుంది. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ఇచ్చిన అనిల్‌కి థాంక్ యూ. ఇలాంటి ఎంటర్టైన్మెంట్ మళ్లీ రాదు. ఐశ్వర్య, మీనాక్షికి మరిన్ని హిట్లు రావాలని కోరుకుంటున్నారు. అందరి హీరో అభిమానులకు థాంక్ యూ. మీ ప్రేమ ఇలానే వుంటే మళ్లీ సంక్రాంతి వస్తాం. మరో బ్లాక్ బస్టర్ ఇస్తాం. నిర్మాతలు దిల్ రాజు అండ్ శిరీష్‌కి థాంక్స్. అందరికీ పేరుపేరునా థాంక్ యూ్ అన్నారు.

డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. బీమ్స్ గోదారి గట్టు పాటతో ఈ సినిమా సందడి మొదలైయింది. ఈ సినిమా పెద్ద హిట్ అయితే చాలు అనుకున్నాం. కానీ సినిమాని మీరు ఎక్కడితో తీసుకెళ్లి పెట్టారు. ఇంత పెద్ద విజయాన్ని ఆడియన్స్‌కి బిగ్ థాంక్ యూ. ఎస్వీసి బ్యానర్ నా ఫ్యామిలీ. ఇది వారితో ఆరో సినిమా. దిల్ రాజుకి శిరీష్‌కి థాంక్ యూ. టీం అందరికీ థాంక్ యూ. మా విక్టరీ వెంకటేష్‌కి చాలా థాంక్. ఈ సినిమా క్రెడిట్ ఆయనే దక్కుతుంది. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాం. నేను వెంకటేష్ అభిమానిని. ఆయన సినిమాకు చూసి విజల్స్ వేశాను. ఆయనలా జుట్టుపెంచుకున్నాను. ఆయన సినిమాకి డైరెక్టర్ చేయడం గ్రేట్ హానర్. థాంక్ యూ సార్. పద్మభూషణ్ అవార్డ్ అందుకొనున్న బాలయ్యకి మా సినిమా తరపున బిగ్ కంగ్రాట్స్. ఈ సంక్రాంతిని మర్చిపోలేను. మీ ఆశీస్సులతో కుదిరితే ఇంకో సంక్రాంతి వస్తా అన్నారు.

నిర్మాత శిరీష్ మాట్లాడుతూ.. ఈ సినిమాకి ఇంత పెద్ద విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్ యూ వెరీ మచ్ అన్నారు.

హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. అందరికీ థాంక్ యూ. సంక్రాంతి ఇంత పెద్ద గిఫ్ట్ ఊహించలేదు. ఈ సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ్ అన్నారు.

హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా సక్సెస్ ఈవెంట్ భీమవరంలో చేసుకోవడం ఆనందంగా వుంది. వెంకటేష్ మిస్ అయ్యాను. ముఖ్యంగా, దిల్ రాజుకి శిరీష్‌కి థాంక్ యూ. అనిల్ గారికి బిగ్ థాంక్స్. ఈ విజయాన్ని మర్చిపోలేన్ను అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద సక్సెస్ ఫుల్ సినిమాలో నన్ను పార్ట్ చేసిన అనిల్‌కి వెంకటేష్‌కి దిల్ రాజుకి శిరీష్‌కి థాంక్ యూ. ఈ సినిమాలో పాటలు రాసిన రచయితలకు థాంక్. ఇందులో పాటలు పాడిన సింగర్స్‌కి ముఖ్యంగా వెంకటేష్‌కి థాంక్ యూ. ఈ సినిమాని ఇంత పెద్ద విజయాన్ని చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. మూవీ టీం అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

# 'గాంధీ తాత చెట్టు' టీమ్‌కు

## గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఉపాసన అభినందనలు

**ప్రముఖ దర్శకుడు** సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది.

ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ విడుదల చేశారు మేకర్స్. కాగా ఈ చిత్రం విడుదలై మంచి ప్రశంసలు దక్కించుకుంటుంది. సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

మంచి సామాజిక సందేశంతో కూడిన ఈ చిత్రంలో లీడ్ రోల్ పోషించిన సుకృతి వేణి నటనకు అందరూ ఫిదా అయిపోతున్నారు. 13 ఏళ్ల అమ్మాయిగా గాంధీ పాత్రలో ఆమె సహజ నటనకు విమర్శకులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీమ్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఆయన సతీమణి ఉపాసనలు ఈ చిత్రం టీమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సుకృతికి ఆమె నటనకు వస్తున్న రెస్పాన్స్ పట్ల రామ్‌చరణ్, ఉపాసనలు అభినందనలు తెలియజేశారు. గాంధీ తాత చెట్టు టీమ్‌తో కాసేపు ముచ్చటించారు. రామ్‌చరణ్, ఉపాసనలను కలిసిన వారిలో చిత్ర సమర్పకురాలు తబితా సుకుమార్, దర్శకురాలు పద్మ, నిర్మాత సింధు, రాగ్‌మయూర్, భాను ప్రకాష్, నేహాల్ తదితరులు ఉన్నారు.



# ఫిబ్రవరి 3న 'కన్నప్ప' నుంచి ప్రభాస్ లుక్..



**విష్ణు మంచు** డ్రీమ్ ప్రాజెక్ట్‌గా కన్నప్ప ప్రమోషన్స్‌లో టీం గేర్ పెంచేసింది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లతో ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్న కన్నప్ప చిత్రానికి సంబంధించిన అసలు సిసలు అప్డేట్ రాబోతోంది. ఈ మేరకు చిత్రయూనిట్ తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఫిబ్రవరి 3న డార్లింగ్ ప్రభాస్ పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లో ప్రభాస్‌ను అలా కొద్దిగాచూపించి ఊరించారు. ఈ పోస్టర్ లోని త్రిశూలం, ప్రభాస్ చూపులు, నుదుట విబూదిని చూస్తుంటే ఈ లుక్ కన్నప్ప చిత్రానికే హైలెట్‌గా నిలిచేలా ఉంది. కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ఆడియెన్స్ ముందుకు రాబోతోన్న సంగతి తెలిసిందే. కన్నప్ప చిత్రంలో అక్షయ్‌కుమార్, మోహన్‌లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ ఇలా ఎంతో మంది భారీ తారాగణం నటించింది. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.

## పద్మభూషణ్ ప్రకటించిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బాలకృష్ణ


**పద్మభూషణ్** అవార్డు ప్రకటించిన సందర్భంగా, ఈ అవార్డు ప్రకటించిన భారత ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు నందమూరి బాలకృష్ణ. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్న అందరికీ ధన్యవాదాలు.నా ఈ సుధీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న తోటి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, నిర్మాతలకు, పంపిణీదారులకు, ఎగ్జిబిటర్లకు, కుటుంబ సభ్యులకు, యావత్ చలనచిత్ర రంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్వర్గీయ నందమూరి తారక రామారావు నుండి ఆయన వారసుడిగా నేటి వరకు నా వెన్నంటి ఉండి నన్ను ప్రోత్సహిస్తున్న నా అభిమానులకు, నాపై తమ విశేష ఆధారాభిమానాలు కురిపిస్తున్న అశేష ప్రేక్షక లోకానికి సదా రుణపడి ఉండగలనని తెలియజేస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా పద్మ అవార్డు గ్రహీతలందరికీ కూడా అభినందనలు తెలిపారు.




ఐశ్వర్య మేనన్

# త్రివిధ దళాల కుటుంబాల కోసం ముందడుగు వేసిన విష్ణు మంచు..

**మోహన్‌బాబు విశ్వవిద్యాలయం** ప్రోఛాన్సలర్ శ్రీ విష్ణు మంచు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాయుధ బలగాల త్యాగాలను గౌరవించే లక్ష్యంతో ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపట్టినట్టుగా ప్రకటించారు. త్రివిధ దళాలలో పని చేస్తున్న తెలుగు వారిని గౌరవించుకునేందుకు, వారి పిల్లలకు 50 స్కాలర్‌షిప్‌ను అందించబోతున్నట్టుగా విష్ణు మంచు ప్రకటించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు మాత్రమే పరిమితం కాకుండా భారతదేశంలోని అన్ని తెలుగు కుటుంబాలకు వర్తించనుంది. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో అందించే అన్ని కోర్సులకు ఈ స్కాలర్‌షిప్‌లను అందించనున్నారు. ఈ మేరకు విష్ణుమంచు మాట్లాడుతూ, మన దేశాన్ని రక్షించడానికి సైనికులు ఎన్నో త్యాగాలు చేస్తారు. వారి సేవలకు గౌరవ సూచికంగా, వారికి కృతజ్ఞతలు తెలియజేసే క్రమంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాను. దేశానికి నిస్వార్థంగా సేవ చేసే వారి సంక్షేమానికి తోడ్పడాలని నిర్ణయించుకున్నాను. ఇతర విశ్వవిద్యాలయాలు, సంస్థలకు మా నిర్ణయం స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. సమాజానికి తిరిగి అందించాలనే లక్ష్యంతో విష్ణు మంచు ఈ మహత్కర కార్యానికి శ్రీకారం చుట్టారు. ఇదే కాకుండా దాదాపు రెండేళ్ల క్రితం తిరుపతిలో 120 మంది అనాథ పిల్లలను విష్ణు మంచు దత్తత తీసుకున్నారు. వారందరికీ మెరుగైన విద్య, వైద్యం అందేలా విష్ణు మంచు అన్ని ఏర్పాట్లను చేశారు. ఇక ఇప్పుడు రిపబ్లిక్ డే సందర్భంగా ఇలా సైనికుల పిల్లలకు యాభై శాతం స్కాలర్ షిప్‌ను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించి తన గొప్ప మనసును చాటుకున్నారు.

# 'హిట్ ది థర్డ్ కేస్'

## రిపబ్లిక్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్



**నేచురల్ స్టార్ నాని** హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ హిట్ : ది థర్డ్ కేస్, రిపబ్లిక్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ వేగంగా సాగుతోంది. పోస్టర్‌లో నాని నిటారుగా నిలబడి భారత జెండాకు సెల్యూట్ చేస్తూ, చేతిలో తుపాకీ పట్టుకుని, సైనిక సిబ్బంది పక్కన ఉన్నట్లు కనిపిస్తుంది. అతని రగ్గడ్ గడ్డంతో ఇంటెన్స్ లుక్‌లో కనిపించడం ఆకట్టుకుంది. ఇది సినిమాలోని యాక్షన్, దేశభక్తి బ్యాక్ డ్రాప్‌ని సూచిస్తుంది. ఈ పోస్టర్ రిపబ్లిక్ డే స్ఫూర్తికి తగిన ట్రిబ్యూట్ గా నిలిచింది.

ఈ చిత్రంలో నానికి జోడీగా శ్రీనిధి శెట్టి కథానాయిక పాత్రలో నటించింది. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్. హిట్ 3 మే 1, 2025న థియేటర్లలోకి రానుంది.

తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్) సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాధవు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు. ఎస్ఎఫ్ఎక్స్, : సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ ఎక్స్‌డిటిఎమ్, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలరిస్ట్: ఎస్.రఘునాథ్ వర్మ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'విడి 14' సెట్ వర్క్ ప్రారంభం..



**హీరో విజయ్ దేవరకొండ,** డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ 'వీడీ 14'. ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యంతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. 'వీడీ 14' సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కంప్లీట్ చేసుకుంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించబోతున్నారు. ఈ రోజు రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా సెట్ వర్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకుడు రాహుల్ సంకృత్యన్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ ఈ రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'వీడీ 14' సెట్ వర్క్ ప్రారంభించాం. బ్రిటీష్ పాలన కాలం నేపథ్యంగా వచ్చిన చిత్రాల్లో ఇప్పటిదాకా ఎవరూ తెరకెక్కించని కథాంశంతో 'వీడీ 14' ఒక పవర్ ఫుల్ మూవీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది. త్వరలోనే సినిమా షూటింగ్ ప్రారంభిస్తాం. అన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందుతోంది. 'డియర్ కామ్రేడ్', 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. 'టాక్సీవాలా' లాంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాతో మరోసారి కలిసి పనిచేస్తున్నారు. త్వరలో 'వీడీ 14' చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. నటీనటులు: విజయ్ దేవరకొండ, తదితరులు.

# పద్మవిభూషణ్ అందుకున్న తొలి మహిళ!



దేశ రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ని అందుకున్న తొలి మహిళ జానకీదేవి బజాజ్. మధ్యప్రదేశ్‌లోని ధనిక మార్వాడీ కుటుంబంలో జన్మించారు. మహారాష్ట్ర లోని మరో సంపన్న కుటుంబంలోకి కోడలిగా అడుగు పెట్టారు. ఎనిమిదేళ్లకే జానకి పెళ్లయ్యింది. భర్త జమ్నాలాల్జీ సాధువుగా మారాలనుకున్న సమయానికి ఆవిడ వయసు కేవలం 14 ఏళ్లే. కానీ, భర్తతోపాటు తానూ కఠిన నియమాలతో కూడిన సాధు జీవితాన్ని అలవాటు చేసుకున్నారు. కుటుంబంతో సహా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. అలా శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నందుకు జైలుశిక్ష అనుభవించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు. మహిళల సంక్షేమంతోపాటు నిమ్న వర్గాల అభ్యున్నతికీ, దేవాలయాల్లోకి వాళ్లకూ ప్రవేశం కల్పించేందుకు కృషి చేయడం, గో సంరక్షణ వంటి కార్యక్రమాలెన్నో చేపట్టారు. ఆచార్య వినోబాభావేతో కలిసి భూదాన్ ఉద్యమంలోనూ పాల్గొన్నారు. ఈ కృషికే 1956లో పద్మవిభూషణ్ అందుకున్నారు. ఆమె 'మేరీ జీవన్ యాత్ర' పేరుతో ఆత్మకథను రాసుకున్నారు.

# ఇంట్లోనే సిందూరం!



పూజల్లోనే కాదు... నిత్యం ముఖాన కుంకుమ పెట్టుకునేవారు చాలా మందే! కానీ బయట దొరికే వాటిల్లో కెమికల్స్ ఉంటే బోలెడు చర్మ సమస్యలను ఎదుర్కోవాలి. బదులుగా ఇంట్లోనే ప్రయత్నించే మేలు కదా! రెండు పసుపు టేబుల్ స్పూన్ల సేంద్రియ తీసుకోండి. దానికి టేబుల్ స్పూను చొప్పున నెయ్యి, గులాబీనీరు, నిమ్మరసం, చిటికెడు సున్నం వేసి మిక్సీ పట్టండి. ఇదంతా ఎరుపు రంగులోకి మారాక ఒక ప్లేటులోకి తీసుకొని ఆరనివ్వండి. తరవాత కుంకుమ భరణిలోకి తీసుకుని వాడుకుంటే సరి.

# మహిళా 'పద్మా'లు..



కొందరు మనలానే ఉంటారు. మన మధ్యే జీవిస్తారు. కానీ వారి ఆసక్తి, పట్టుదల, ధైర్యం కొన్ని లక్షల మంది జీవితాలపై ప్రభావం చూపుతుంది. మరొకిన్న తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అలాంటివారే ఈ మహిళామణులు. తమ తమ రంగాల్లో రాణిస్తూ నిశ్శబ్ద సంచలనాలు సృష్టించారు. ప్రతిష్ఠాత్మక 'పద్మ' అవార్డులకు ఎంపికయ్యారు.

## కథక్‌కి మరో పేరు: కుముదినీ తలాఖియా........

కూతురి సంగీత సాధన తొలిరోజు, తనలా మంచి గాయని అవుతుందని ఆశగా ఎదురుచూస్తోందామె. కానీ ఆ పాప నోరు విప్పడం ఆలస్యం... ఆ అమ్మ ముఖంలో నవ్వు చెరిగిపోయింది. ఎన్నిరోజులు సాగినా ఇదే తంతు. ఇక ఆ అమ్మాయి సంగీతానికి పనికిరాదు అని నిశ్చయించుకుందా తల్లి. ఆమె లక్ష్యం కూతురిని కళాకారిణి చేయడం. ఆ పాపకేమో ఏదీ నచ్చడం లేదు. ఆసక్తి లేకుండా నేర్పడం వృథా అని అర్థమైందా అమ్మకి ఇంతలో సినిమాలో ఓ డ్యాన్స్ ఆ పాపను ఆకర్షించింది. ఎంతలా అంటే ఇంటికొచ్చాక సొంతంగానే మళ్లీ మళ్లీ ప్రయత్నించి మరీ చేసి



చూపిందా పాప అప్పుడా తల్లికి కూతురి నిజమైన ఆసక్తి దేనిలో ఉందో అర్థమైంది. వెంటనే డ్యాన్స్ క్లాసులో చేర్పించింది. ఆసక్తిగా నేర్చుకోవడమే కాదు... ఆ చిన్నారే పెద్దయ్యాక కథకి మారుపేరుగా మారుతుందని ఆవిడా ఊహించి ఉండరు. ఆనాటి ఆ చిన్నారే... కుముదినీ రజనీకాంత్ లాఖియా. పుట్టింది ముంబయి. ఏడేళ్ల వయసులో నృత్య సాధన ప్రారంభించిన ఆమె భరత నాట్యం, బ్యాలే, స్పానిష్ డ్యాన్స్ వంటివెన్నో ప్రయత్నించారు. తరవాత సంగీతాన్ని నేర్చుకున్నారు. ఆపై మహామహుల వద్ద కథక్ నేర్చుకుని దానిలోనే కొనసాగారు. 17 ఏళ్లకే దేశవిదేశాల్లో ప్రదర్శనలిచ్చారు. పెళ్లయ్యాక అహ్మదాబాద్‌లో స్థిరపడ్డారు కుముదిని. కథక్ టీచర్ మారాలనుకుంటే అక్కడ దాని పరిచయమే లేదు. పైగా వేశ్యలు చేసే నృత్యమనేవారట. అయినా అధైర్యపడకుండా కథక్ ప్రాశస్త్యాన్ని తెలుపుతూ ఒక్కొక్కరినీ విద్యార్థులుగా చేర్చుకుంటూ వచ్చారు కుముదినీ, విద్యార్థుల సంఖ్య పెరుగుతోంటే 1964లో 'కదంబ్' పేరుతో డ్యాన్స్ అకాడమీ ప్రారంభించారు. ఎంతసేపూ పురాణకథలేనా? ఆధునిక జీవితాల్లో మంచిచెడులనూ చెప్పాలని నిర్ణయించుకున్నాక కొరియోగ్రఫీనీ ప్రారంభించారు. తన నృత్యరూపకాలతో 80 దేశాల్లో ప్రదర్శనలిచ్చి అందరిచేతా శభాష్ అనిపించుకున్నారు. ఆరు దశాబ్దాలకుపైగా ప్రయాణంలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. 94 ఏళ్ల వయసులోనూ కొనసాగిస్తున్నారు. భారత్‌తోపాటు అమెరికా, యూరప్ దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో నృత్యమూషకాలపై బోధనలూ చేస్తున్నారు. కథక్ గ్రాహతనం ప్రపంచానికి పరిచయం చేయాలన్న తపన. అందుకే ఎన్నో పతిష్ఠాతుక అవార్డులు వరించాయి. తాజా పద్మవిభూషణ్ కూడా ఆమె సేవలకు మరో గుర్తింపే !

## ప్రసంగాల ధాటి.. సేవలో మేటి ! ...

**- సాధ్వి రుతంభర ....**అపారమైన వాగ్ధాటితో శ్రోతలను కట్టిపడేయగల ఆధ్యాత్మిక గురువు, సాధ్వి రుతంభర. హిందూవాద ప్రచారకురాలిగానే కాదు... సామాజిక సేవకురాలిగానూ గుర్తింపు సాధించారామె. 'దీదీమా'గా పేరొందారు. ఈ కృషివల్లే ఆవిడను తాజాగా పద్మభూషణ్ పురస్కారం వరించింది. సాధ్వి రుతంభర పంజాబ్లోని లుధియానాలోని మండి దోరహా అనే చిన్న గ్రామంలో పుట్టిపెరిగారు. తల్లిదండ్రులు తనకి పెట్టిన పేరు నిషా. పదహారేళ్ల వయసులో హరిద్వార్ సాధువు స్వామీ పరమానంద గిరి ఆధ్యాత్మిక భావజాలానికి ప్రభావితమై ఆయన్ని గురువుగా స్వీకరించారు. తర్వాత ప్రాపంచిక సుఖాలను త్యజించి సాధ్విగా మారారు. అప్పటి నుంచి విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ఆరంభించారు. వీహెచ్ మహిళా విభాగం దుర్గావాహిని స్థాపకురాలు, 1980, 1990ల్లో దేశంలో జరిగిన రామ మందిర ఉద్యమ కార్యక్రమాలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్నారు. హిందూ మత వైభవం కోసం పనిచేయడంతో పాటూ పరమ్ శక్తిపీర్ అనే సామాజిక సంస్థ స్థాపించి ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా



మహిళల్లో భక్తిభావాన్ని పెంచడంతోపాటు కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలనూ నేర్పుతారు. ఇండోర్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్లో అనాథ పిల్లలు, మహిళలు, వితంతువుల కోసం ఆశ్రమాలను నడుపుతున్నారు. వందల మంది పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్నారు. అలానే తాను నివాసం ఉండే బృందావనంలో పేద పిల్లలు, వృద్ధ మహిళలకోసం 'వాత్సల్య గ్రామ్'ని ఏర్పాటుచేశారు. ఇందుకుగానూ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థలు, ప్రభుత్వాల నుంచి అవార్డులెన్నో అందుకున్నారు. ప్రత్యేకించి 'వాత్సల్య' ద్వారా అద్భుతమైన సామాజిక వ్యవస్థను రూపొందించడంతో ఆ గ్రామం పేరు గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌నూ చేరింది.

## మత సామరస్యానికి ప్రతీక : బతూల్ బేగం .

భజనలు, జానపదాలు, రాజస్థానీ సంప్రదాయ ఆలపిస్తూ పాడురస్యాన్ని నాటుతున్నారు. ఐతూర్ దేగు ప్రత్యేకతో పద్మశ్రీ అవార్డుని తెచ్చిపెట్టింది. ఉత్తరాదిలో కనిపించే మిరాన్ సమాజానికి చెందినవారు జానపదాలు పాడటం వీరి సంప్రదాయం చిన్నప్పుడు ఈమె పాఠశాలకు వెళ్లే దారిలో ఠాకూర్జీ (శ్రీకృష్ణ) దేవాలయం ఉండేది. స్నేహితుర్లాంత అక్కడ కాసేపు కూర్చొని భజనలు పాడేవారు. అలా ఎనిమిదేళ్లప్పుడు. జాతూల్‌కూ భజనలు పెళ్లిళ్లు, పండుగల సమయంలో పాడుకునే మండప్ శైలి పాటూ జానపదాలనూ నేర్చుకున్నారు. ఆపై మండప్ విభాగంలో అద్భుతమైన గాయనిగాగుర్తింపు తెప్పుకున్నారు.



బతూల్ రాజస్థానీ జానపదాల్ని తన గొంతులో సంజీవంగా ఉంచడమే కాదు. సంగీతం సమాజంలో ఐక్యత సౌభ్రాతృత్వ సందేశాన్ని వ్యాపింపజేస్తున్నారు. ఈమె పాటలు వినోదాన్ని భారతీయ సాంస్కృతిక గొప్పతనాన్ని చాటుతున్నాయి. ప్యారిస్ ఒలింపిక్స్‌లో తన బృందం 'బసంత్'తో కలిసి ప్రదర్శన ఇచ్చి తన ప్రత్యేకతను చాటారు 50పుగా దేశాల్లో ప్రదర్శించారు. ఫ్రాన్స్, ట్యునీషియా దేశాల ప్రభుత్వాలు ఆమెను గౌరవించాయి అంతర్జాతీయ మహిళా దినోత్సము సుందర్భంగా కేంద్రం నుంచి నారీశక్తి పురస్కారం సహా అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డుల్ని అందుకున్నారు. ఆము భర్త రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేసే వారు బాల్యంలో పేదరికాన్ని అనుభవించిన ఇకూల్ కళాకారిడిగా రాణించి తన కుటుంబ ఆర్థికస్థితిని మెరుగు పర్చు కున్నారు. ఈ కళను బతికించుకునేందుకు మహిళలు ముందుకు రావాలంటారామె.

## తోలుబొమ్మలాటే జీవితం- భీమవ్వ దొడ్డబల్లప్ప...

కర్ణాటకలోని కొప్పళ్ల జిల్లాకు చెందిన 96 ఏళ్ల భీమవ్వ దొడ్డబల్లప్ప సిలేక్యాతార... ప్రాచీనమైన తోలుబొమ్మ లాట కళలో అందించిన సేవలకుగానూ పద్మశ్రీ అందుకున్నారు. నిరక్షరాస్యురాలైన భీమవ్వకు 'గ్రాండ్ మదర్ ఆఫ్ గొంబెయాట'గా పేరుంది. తన కుటుంబం నుంచి వారసత్వంగా ఈ కళపైన ఆసక్తి పెంచుకుని తన 14వ ఏట నుంచి నేర్చుకున్నా రామె. గత 70 ఏళ్లుగా రామాయణ, మహాభారతాలను ఈ బొమ్మలాట



ద్వారా ప్రచారం చేస్తూ వస్తున్నారు. భారతంలోని ఆదిపర్వం మొదలు స్వర్గారోహణ వరకూ ప్రతి పర్వాన్నీ దీన్లో చూపుతారు. ప్రజల్లో చైతన్యం పెంచేలా పర్యావరణ పరిరక్షణ లాంటి వర్తమాన అంశాలనూ తోలుబొమ్మలాట ద్వారా ప్రదర్శిస్తారు. ఇప్పటివరకూ జపాన్, జర్మనీ, సౌదీ అరేబియా... తదితర 12 దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. పురాతన పరిజ్ఞానానికి ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికతనూ జోడించి కళని నిలుపుతూ వచ్చారు. గ్రామీణ కళలు కనుమరుగవుతున్న వేళ భీమవ్వ అంకితభావం కారణంగా ఈ తరానికి తోలుబొమ్మలాట పరిచయమైంది. ఈమె కొడుకు కేశవ్, అతని పిల్లలతో సహ ప్రస్తుతం కుటుంబంలోని ఆరుగురిదీ ఇదే వృత్తి. ఈ కళను మరింత విస్తృతం చేసే లక్ష్యంతో ఆసక్తి చూపేవారికి శిక్షణ ఇస్తూ వచ్చారు. తన ప్రతిభకుగానూ 1993లోనే ఇరాన్లో అవార్డునీ అందుకున్నారు.

## సవాళ్లను ప్రేమిస్తారు - అరుంధతీ భట్టాచార్య


2018... అరుంధతీ భట్టాచార్య ఎస్‌బిఐ ఛైర్‌పర్సన్ హోదాని వదిలి అప్పటికి రెండేళ్లు. అలాగని ఖాళీగా ఏమీ లేరామె. కొన్ని సంస్థలకు నాన్ ఎగ్జిక్యూటివ్ హోదాల్లో సేవలందించారు. అప్పుడామెకు. 'సేల్స్‌ఫోర్స్‌'లో అవకాశమొచ్చింది.



అంతా వద్దన్నారు. అయినా ఆమె ఎంచుకునే సరికి 'పిచ్చిపని' అన్నారు. అవును మరి... రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర, దాదాపు 3 లక్షల మంది ఉద్యోగులున్న ఎస్‌బిఐకి తొలి మహిళా ఛైర్‌పర్సన్‌గా చేశారామె. శాన్‌ఫ్రాన్సిస్కోకి చెందిన సేల్స్‌ఫోర్స్ అప్పుడే భారత్‌లో తొలి అడుగులు వేస్తోంది. అప్పటికి దానికి సీఈఓనే లేదు. ఉద్యోగుల సంఖ్య రెండు న్నర వేలే. అన్నింటికీ మించి అప్పటిదాకా అరుంధతి చేసింది బ్యాంకింగ్ రంగం. ఇదేమో క్లౌడ్ బేస్డ్ సాఫ్ట్‌వేర్ సంస్థ. కానీ అరుంధతి దీన్నో సవాలుగా తీసుకున్నారు. ఆమె తత్వమే అంత. అరుంధతిది కోల్కతా, సాధారణ విద్యార్థిని, ఇంగ్లీష్ లిటరేచర్ చదివిన ఆమె ఎవరో సలహామేరకు 22 ఏళ్ల వయసులో ఎస్‌బిఐ పోస్టుకు ప్రయత్నించి, ఎంపికయ్యారు. అలా ప్రొబేషనరీ ఆఫీసర్‌గా ప్రయాణం ప్రారంభించి, 36 ఏళ్లలో ఫారెన్ ఎక్స్ఛేంజ్, ట్రెజరీ, రిటైల్ ఆపరేషన్స్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ వంటి వివిధ విభాగాల్లో ఎన్నో పదోన్నతులు పొందారు. ఛైర్‌పర్సన్ స్థాయికి ఎదిగారు. కష్టపడేతత్వం, సంకల్పబలం, నలుగురినీ నడిపించగల శక్తి ఉంటే చాలు... ఏదైనా సాధించొచ్చని నమ్ముతారు. పైగా సవాళ్లను ప్రేమిస్తారు. ఇంకేం ధైర్యంగా సేల్స్‌ఫోర్స్ ఛైర్‌పర్సన్ అండ్ సీఈఓ బాధ్యతలు తీసుకున్నారు. తన నిర్ణయాలతో సంస్థను పరుగులు పెట్టించారు. గత ఏడాది ఉద్యోగుల సంఖ్యను 13వేలకు చేర్చడమే కాదు... రూ.9 వేల కోట్ల సంస్థగానూ తీర్చిదిద్దారు. 'రంగం ఏదన్నది కాదు... మనం నిర్వర్తించాల్సిన విధులేంటి అని తెలుసుకోవాలి. ముఖ్యంగా నేను చేయగలను అని ఎవరికి వారు నమ్మాలి. అప్పుడు అసాధ్యం అన్నదే ఉండదు' అంటారీమె. ఈ విజయాలకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు అందుకున్న అరుంధతి తాజాగా పద్మశ్రీకి ఎంపికయ్యారు.

# వార్డ్‌రోబ్ సువాసనభరితంగా..

దుస్తులు అమర్చే వార్డ్‌రోబ్ ఎప్పుడూ మూసే ఉండటం వల్ల ఒక్కోసారి అందులో నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలా జరగకుండా ఉండాలంటే ఈ చిట్కాలు ప్రయత్నించండి.



◆. వార్డ్‌రోబ్ ఎప్పుడూ తాజాగా, పరిమళభరితంగా ఉండాలంటే లావెండర్, జెరానియం.. వంటి అత్యవసర నూనెల్ని అరల మూలల్లో, ఖాళీల్లో స్ప్రే చేయాలి.

◆. ఓ చిన్న గంధపు చెక్కను వార్డ్రోబ్ మూలలో ఉంచడం వల్ల కూడా అందులోంచి పరిమళాలు వెదజల్లేలా చేయచ్చు.


◆. సహజ పదార్థాలతో తయారుచేసిన సబ్బుల్ని ఒక సన్నటి కాటన్ క్లాత్‌లో చుట్టి వార్డ్‌రోబ్ మూలల్లో అమర్చాలి. ఈ సబ్బుల నుంచి వెదజల్లే పరిమళాలు అల్మరా అంతా పరచుకుంటాయి.



◆ చిన్నచిన్న రంధ్రాలున్న ఒక జార్లో కొన్ని కాఫీ గింజల్ని పోసి.. ఆజార్ని వార్డ్‌రోబ్‌లో అమర్చినా అందులోని దుర్వాసనలు తొలగిపోయాయి.. క్లోజెట్ పరిమళ భరితంగా మారుతుంది.

# చల్లదనాన్ని అందించే సన్‌స్క్రీన్

చర్మ సంరక్షణపై శ్రద్ధపెట్టే అమ్మాయిల సంఖ్య ఎక్కువే ఇక సన్ స్క్రీన్ లేకుండా బయట అడుగు పెట్టని వాళ్లు కోకొల్లలు. ఎందుకంటే, చర్మాన్ని అతినీల లోహిత కిరణాల ప్రభావం నుంచి కాపాడటంలో దీని పాత్ర కీలకం మరి. అయితే, తాజాగా ఖిఅమెరికన్ కెమికల్ సొసైటీఖి పరిశోధకులు రేడియేటివ్ కూలింగ్‌ని వినియోగించి, ఒక కొత్త రకం సన్‌స్టీన్ ఫార్ములాను కనిపెట్టారు. సింపుల్గా చెప్పాలంటే చల్లబరిచే సన్ స్క్రీన్ తయారుచేశారన్నమాట. మామూలుగా కొన్ని మినరల్ సన్స్క్రీన్లో ఉపయోగించే కూలింగ్ టెక్నాలజీలో చల్లదనం కోసం టైటానియం డై ఆక్సైడ్ అనే తెల్లని పదార్థాన్ని వినియోగిస్తారు. కానీ, దీన్లోని పదార్థాలను చర్మాన్ని చల్లగా ఉంచేందుకు సరిపడే పరిమాణంలో లేకపోవటం వల్ల ఆ సన్ స్క్రీన్‌లకు చల్లదనం రాదు. కాబట్టి, దీనికి పరిష్కారంగా ఈ పరమాణువుల పరిమాణాన్ని మార్చి చల్లదనం వచ్చేలా చేశారు. అయితే



వాళ్లు టైటానియం డైటానియం ఆక్సైడ్ పదార్థాలు, నీళ్ల, ఇథనాల్, మాయిశ్చరైజింగ్ క్రీమ్, పిగ్మెంట్లు, సిలికాన్ పాలిమర్ వంటి ఆరు పదార్థాలను వినియోగించారట. ఎస్పీఎఫ్ 50గా పిలిచే ఈ కొత్త ఫార్ములా వాటర్ రెసిస్టెన్స్, 12గంటలకు పైగా ఎండ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఏ క్రీమూ రాయనివాళ్ల చర్మంతో తాజా 6 డిగ్రీ సెల్సియస్ వేడి తగ్గేలా చేస్తుంది ఈ సన్స్నిన్.ఇక ఇతర సన్క్రీన్‌లతో ప్రస్తుత 3 డిగ్రీ సెల్సియస్ వేడిని ఆపి చల్లదనాన్ని ఇస్తుందట. అంటే ఇది అటు ఎండ నుంచి రక్షణనీ, ఇటు చల్లదనాన్నీ ఇస్తుందన్నమాట. వారి మార్కెట్లోకి కొత్త ఉత్పత్తులు ఏం వచ్చాయా అని ఎదురుచూస్తే అమ్మాయిలకి ఇది శుభవార్తే కదా!

# పనీర్ జిలేబీ



**కావలసిన పదార్థాలు:** పనీర్ తురుము: ఒక కప్పు, ఉప్మా రవ్వ: రెండు టేబుల్ స్పూన్లు, మైదా: రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్: ఒక టేబుల్ స్పూన్, పాలు: పావు కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్, చక్కెర: ఒక కప్పు, రెడ్ ఫుడ్ కలర్: చిటికెడు, నూనె: వేయించ డానికి సరిపడా.

**తయారీ విధానం**మిక్సీ జార్‌లో పనీర్, ఉప్మా రవ్వ, మైదా, కార్న్‌ఫ్లోర్, ఫుడ్ కలర్ వేసి కొద్దికొద్దిగా పాలుపోసి ముద్దలా వచ్చేలా గ్రైండ్ చేయాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి చక్కెర వేసి కొద్దిగా నీళ్లు పోసి పాకం పట్టుకోవాలి. పాకం వచ్చాక యాలకుల పొడి వేసి దించేయాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చేయాలి. పనీర్ మిశ్రమాన్ని పైపింగ్ బ్యాగ్‌లో కానీ, పాలప్యాకెట్ కవర్‌లో కానీ వేసి కాగిన నూనెలో జిలేబీల్లా ఒత్తుకుని దోరగా కాల్చుకోవాలి. కాలిన జిలేబీలను పాకంలో వేసి అర గంటపాటు నానిన తర్వాత, సర్వ్ చేసుకుంటే నోరూరించే పనీర్ జిలేబీ సిద్ధం.

# గరుత్మంతుడు

ఆధ్యాత్మికం

**దయ తోటి మనుషులకే పరిమితం కాదు** పశు పక్ష్యాదులపట్ల కూడా అదే భావన కలిగుండాలి. దయాగుణానికి మరో రూపం జీమూతవాహనుడు. ప్రమాదకరమైన పాముల కోసం తనను తాను ఆత్మార్పణ చేసుకోవడానికి సిద్ధపడ్డాడు. ఇతడోరోజు పర్వతప్రాంతంలో విహరిస్తుండగా ఎముకల గుట్ట కనిపించింది. అక్కడో వృద్ధురాలు ఏడుస్తోంది. అవి పాముల ఎముకలనీ, గరుత్మంతుడు నిత్యం పాములను వేటాడుతుంటే భయంతో బతకలేక రోజుకొకటి ఆహారంగా వెళ్లేలా గరుత్మంతునితో ఒప్పందం కుదుర్చుకున్నాయని, ఆ రోజు తన పుత్రుడు శంఖచూడుడి వంతనీ చెప్పిందామె. ఆ తల్లి దుఃఖాన్ని చూడలేక గరుత్మంతునికి ఆహారంగా వెళ్లాడుజీమూతవాహనుడు. సాటి ప్రాణుల పట్ల అంతటి కరుణ చూపిన అతణ్ణి చూసి పశ్చాత్తాపం చెందాడు గరుత్మంతుడు. పైగా స్వర్గం నుంచి అమృతాన్ని తెచ్చి ఎముకలగుట్టగా ఉన్న నాగుల్ని బతికించాడు. జీమూతవాహనుని దయ ఆత్మార్పణ రూపంలో వ్యక్తమై, గరుత్మంతునిలోని ప్రతీకారాన్ని దయగా మలిచింది.సృష్టిలోని సకల జీవులూ సామాన్యంగానే జీవిస్తాయి. మనిషి మాత్రం కోరికల పుట్ట. తన అవసరాల కోసం అన్ని ప్రాణుల్నీ ఉపయోగించుకుంటాడు. నిజానికి బుద్ధిజీవులమైన మనం చుట్టూ ఉన్న ప్రాణుల అవసరాలను తీర్చేందుకు ప్రయత్నించాలి. దీన్నే సంప్రదాయం భూతయజ్ఞంగా పేర్కొంది. ఇది పంచ మహాయజ్ఞాల్లో ఒకటి. మనం భోజనం చేసేటప్పుడు కొంత ఆహారాన్ని పక్కకు తీసి మంత్రపూర్వకంగా భోజనం చేయాలి. తిన్న వెంటనే పక్కనుంచిన ఆహారాన్ని తీసుకెళ్లి ఇంటి బయట శుభ్రమైన స్థలంలో అమంత్రకంగా ఇతర ప్రాణుల కోసం ఉంచాలి. ఈ భూతదయను పెంపొందించుకోవాలి.దయాగుణం ఎంత మహోన్నతమైనప్పటికీ దుర్మార్గుల పట్ల సముచితం కాదు.

# కుట్టు ధాన్యం

**చిరు ధాన్యాల్లో కుట్టు కొంచెం భిన్నమైంది. వీటిని బక్వీట్** మిల్లెట్స్ అంటారు. ఇవి జమ్మూ, కశ్మీర్, కార్గిల్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ప్రాంతాలకు ప్రసిద్ధి. మనకూ్కడా అందుబాటులో ఉన్నాయి. వీటిలో విటమిన్ బి6, కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, పొటాషియం, భాస్వరం, సెలీనియం, ఐరన్, కాపర్, జింక్, రిబోఫ్లెవిన్, ఫోలెట్.. ఇలా శరీరానికి మేలు చేసేవెన్నో ఉన్నాయి. శక్తినిచ్చే ఉపవాస సమయాల్లో వెంటనే కొందరు ఈ ధాన్యాన్ని



ఎంచుకుంటారు. వీటితో అనేక ప్రయోజనాలున్నాయి.. ✦ గుండె జబ్బుల నుంచి దూరంగా ఉంచుతాయి. ✦ రక్తపోటు అదుపులో ఉంటుంది. హైపర్టెన్షన్ రాదు. ✦ రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ✦ జీర్ణ ప్రక్రియ సాఫీగా ఉంటుంది. ✦ గ్లూటెన్ సెన్సివిటీ సమస్యతో బాధ పడుతున్న వారికి కుట్టు ధాన్యం మంచి ప్రత్యామ్నాయం. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను నివారిస్తాయి. ✦ ఊబకాయం రాదు. ✦ చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిల్లెట్ పిండితో రొట్టె, ఇడ్లీ, పరోటా, పాయసం, పాస్తా, ప్యాన్‌కేక్, కారప్పూస లాంటి వంటకాలు చేయొచ్చు. కుట్టు రవ్వతో సులువుగా ఉప్మా చేసుకోవచ్చు.

# పిల్లలు బరువు లేకపోతే ..

అధిక బరువు ఎలాగైతే వివిధ ఆరోగ్య సమస్యలు వస్తాయో.. అలాగే బరువు తక్కువగా ఉండటం వల్ల కూడా వెంటాడే ఆరోగ్య సమస్యలు బోలెడతాయి. ఇది కేవలం పెద్దవాళ్లకే కాదు.. పిల్లలకీ వర్తిస్తుంది. చాలామంది తల్లిదండ్రులు వారి బుజ్జాయిల బరువు గురించి బాధపడుతూ ఉంటారు. ఈ వారిని ఓసారి పోషకాహార నిపుణులకు చూపించి, వారు సూచించిన సలహాలను క్రమం తప్పకుండా పాటించాలి. ఈ నేపథ్యంలో మరీ తక్కువ బరువున్న పిల్లలు బరువు పెరగాలంటే తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తల గురించి తెలుసుకుం దాం...

**బలవంతపెట్టొద్దు!** వాళ్లకు ఎలాగైనా ఆహారం తినిపించాలని నిర్ణయించుకుని బలవంతంగా తినిపిస్తారు. ఇలా చేయడం వల్ల తినే ఆహారంపై వారికి ఆసక్తి తగ్గే అవకాశం ఉంటుంది. పైగా ఈ పద్ధతి వల్ల వారు తినకుండా మరింత మొండి కేస్తుంటారు. దీనివల్ల వారికి అందాల్సిన పోషకాలు పూర్తిగా అందకుండా పోతాయి. కాబట్టి పిల్లల్ని ఆహారం విషయంలో బలవంతపెట్టకుండా.. వారి కోసం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి ఏ పదార్థాలు, స్నాక్స్ ఇవ్వాలో ఓ ప్రణాళిక తయారుచేయాలి. దాని ప్రకారం వారికి పోషకాహారం అందించాలి. ఫలితంగా వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి..



శరీర బరువు పెరిగే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు మామూలు సమయాల్లో టీవీ చూడనివ్వలేదు, కనీసం తినే సమయంలోనైనా టీవీ చూడని చాలామంది పిల్లలు ఆనందపడిపోతుంటారు. ఇక ఈ సాకుతో గంటలు గంటలు తినడానికే వృథా అవుతారు. అయితే ఇలా తినడం వల్ల వారి ధ్యాసంతా ఆహారం మీద కంటే టీవీ మీదే ఎక్కువగా ఉంటుంది. దీనితో ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం? అనే విషయాలేవీ వారు పట్టించుకోరు. అందులోని రుచి వారికి తెలియదు. ఇలా ఆహారం తీసుకోవడంపై మనసు లగ్నం చేయకపోవడం వల్ల కూడా బరువు తగ్గే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. కాబట్టి పిల్లలు తినే సమయంలో టీవీ ఆఫ్ చేసేయడం, మొబైల్స్, కంప్యూటర్, ల్యాప్టాప్స్.. వంటి గ్యాడ్జెట్లు వారికి దూరంగా ఉంచడం.. ఉంచాలి. అలాగే వీటి పైకి మనసు మళ్లకుండా ఉండాలంటే తల్లిదండ్రులు పక్కనే కూర్చొని పిల్లలు తినే ఆహార పదార్థాలపై వారికి అవగాహన కల్పించాలి. దానికి తగినట్టుగానే ఆహారం రంగు, రుచి, వాసన ఉండేలా చూసుకోవాలి. వారిలో ఆహారం పట్ల ఆసక్తి కూడా పెరుగుతుంది.

**క్యాలరీలూ ఆరోగ్యకరంగానే...** పిల్లలు వయసుకు తగ్గ బరువుండాలంటే ముందుగా వారికి ఎక్కువ క్యాలరీలుండే ఆహారపదార్థాలు అందించాలి. అలాగని కేక్లు, స్వీట్లు, పిజ్జా, బర్గర్లు.. ఉంచమని కాదు. చిక్కటి పాలు, మీగడ పెరుగు, ఆహారంలో భాగంగా నెయ్యి.. వంటి పదార్థాలతో పాటు విటమిన్లు, ఖనిజాలు అధికంగా లభించే పండ్లు, కూరగాయలను కూడా వారి రోజువారీ ఆహారంలో భాగం చేయాలి. సిఫార్సు సరైన అవగాహన లేకపోతే సంబంధిత పోషకాహార నిపుణులను సంప్రదించి వారు సూచించే ఆహారాన్ని పిల్లలకు రోజూ అందించాలి.

# ఒకే ఓవర్లో అత్యధిక రన్స్

## టీమిండియాలో పరుగుల హీరోలు.. ఈ జాబితాలో అగ్రస్థానంలో శ్రేయస్




**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా బౌలర్లలో భారత బ్యాట్స్‌మెన్స్ భయం కనిపిస్తోంది. వన్డే క్రికెట్‌లో టీమిండియా బ్యాట్స్‌మెన్స్ ఎప్పుడూ ఎన్నో రికార్డులు సృష్టిస్తూనే ఉంటారు. వన్డేల్లో పరుగుల కురిపించే ఎందరో బ్యాటర్లు ఉన్నారు. అయితే, వన్డే ఫార్మాట్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్స్‌గా పలువురు రికార్డులకెక్కారు. ఈ జాబితాలో స్టార్ ప్లేయర్లు కూడా ఉన్నాయి. టీమిండియా బ్యాట్స్‌మెన్‌లో ఒకే ఓవరల్‌లో అత్యధిక పరుగులు చేసిన వారిలో శ్రేయస్ అయ్యర్, సచిన్ టెండూల్కర్, జహీర్ ఖాన్, వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నారు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. 2019లో విశాఖపట్నం వన్డేలో వెస్టిండీస్‌పై జరిగిన మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ ఈ ఘనత సాధించాడు. రోస్టన్ చేజ్ వేసిన ఒక ఓవర్లో శ్రేయాస్ అయ్యర్ 31 పరుగులు చేశాడు. అందులో అతను 4 సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టాడు. ఈ మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ 32 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అలాగే అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసినవారిలో సచిన్ టెండూల్కర్ రెండో స్థానంలో ఉన్నాడు. సచిన్ 1999లో న్యూజిలాండ్‌తో హైదరాబాద్ వన్డేలో క్రిస్ డ్రమ్ వేసిన ఒకే ఓవర్‌లో ఫోర్లు, సిక్స్‌లు కొట్టి 28 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో సచిన్ 150 బంతుల్లో 186 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇక వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన టీమిండియా ప్లేయర్లలో జహీర్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నాడు. 2000లో జోధ్‌పూర్ జరిగిన వన్డే మ్యాచ్‌లో జింబాబ్వేపై జహీర్ ఖాన్ ఈ ఘనత సాధించాడు. హెన్రీ ఒలంగా వేసిన ఒక ఓవర్‌లో జహీర్ ఖాన్ 4 సిక్సర్లు బాది మొత్తం 27 పరుగులు చేశాడు. జహీర్ ఖాన్ ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకడిగా పేరుగాంచాడు. కాగా వీరేంద్ర సెహ్వాగ్ ప్రపంచంలోని గొప్ప బ్యాట్స్‌మెన్‌గా పేరుగాంచాడు. అతను ప్రపంచంలోని ప్రతి మైదానంలో పరుగులు సాధించాడు. అతను చాలా దూకుడుగా బ్యాటింగ్ చేసేవాడు. ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన వారిలో వీరేంద్ర సెహ్వాగ్ నాలుగో స్థానంలో ఉన్నాడు. అతను శ్రీలంకపై ఒక ఓవర్‌లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 26 పరుగులు చేశాడు. అతను 2005 సంవత్సరంలో కొలంబో మైదానంలో ఈ చరిష్మా చేశాడు.




# ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ స్టార్ సినర్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 టైటిల్‌ను యానిక్ సినర్ సాధించాడు. దీంతో వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకోవడంలో సఫలమయ్యాడు. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ ర్యాంక్ యానిక్ సినర్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్ మధ్య పురుషుల ఫైనల్ మ్యాచ్ జరిగింది. యానిక్ సినర్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి టైటిల్‌ను కూడా కాపాడుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో గత రెండు వారాలుగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే, ఇది అతని ఆటపై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఈ మ్యాచ్‌లో యానిక్ సినర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు ఘోర పరాజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో యానిక్ సిన్నర్ 63, 76 (4), 63తో వరుస సెట్లలో విజయం సాధించాడు. ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఈ మ్యాచ్ 2 గంటల 42 నిమిషాల పాటు సాగింది. గత 13 నెలల్లో యానిక్ సిన్నర్ తన మూడవ గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. దీనికి ముందు, అతను యూఎస్ ఓపెన్ 2024, చివరి ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024లో కూడా గెలిచాడు. మరోవైపు ప్రపంచ నంబర్2 అలెగ్జాండర్ జ్వెరెవ్ మరోసారి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకోలేకపోయాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ 2015 నుంచి గ్రాండ్ స్లామ్ ఆడుతున్నాడు. ఈ కాలంలో అతను 3 సార్లు ఫైనల్స్‌కు చేరుకోవడంలో విజయం సాధించాడు. అయితే, ప్రతిసారీ ఓటమిని చవిచూడాల్సి వస్తోంది. ఈసారి ఫైనల్ చేరేందుకు జ్వెరెవ్ పెద్దగా ఇబ్బంది పడాల్సిన పనిలేదు. సెమీఫైనల్స్‌లో, అతను నోవాక్ జొకోవిచ్ సవాలును ఎదుర్కొన్నాడు.



# ఐసిసి వన్డేలో.. స్మృతి, బుమ్రాకు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు




**ఢిల్లీ:** భారత మహిళా బ్యాటర్ స్మృతి మందానాకు ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-2024అవార్డు దక్కింది. అలాగే ఐసీసీ మెన్స్ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-2024గా జస్ప్రీత్ బుమ్రా ఎంపికయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి సోమవారం వీటి వివరాలను ప్రకటన చేసింది. మహిళ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో స్మృతి కొత్త స్టాండర్డ్‌ను నెలకొల్పింది. ఓ క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. గత ఏడాది వన్డే క్రికెట్‌లో స్మృతి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 2024లో ఆమె రన్‌మెషీన్‌లా స్కోర్ చేసింది. కేవలం 13 వన్డేల్లో 747 రన్స్ చేసిందామె. దీంతో మహిళల వన్డేల్లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మందానా.. లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచింది. లౌరా వోల్వార్ట్ 697, టమ్మీ బీమోంట్ 554, హేలే మాథ్యూస్ 469 రన్స్‌తో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. మందానా 57.86 సగటుతో బ్యాటింగ్ చేసింది. ఆమె స్ట్రయిక్ రేట్ 95.15గా ఉంది. దూకుడు ఆటతీరుతో ఇండియన్ టాప్ ఆర్డర్ బ్యాటర్లలో ఆమె ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నది. గత ఏడాది స్మృతి నాలుగు వన్డే సెంచరీలు నమోదు చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదో కొత్త రికార్డు. 2004లో వన్డేల్లో వందకుపైగా బౌండరీలను బాదింది. వీటిల్లో 95 ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి. భారత జట్టు విజయాల్లో బ్యాటర్ స్మృతి కీలక పాత్ర పోషించింది. జూన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఇండియా 30 తేడాతో గెలవడంలో స్మృతి కీలకంగా నిలిచింది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో తుది వన్డేల్లో సెంచరీతో చెలరేగింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి తన సత్తా చాటిందామె. ఇక పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను ఐసీసీ మెన్స్ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించింది. స్వదేశీతో పాటు విదేశీ పిచ్‌లపై 20204లో బుమ్రా సత్తా చాటాడు. తన స్పీడ్ బౌలింగ్‌తో భారత్‌కు కీలక విజయాలను అందించాడు. 2024లో అతను 13 టెస్టు మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లను తీసుకున్నాడు. వెన్ను గాయం నుంచి కోలుకుని మళ్లీ టెస్టులు ఆడిన బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 31 ఏళ్ల బుమ్రా గత ఏడాది 14.92 సగటుతో వికెట్లు తీసుకున్నాడు. ఐసీసీ తన ప్రెస్ రిలీజ్‌లో బుమ్రా బౌలింగ్ రికార్డులను విశేషంగా మెచ్చుకున్నది. ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌తో జరిగిన స్వదేశీ సిరీస్‌లో భారత జట్టు విజయంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లోనూ అతను అత్యధికంగా వికెట్లను తీశాడు.

# పాక్ గడ్డపై విండీస్ తొలి విక్టరీ

**ఢిల్లీ:** ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో వెస్టిండీస్ 120 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. ఈ విజయం విండీస్ క్రికెట్ చరిత్రలో చారిత్రక విజయం. 21వ శతాబ్దం లో పాక్ గడ్డపైఆ జట్టుకు ఇది తొలి టెస్ట్ విజయం. విండీస్ చివరిసారి 1990లో పాకిస్తాన్ గడ్డపై టెస్ట్ విజయం సాధించింది. మళ్లీ 35 ఏళ్ల తర్వాత విండీసస్ వారి సొంత గడ్డపై పాక్‌ను మట్టి కరిపించింది. వెస్టిండీస్ 255 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్తాన్ 133 పరుగులకే ఆలౌటై ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. స్పిన్నర్లు గోమెల్ వారికన్ (5/27), కెవిన్ సింక్లెయిర్ (3/61), గుడకేశ్ మోటీ (2/35) పాకిస్తాన్ పతనాన్ని శాసించారు. పాక్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ చేసిన 31 పరుగులే అత్యధికం కాగా, మొహమ్మద్ రిజ్వాన్ (25), కమ్రా న్ గులా మ్ (19), సాద్ షకీల్ (13), సల్మాన్ అఘా (15) రెండంకెల స్కోర్లు చేశారు. మూడో రోజు ఆట ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే మ్యాచ్ ముగిసింది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి పాక్ స్కోర్ 4 వికెట్ల నష్టానికి 76 పరుగులుగా ఉండింది. మూడోరోజు ఆట తొలి సెషన్లోనే పాక్ మిగిలిన 6 వికెట్లు కోల్పోయింది. విండీస్ స్పిన్నర్లు పాక్ బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశారు. అంతకుముందు విండీస్ రెండో ఇన్నింగ్స్లో 244 పరుగులకు ఆలౌటైంది. బ్రాత్‌వైట్ (52) అర్ధ సెంచరీతో రాణించాడు. అమీర్ జాంగూ (30) ఓ మోస్తరు స్కోర్ చేయగా, చివరి వరుస బ్యాటర్లు టెవిన్ ఇమ్లాచ్ (35), కెవిన్ సింక్లెయిర్ (28), గుడకేశ్ మోటీ (18), గోమెల్ వారికన్ (18) రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో సాజిద్ ఖాన్, నౌమన్ అలీ తలో 4 వికెట్లు, కషిఫ్ అలీ, అబ్రార్ అహ్మద్ చెరో వికెట్ దక్కించుకున్నారు. తొలి రోజు ఆటలోనే ఇరు జట్లు తమ తమ తొలి ఇన్నింగ్‌ను ముగించాయి.తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 163 పరుగులకే ఆలౌట్ కాగా, పాకిస్తాన్ 154 పరుగులకే కుప్పకూలింది.



# ఒడిశా వారియర్స్ ఛాంపియన్

## రన్నరప్‌గా సూర్మా హాకీ క్లబ్



**ఢిల్లీ:** మహిళా క్రీడాకారిణుల కోసం తొలిసారి నిర్వహించిన మహిళల హాకీ ఇండియా లీగ్ (డబ్ల్యూ హెచ్ఐఎల్) టోర్నమెంట్లో ఒడిశా వారియర్స్ జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. రాంచీలో జరిగిన ఫైనల్లో నేహా గోయల్ సారథ్యంలోని ఒడిశా వారియర్స్ 21 గోల్స్ తేడాతో జేఎస్‌డబ్ల్యూ సూర్మా హాకీ క్లబ్ జట్టును ఓడించింది. రుతుజా దాదా సోపిసాల్ (20వ, 56వ నిమిషాల్లో) రెండుగోల్స్‌చేసి ఒడిశా వారియర్స్ విజయంలో కీలకపాత్ర పోషించింది. సలీమా టెటె కెప్టెన్సీలో ఆడిన సూర్మా క్లబ్ జట్టుకు పెన్నీ స్క్విబ్ ఏకైక గోల్ అందించింది. విజేతగా నిలిచిన ఒడిశా వారియర్స్ జట్టుకు రూ.1 కోటి 50 లక్షల ప్రైజ్ మనీ లభించింది. రన్నరప్ సూర్మా క్లబ్ జట్టు కు రూ.1 కోటి ప్రైజ్‌మనీదక్కింది.మూడోస్థానంలో నిలిచిన ప్రాచి రార్‌బెంగాల్ టైగర్స్ జట్టు రూ.50 లక్షల ప్రైజ్ మనీ లభించింది. కాగా బెస్ట్ గోల్‌కీపర్ ఆఫ్ ద టోర్నీఅవార్డు సవితాపూనియా (సూర్మా హాకీక్లబ్),అప్‌కమింగ్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ పురస్కారం సోనమ్ (సూర్మా హాకీక్లబ్), ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు జ్యోతి (సూర్మా హాకీ క్లబ్) గెల్చుకున్నారు. 5 గోల్స్‌చొప్పున సాధించినయిబ్బీ జాన్సెన్(ఒడిశావారియర్స్), చార్లోటి ఎంగ్లెబెర్ట్ (సూర్మా హాకీక్లబ్) టోర్నీ టాప్ స్కోరర్స్‌గా నిలిచారు.

# ఐపిఒకు డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్

**ముంబై, జనవరి 27:** ఐకేర్ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీ డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)ను ప్రకటించింది. టెమాసెక్ హోల్డింగ్స్ అండ్ టిపిజి సపోర్ట్‌తో ఈ కంపెనీ ఐపిఒ 29 జనవరి 2025న ఓపెన్ కానుంది అలాగే 31 జనవరి 2025న ముగుస్తుంది. ఇందుకోసం ఒక్కో షేరు ధర రూ.382 నుంచి రూ.402గా నిర్ణయించారు. యాంకర్ బుక్ భాగాన్ని జనవరి 28న ప్లాన్ చేసినట్లు తెలిపాయి. ఈ ఐపిఒ మొత్తం సైజ్ దాదాపు రూ.3,027 కోట్లు, ఇందులో రూ.300 కోట్ల కొత్త ఇష్యూ ఇంకా రూ.2,727.26 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి. ఒఎఫ్ఎస్ కింద ప్రమోటర్లు ఇంకా వాటాదారులు ఆర్వాన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, క్లేమోర్ ఇన్వెస్ట్‌మెంట్స్ (మారిషస్) ప్రైవేట్ లిమిటెడ్ అండ్ హైపెరియన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్లను విక్రయిస్తాయి. కొత్త ఇష్యూ ద్వారా సమీకరించిన రూ.195 కోట్లను లోన్ తిరిగి చెల్లించేందుకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం అండ్ ఇతర కంపెనీలను కొనుగోలు చేసేందుకు ఉపయోగించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహణ ఆదాయాన్ని రూ.1,332.15 కోట్లు ఇంకా నెట్ ప్రాఫిట్ రూ. 95.05 కోట్లుగా నివేదించింది. ఐకేర్ రంగంలో కంపెనీ బలమైన ఉనికిని కొనసాగిస్తున్నట్లు ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఐపిఒ కింద వేలం వేయడానికి కంపెనీ అర్హతగల ఉద్యోగులకు కూడా అవకాశం ఇచ్చింది. యాంకర్ (పెద్ద) పెట్టుబడిదారుల వేలం ప్రక్రియ జనవరి 28న ప్రారంభమవుతుంది, అంటే ప్రధాన ఇష్యూకి ఒక రోజు ముందు. కోటక్ మహీంద్రా కేపిటల్, జెఫరీస్, మోర్గాన్ స్టాన్లీ అండ్ మోతీలాల్ ఓస్వాల్ డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఇష్యూకి మర్చంట్ బ్యాంకర్లుగా ఉన్నారు.




# తగ్గిన పొదుపు..స్టాక్ మార్కెట్ కుదుపు: ఈక్విటీ సంక్షోభం

**ముంబై, జనవరి 27:** సునామీలా ముంచేస్తోంది ఆర్థిక సంక్షోభం. ట్రంప్ అడుగుపెట్టిన వేళావిశేషం.. భల్లూకపు కౌగిట్లో నలిగిపోతోంది మన మార్కెట్. రియల్‌ఎస్టేట్ ఈగలు తోలుకుంటోంది. బడ్జెట్ తర్వాత చూద్దామన్నట్లు కస్టమర్లు కూడా వెయిటింగ్. ఇక బంగారం రేటు భగ్గుమంటుంటే.. పెట్టుబడులు పెట్టేవారు లేక బులియన్ మార్కెట్ కూడా కళతప్పుతోంది. ఇక డాలర్‌తో పోలిస్తే రికార్డు స్థాయిలో కీణిస్తోంది మన రూపాయి. ఇన్ని ప్రతికూలతలుంటే అప్పుచేసయినా పప్పు కూడు తినాలనే మన సమాజంలో ఇక సేవింగ్స్‌కి ఛాన్స్ ఎక్కడుంది? ఇన్వెస్టర్లను ఎడాపెడా వాయించేస్తోంది స్టాక్‌మార్కెట్. ఆ మధ్య వరుస సెషన్లలో రోజూ లక్షల కోట్ల నష్టాలు. 52వారాల్లో దాదాపు 86వేల గరిష్టస్థాయిని అందుకున్న సెన్సెక్స్ కొత్త సంవత్సరంలో 76వేల దరిదాపుల్లోకి వచ్చేసింది. అంటే ఆర్నెల్లలోనే 10వేల పాయింట్లు ధమాల్. ట్రంప్ గద్దెనెక్కిన మర్నాడు ఏడునెలల కనిష్ఠానికి పడిపోయింది సెన్సెక్స్. ఏడున్నర లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద మటాష్. అమెరికా సుంకాల భయానికి తోడు నెగిటివ్ ట్రెండ్‌తో స్టాక్‌మార్కెట్‌లో ఎటుచూసినా హాహాకారాలు. మాయాజూదంలా మారిపోయింది మన స్టాక్‌మార్కెట్. చీమ చిటుక్కుమన్నా మార్కెట్‌లో భూకంపమొచ్చినట్లు ఊగిపోతోంది. ఆ మధ్య కొత్త వైరస్ వార్తలొచ్చాయో లేదో కొన్నిరోజులు పడుతూనే ఉంది. కేవలం ఇండియాలోనేనా, మిగతా దేశాల్లో కూడా అలాగే ఉందా అంటే అమెరికా తప్ప అందరి పరిస్థితీ తుమ్మితే ఊడే ముక్కులాగే ఉంది. కొన్ని దేశాలను మాంద్యం భయం వెంటాడుతోంది. మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ఈ మధ్య జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడ్నెల్ల కనిష్ఠానికి పడిపోయింది. తైవాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లకు ఇలాంటి అనుభవాలున్నాయి. మన మార్కెట్ రికవరీ అవుతుందా? మళ్లీ లాభాల బాట పడుతుందా అంటే కొందరు ఎస్ అంటున్నా, ఇన్వెస్టర్లకు ధైర్యం సరిపోవడం లేదు. జనవరిలో భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు 44వేల396 కోట్లను ఉపసంహరించుకున్నారు. త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌లో కుదుపులకు కారణమయ్యాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారత ఈక్విటీల నుంచి పెట్టుబడులు వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇప్పటికే 58 వేల కోట్ల దాకా ఉపసంహరించుకున్నారు. డాలర్ విలువ బలపడటం, బాండ్ ఈల్డ్స్ పెరుగు తుండటంతో అమెరికా మార్కెట్ వైపు చూస్తున్నారు విదేశీ ఇన్వెస్టర్లు. పసిడి మార్కెట్ అన్నా పచ్చగా ఉందా అంటే.. గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ తగ్గిపోతున్నాయి. పెరుగుట పెరుగుట కొరకే అన్నట్లు దూసుకుపోతోంది బంగారం రేటు. చూస్తుంటే తులం బంగారం రేటు లక్షయ్యేలా ఉంది. ఇప్పట్లో పసిడి సామాన్యులకు అందుబాటు వచ్చే పరిస్థితులు కనిపించటం లేదు. ట్రంప్ గెలవగానే తగ్గుముఖం పట్టిన బంగారం, ఆయన ప్రమాణ స్వీకారం తర్వాత కూడా భారీ ర్యాలీ కొన సాగిస్తోంది. ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలతో డాలర్ బలపడటంతో, బంగారం ధరలు తగ్గొచ్చనే అంచనాలు కూడా ఉన్నాయి. పెట్టుబడికన్నా అలంకరణకే పసిడిని వినియోగిస్తాం మనం. దీంతో రేటు తగ్గినప్పుడు చూసుకుందామనో, ఉన్న బడ్జెట్‌తో వచ్చినంతే కొందామనే ధోరణి కూడా గోల్డ్‌మార్కెట్‌ని ప్రభావితం చేస్తోంది. పోనీ రియల్ ఎస్టేట్ అయినా రొమ్మువిరుచుకుని నిలబడిందా అంటే అదీ సోసోనే.



# వాణిజ్యం

## ఇ-ఆధార్, ఎం-ఆధార్ ఉపయోగాలు!

**ముంబై, జనవరి 27:** భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ కార్డులను జారీ చేస్తోంది. భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డుగా పరిగణించబడుతుంది. ఆధార్ లేకుండా చాలా పనులు చేయలేని పరిస్థితి. అటువంటి ముఖ్యమైన పత్రాలలో ఆధార్ ఒకటి కాబట్టి, దాని గురించి కొన్ని ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకోవడం అవసరం. ఆ విధంగా ఇ ఆధార్, ఎం ఆధార్ అంటే ఏమిటో, వాటిని దేనికి ఉపయోగిస్తున్నారో వివరంగా చూద్దాం. ఇ-ఆధార్ అనేది మనం ఉపయోగించే ఆధార్ కార్డు ఎలక్ట్రానిక్ కాపీ తప్ప మరొకటి కాదు. మనం ఆధార్ కార్డులను మన చేతుల్లో పట్టుకున్నప్పుడు, అదే ఆధార్‌ను ఎలక్ట్రానిక్ కాపీగా ఉపయోగించడం ఈ ఇ-ఆధార్ కార్డ్. ఈ ఇ-ఆధార్ కార్డులను యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ నుండి సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందుకే మీరు యుఐడిఎఐ వెబ్‌సైట్ నుండి ఆధార్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే మీకు పిడిఎఫ్ ఫార్మాట్‌లో ఆధార్ కార్డ్ లభిస్తుంది. మీరు అన్‌లాక్ చేయడానికి ప్రయత్నించిన ప్రతిసారీ పాస్‌వర్డ్‌ను నమోదు చేయడం ద్వారా మాత్రమే ఇది అన్‌లాక్ చేయబడుతుంది. ఈ విధంగా, మీరు మీ ఆధార్‌కార్డును మరొకరు ఉపయోగించకుండా నిరోధించవచ్చు. ఈ ఇ-ఆధార్‌లో ఆధార్ కార్డ్‌లో ఉన్నట్లుగా మొత్తం సమాచారం ఉండదు. ముఖ్యంగా ఆధార్‌లోని 12 అంకెలలో 4అంకెలు మాత్రమే కనిపిస్తాయి. ఆధార్‌ను స్కాన్ చేయడం ద్వారానే ఇతర వివరాలు వెల్లడవుతాయి. ఎం ఆధార్ అనేది స్మార్ట్‌ఫోన్‌లలో అందుబాటులో ఉన్న యాప్. ఈ యాప్ వినియోగదారులకు ఆధార్ కార్డుకు సంబంధించిన అనేక ముఖ్యమైన సేవలను అందిస్తుంది. వినియోగదారులు దీన్ని ఎప్పుడైనా ఉపయోగించవచ్చు. ఈ ఆధార్ యాప్‌ని ఉపయోగించి వినియోగదారులు తమ బయోమెట్రిక్ వివరాలను లాగ్ చేయవచ్చు.




# బడ్జెట్‌పైనే డ్రైఫ్రూట్ వ్యాపారుల నజర్!

**న్యూఢిల్లీ, జనవరి 27:** భారతదేశంలో కరోనా తర్వాత ప్రజల్లో ఆరోగ్య అభిలాష పెరగడంతో డ్రైఫ్రూట్స్ వినియోగం బాగా పెరిగింది. అయితే డ్రైఫ్రూట్స్ ఎక్కువ భాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ ఉంటారు. అయితే ఇటీవల దేశంలోని డ్రై ఫ్రూట్స్ వ్యాపారుల సంస్థ అయిన నట్స్ అండ్ డ్రై ఫ్రూట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎఫ్‌సీ) ఇటీవల వాల్‌నట్‌లపై కిలో ప్రాతిపదికన దిగుమతి సుంకాన్ని హేతుబద్ధం చేయాలని, జీఎస్టీను 5 శాతానికి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరింది. దాని ప్రీబడ్జెట్ ప్రతిపాదనలలో సెక్టార్ కోసం ప్రొడక్షన్‌లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరింది. భారత దేశానికి సంబంధించిన డ్రై ఫ్రూట్ మార్కెట్ 18 శాతం వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) వద్ద పెరుగుతోంది. 2029నాటికి యూఎస్‌డీ 12 బిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. దేశంలో మొత్తం వాల్‌నట్ ఉత్పత్తిలో 90 శాతానికి పైగా కశ్మీర్‌లోనే జరుగుతోంది. ఈ దృష్ట్యా ప్రస్తుతం 100 శాతం దిగుమతి సుంకం ఉన్నప్పటికీ స్థానిక రైతులను రక్షించాల్సిన అవసరం ఉందని ఎన్‌డీఎఫ్సీ అధ్యక్షుడు గుంజన్ వి జైన్ తెలిపారు. ఫిబ్రవరి 11-14 వరకు ముంబైలో జరగనున్న మేవా ఇండియా ట్రేడ్ షోకు సంబంధించిన రెండో ఎడిషన్‌ను ప్రకటించిన జైన్ ఆధారిత పన్నుకు బదులుగా వాల్‌నట్‌లపై కిలోకిలో దిగుమతి సుంకాన్ని కోరాలని నిర్ణయించా మని వివరించారు. వాల్‌నట్‌పై దిగుమతి సుంకాన్ని కిలోకు రూ.150గా నిర్ణయించాలని కౌన్సిల్ సూచించింది. బాదం పప్పుపై కిలోకు రూ.35 రేటుతో చేయాలని కోరింది. ప్రస్తుతం, భారతదేశం దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి చిలీ, యూఎస్ఏ నుంచి వాల్‌నట్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉంది. వాల్‌నట్‌లు, ఇతర డ్రై ఫ్రూట్స్‌లో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఉత్పత్తి ప్రాంతాలను విస్తరించేందుకు సబ్సిడీలను పెంచాలని కూడా కౌన్సిల్ అభ్యర్థించింది. ఎన్‌డీఎఫ్‌సీ నట్స్‌పై 18 శాతం నుంచి 5 శాతానికి వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గించాలని డిమాండ్ చేసింది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గింపును ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ కౌన్సిల్ చిన్న, మధ్య తరహా ఆపరేటర్లను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తి అనుసంధాన పథకాన్ని అమలు చేయాలని ప్రతిపాదిస్తుంది.




# వజ్రాల మార్కెట్‌కు ఊతం..

**న్యూఢిల్లీ, జనవరి 27:** భారత దేశంలో వజ్రాల మార్కెట్‌లో తగ్గుతున్న ఎగుమతులు, ఉద్యోగ నష్టాలను ఎదుర్కొంటున్న ఈ రంగాన్ని పునరుజ్జీవింపజేసేందుకు ఏప్రిల్‌లో ఈ పథకం అమల్లోకి రానుంది. ఈ పథకం ఎగుమతిదారులకు పలు ప్రోత్సాహకాలను అందిస్తుంది. డీఏప స్కీమ్ 1/4 క్యారెట్ (25 సెంట్లు) కంటే తక్కువ ఉండే సహజ కట్, పాలిష్ చేసిన వజ్రాలను సుంకం రహితంగా దిగుమతి చేసుకోవచ్చు. ఎగుమతి దారులు కనీసం 10 శాతం యాడ్ ఆన్ అవసరాన్ని తీర్చగలరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలుపుతుంది. వార్షిక ఎగుమతి ఆదాయం 15 మిలియన్ల డాలర్లకు మించి ఉన్న టూ స్టార్ ఎగుమతి సంస్థలు, అంతకంటే ఎక్కువ ఉన్న సంస్థలు మాత్రమే ఈ ప్రయోజనాలను పొందవచ్చు. స్థానిక ప్రాసెసింగ్ తప్పనిసరి అయిన బోట్స్‌వానా, నమీబియా, అంగోలా వంటి వజ్రాలు అధికంగా ఉన్న దేశాల్లో కనిపించే గ్లోబల్ బెనిఫిసియేషన్ పద్ధతుల్లో భారత్‌ను నిలిచేలా చేస్తుందని చెబుతున్నారు. వజ్రాల వ్యాపారంలో అగ్రగామిగా ఉన్న భారతదేశం ప్రపంచంలోని 90% వజ్రాలను ప్రాసెస్ చేస్తుంది. అయినప్పటికీ ఈ మైనింగ్ దేశాల నుండి పెరుగుతున్న పోటీ, పెరుగుతున్న వ్యయాలు, ప్రపంచ ఆర్థిక అనిశ్చితితో పాటు, ఈ రంగాన్ని ఇబ్బంది పెట్టడం ప్రారంభించింది. డీఐఏ స్కీమ్ ఈ సవాళ్లను భారతీయ డైమంటెయిర్‌లకు ఒక లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కంపెనీలు విదేశాలకు తమ కార్యకలాపాలను మార్చకుండా ఉండేలా ఈ స్కీమ్ ఉపయోగపడుతుందని వివస్తున్నారు. ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం, కటింగ్, పాలిషింగ్ టెక్నిక్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశపు వజ్రాల పరిశ్రమను మారుస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ ఎగుమతిదారులకు మద్దతు ఇవ్వడమేకాకుండా ప్రపంచ అగ్రగామిగా భారతదేశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహంతోపాటు ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందని వివరిస్తున్నారు. భారత దేశం ఎక్కువగా యూఎస్, హాంకాంగ్, యూఏఈతో సహా అనేక దేశాలకు వజ్రాలు, వజ్రాభరణాలను ఎగుమతి చేస్తుంది. భారత దేశ వజ్రాలు, వజ్రాభరణాల ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో మూడేళ్లకనిష్టస్థాయికి తగ్గాయి. అమెరికా, చైనా వంటి కీలక మార్కెట్ల నుంచి డిమాండ్ తగ్గడమే ఇందుకుకారణమని నిపుణులు చెబుతున్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.